fb/prajasakti, www.prajasakti.com

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajamahendravaram, Srikakulam, ongole and Ananthapuramu

సంపుటి : 38 సంచిక : 82 | విజయవాడ, ఆదివారం 25 మార్చి 2018 | 12 + స్నేహ + 12 పేజీలు వెల : 5.00



మా ప్రాణాలు కాపాడండి

- తుపాకీ సంస్కృతిని నిర్మూలించాలని కోరుతూ అమెరికా చరిత్రలోనే భారీ ర్యాలీ

9

ఉల్లి ధరలు భారీగా పతనం



- క్వింటాలు కనిష్ఠ ధర రూ. 300
- అప్పులే మిగిలాయంటున్న రైతులు

2




'ప్రత్యేకహోదాతో సమానమైన ఆర్థిక ప్రయోజనాలందించే ప్యాకేజిని మీరు సంతోషంగా అంగీకరించారు. ఇప్పుడు రాజకీయ కారణాలతో మీ వైఖరిని మార్చుకున్నారు. తప్పుడు సమాచారమిస్తూ ప్రజలను మోసగిస్తున్నారు'

- లేఖలో అమిత్ షా

'రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పింది. అయినా ప్రజలు నమ్మలేదు. ఇప్పుడు మీరు అది కూడా ఇవ్వమంటున్నారు. కాంగ్రెస్ కన్నా మీరే ఎక్కువ మోసం, అన్యాయం చేశారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని క్షమించరు.

- అసెంబ్లీలో చంద్రబాబు



మీరే మోసం చేశారు!

రాజకీయ దురుద్దేశంతోనే

చంద్రబాబుకు అమిత్‌షా లేఖ

న్యూఢిల్లీ : ఎన్‌డిఎ కూటమి నుండి తెలుగుదేశం పార్టీ బయటకు రావడానికి రాజకీయ పరమైన అంశాలే కారణమని బిజెపి అధ్యక్షుడు అమిత్ షా పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి శనివారం ఆయన సుదీర్ఘ లేఖ రాశారు. తొమ్మిది పేజీల ఈ లేఖలో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడంలో తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధిపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రత్యేకహోదాపై ప్రజల సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నా యన్నారు. రాజధాని నిర్మాణానికి విడుదలైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టించిందని ఆరోపించారు. 'కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తున్నా ప్రభుత్వం నుండి, కూటమి నుండి నిష్క్రమించాలన్న తెలుగుదేశం పార్టీ నిర్ణయం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నది' అని ఆయన పేర్కొన్నారు. 'ఆంధ్రప్రదేశ్ మా ప్రభుత్వ అభివృద్ధి ఎజెండాలో ముందు వరసలో ఉంది' అని తెలిపారు. లేఖలోని అంశాలు క్లుప్తంగా :

2

అసత్యాలు... అర్ధసత్యాలు

అమిత్‌షా లేఖపై బాబు ఆగ్రహం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్రం ఇవ్వాల్సిన నిధులేమి ఇవ్వలేదని, అయినా, అన్నీ ఇచ్చినట్లు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తోందని చెప్పారు. బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా రాసిన లేఖపై శనివారం మధ్యాహ్నం ఆయన శాసనసభలో స్పందించారు. లేఖలోని అంశాలను ఒకదాని తరువాత ఒకటిగా చదువుతూ, రాష్ట్ర ప్రభుత్వ వాదనను ఆయన వినిపించారు. అమిత్‌షా అత్యంత అమర్యాదకరమైన పద్ధతిలో, అభ్యంతరకర పదాలను లేఖలో వాడారని ఆయన అన్నారు. ' ఇటువంటి బాష వాడుతూ ఆంధ్ర ప్రజలను అమిత్‌షా మరోసారి అవమానపరిచారు. ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. జాతీయ పార్టీ అధ్యక్షుని హోదాలో ఈ లేఖ ఏమాత్రం లేదు' అని ఆయన అన్నారు. 'అసత్యాలు, అర్ధసత్యాలు, వక్రీకరణలతో తప్పుల తడకగా లేఖ రాశారు' అని చెప్పారు. శాసనసభలో బాబు ప్రసంగం క్లుప్తంగా :

2



మా పోరాటం ఆగదు

హోదా ఇవ్వకుండా రాష్ట్రం బతకలేదు. యువతకు ఉపాధి లభించదు. ఎన్నికల్లో అదే హామీ ఇచ్చి ఇప్పుడు చర్చిస్తే ఎలా? హోదా ఇచ్చే వరకు మా పోరాటం ఆగదు.

- జగన్, వైసిపి అధినేత



తొమ్మిది పేజీల అసత్యాలు

ముఖ్యమంత్రికి అమిత్‌షా రాసిన తొమ్మిది పేజీల లేఖ అసత్యాలతో కూడుకుంది. కేంద్ర పథకాల్లో భాగంగానే ఇచ్చే నిధులనూ ప్రత్యేక సాయం కింద చూపడం బిజెపి మోసకారితనానికి నిదర్శనం.

- మధు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి



ఎందుకీ దాగుడు మూతలు

నిధులపై అమిత్‌షా పాత పాటే పాడారు. చంద్రబాబు కూడా ఎప్పటిలాగే బిజెపి అన్యాయం చేసిందని ఘోషించారు. ఎందుకీ దాగుడు మూతలు.

- పవన్ కళ్యాన్, జనసేన అధ్యక్షులు



అంతా రాజకీయ చర్చే

- సంక్షేమం, సమస్యలపై మాట్లాడేవారు కరువు
- సొంత వ్యవహారాలు, విమర్శలకే ఎక్కువ సమయం
- అసెంబ్లీ చర్చల్లో వింతపోకడ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సొంత వ్యవహారాలు, వ్యక్తిగత విమర్శలపై చర్చతో అసెంబ్లీలో కాలాహరణం జరగుతోంది. బయట చేసుకునే రాజకీయ విమర్శలను సైతం అసెంబ్లీలో చర్చిస్తున్నారు. చివరకు బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా చంద్రబాబుకు లేఖ రాస్తే దానిపైనా, చంద్రబాబు ఢిల్లీకి రాసిన లేఖలపైనా, విజయసాయిరెడ్డి విమర్శలు, సోము వీర్రాజు వ్యాఖ్యలు ఇలా ప్రతి అంశంపైనా వ్యక్తిగత వ్యవహారంగా చర్చ జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అసెంబ్లీలో విచిత్ర పోకడ నడుస్తోందని పలువురు సీనియర్ సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా చంద్రబాబు సీనియార్టిపై రెండురోజులపాటు చర్చించారు. దీంతోపాటు హోదా విషయంలోనూ, బిజెపి నాయకుల

మిగతా 9లో

రాజా వారి చేపల చెరువు

రాష్ట్రంలో భారీ ఫిష్ స్కాం!

- ఐడిబిఐ బ్యాంకుకు రూ539 కోట్లు టోకరా
- 2009-2012 మధ్య తప్పుడు పత్రాలతో రుణాలు
- రంగంలోకి దిగిన సిబిఐ
- 42 మందిపై కేసు
- ఐడిబిఐ జనరల్ మేనేజర్ తొలగింపు



విశాఖలో మూతపడిన ఐడిబిఐ బ్యాంకు

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి, అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మరో బ్యాంకు కుంభకోణం వెలుగులోకి వచ్చింది. చేపల చెరువు పేరుతో ఐడిబిఐ బ్యాంకు నుండి వందల కోట్లు దోచుకున్నారు. గతంలో రాజావారీ చేపల చెరువు పేరుతో వచ్చిన సినిమాను తలపించే విధంగా కనీస ఆధారాలు, ధృవీకరణపత్రాలూ లేకుండానే ఏకంగా రూ.539 కోట్లు ఇచ్చేశారు. దీనిలో జనరల్ మేనేజర్ స్థాయి వరకూ అధికారులున్నారు. 2010లో దీనిపై అనుమానాలు వ్యక్తమయినా అప్పట్లో పెద్దగా పట్టించుకోలేదు. బ్యాంకులు దివాళా తీస్తుండటంతో పూర్తిస్థాయిలో వివరాలు సేకరించడంతో వ్యవహారం నెమ్మదిగా బయటకొస్తోంది. 2012లో ఇచ్చిన ఫిర్యాదుపై సిబిఐ అధికారులు ఇప్పుడు దృష్టి సారించారు. అయితే ఇన్నేళ్ల తరువాత విచారణ చేపట్టడంపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 220 మంది పేరుతో ఈ రుణాలు తీసుకున్నట్లు వెల్లడైంది. అయితే ఇదంతా ఒకరే తీసుకున్నారా ? లేదా అనే కోణంలోనూ విచారణ జరుగుతోంది. రుణాలు తీసుకున్నవారు తిరిగి చెల్లించకపోడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ మోసంలో ఐడిబిఐ బ్యాంకుకు చెందిన ఇంటి దొంగల సాయంతో కొంతమంది ఘరానా మోసగాళ్లు రాష్ట్రంలోని వివిధ బ్యాంకుల్లో సుమారు రూ.539 కోట్లు (ప్రస్తుత విలువ) రుణాలను కొల్లగొట్టిన వైనం బట్టబయలైంది. సిబిఐకి హైదరాబాద్‌లో ఓ ఫిర్యాదుతో తీగ లాగి డొంకనంతా కదపగా ఐదు జిల్లాలకు చెందిన ఐడిబిఐ బ్యాంకుల్లో కోట్లలో కొల్లగొట్టిన విషయం తేలింది. చేపల చెరువులు, క్షేత్ర స్థాయిలో విత్తన ట్యాంకులు ఏర్పాటు చేస్తామని చెప్పి ఎపి, తెలంగాణలో నకిలీ కిసాన్ క్రెడిట్ కార్డు (కెకెసి)లను చూపి ఇలా కోట్లు కైంకర్యం చేశారు. దీనికి సంబంధించి విశాఖ సిబిఐ అధికారులు కేసు నమోదు చేశారు. సుమారు 220 మంది 21 గ్రూపులుగా ఏర్పడి, చేపల చెరువుల తవ్వకం, పెంపకం

మిగతా 9లో



దాణా స్కామ్.. డమ్కా కేసులో లాలూప్రసాద్‌కు 14 ఏళ్లు జైలు

- రూ60 లక్షలు జరిమానా
- లాలూ ప్రాణానికి ముప్పు: తేజస్వీ ఆందోళన

రాంచీ/న్యూఢిల్లీ : దాణా స్కామ్‌కు సంబంధించిన నాలుగో కేసులో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) అధ్యక్షుడు లాలూ యాదవ్‌కు కోర్టు పధ్నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 1991-1996 మధ్య పశు సంవర్ధక శాఖ అధికారుల ద్వారా డమ్కా ట్రజరీ నుండి రూ.3.5 కోట్ల రూపాయలు మోసపూరితంగా తీసుకున్న దాణా స్కామ్‌లో ఆయనకు ఈ శిక్ష పడింది. ఐపిసి, పిసి సెక్షన్ 120-బి (నేర కుట్ర), సెక్షన్ 419, 420, 467, 468 (మోసం, ఫోర్జరి)ల కింద లాలూకు కోర్టుశిక్ష విధించింది. దీంతో పాటు రూ.60 లక్షలు జరిమానా కూడా విధించింది. సిబిఐ న్యాయమూర్తి శివపాల్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 9లో

ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత మనదే

సిఐటియు జాతీయ అధ్యక్షురాలు హేమలత
కేరళలో ప్రారంభమైన సిఐటియు జనరల్ కౌన్సిల్
ఏప్రిల్ 2 సమ్మెకు మద్దతివ్వండి
సిఐటియు జనరల్ కౌన్సిల్ పిలుపు

కోజికోడ్ : కార్మికులు, దేశ జనాభా ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్న ఈ సంక్షోభ సమయంలో వారి ఎదుట ప్రత్యామ్నాయాన్ని ఉంచాల్సిన బాధ్యత మనదేనని సిఐటియు అధ్యక్షురాలు హేమలత అన్నారు. ప్రత్యామ్నాయం కోసం పోరాడేందుకు ప్రజలను, కార్మికులను సమాయత్త పరచాల్సి ఉందన్నారు. శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థను ప్రవేశపెడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కేరళ కార్మిక సంఘాలు ఏప్రిల్ 2న చేపట్టిన జాతీయస్థాయి సమ్మెలో పాల్గొని సంఘీభావం ప్రకటించాలని సిఐటియు జనరల్ కౌన్సిల్ దేశవ్యాప్త కార్మిక సంఘాలకు పిలుపునిచ్చింది. కేరళలోని కోజికోడ్‌లోని మహ్మద్ అమిన్ నగర్ వద్ద సిఐటియు నేషనల్ జనరల్

మిగతా 8లో



కేరళలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత కౌన్సిల్ సమావేశాల్లో అధ్యక్షోపన్యాసం చేస్తున్న హేమలత

మోడీ కనుసన్నల్లో స్పీకర్ : గల్లా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో స్పీకర్ సుమిత్రా మహాజన్ తీరు సరిగా లేదని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ వ్యాఖ్యానించారు. గుంటూరులో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విభజన హామీల అమలులో విఫలమైన కేంద్రంపై అవిశ్వాసం ప్రతిపాదిస్తే స్వతంత్రంగా వ్యవహరించాల్సిన స్పీకర్ ప్రధాని మోడీ కనుసన్నల్లో పని చేస్తున్నారని, కేంద్రం చెప్పినట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా లేవని సభాపతి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆమె అవిశ్వాసానికి మద్దతు పలికిన ఎంపిలను లెక్కించలేకపోతున్నానని, సరిగా చూడలేకపోతున్నానని.. వినలేకపోతు న్నానని.. కుంటిసాకులు చెబుతున్నారని విమర్శించారు. జనసేన, వైసిపి నేతలకు రాష్ట్ర ప్రయోజనాల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోడీని నిలదీయాలన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వొద్దని ఆర్థిక సంఘం నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని చెప్పారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం న్యాయపోరాటం చేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.

పాదయాత్ర



గుంటూరు జిల్లా నరసరావుపేట పాదయాత్రలో పాల్గొన్న జగన్

జిఎస్‌టితో పాటు టిఎస్‌టి, కెఎస్‌టి భారాలు

నర్సరావుపేట బహిరంగ సభలో వైఎస్ జగన్ విసుర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో వ్యాపారులు, ప్రజలు జిఎస్‌టితో పాటు టిఎస్‌టి (తెలుగుదేశం సర్వీసు ట్యాక్స్) చెల్లించాల్సి వస్తోందని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రత్యేకంగా గుంటూరు జిల్లా నర్సరావుపేటలో కెఎస్‌టి (కోడెల సర్వీసు ట్యాక్స్) కూడా చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా శనివారం చిలకలూరిపేట నుంచి నర్సరావుపేట వరకూ పాదయాత్ర చేశారు. నర్సరావుపేట పల్నాడు బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వ్యాపారం చేయాలన్నా, భవనం నిర్మించుకోవాలన్నా ప్రజల నుంచి ఎక్కడికక్కడ టిడిపి నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు.. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతటికైనా దిగజారే నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డుపెట్టుకుంటే చేసిన తప్పులు చెరిగిపోతాయా అని ప్రశ్నించారు. చంద్రబాబుపై ఎవరు విమర్శలు చేసినా తట్టుకోలేరని, ఆయన మాత్రం అందరిపైనా బురద జల్లుతారని చెప్పారు. చంద్రబాబుపై విమర్శలు చేస్తే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని తెరమీదకు తెస్తారని ఎద్దేవా చేశారు. తనను బలహీన పర్చడానికి ప్రయత్నిస్తే తెలుగుజాతిని బలహీనపర్చడానికి ప్రయత్నించినట్లు చెప్పుకోవడం చంద్రబాబుకే చెల్లిందన్నారు.



ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు

ప్రజాశక్తి- విశాఖపట్నం ప్రతినిధి

పశ్చిమబెంగాల్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర తీరం వరకూ అల్పపీడనం ఏర్పడిందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒకట్రెండు చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపారు. ఎపిలో రాయలసీమ, తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇప్పటికే 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎపిలోని కోస్తా తీరమంతటా 35 నుంచి 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, క్రమంగా ఇవి పెరిగే అవకాశాలున్నాయని తెలిపారు.

ప్రజ్ఞ

1. మారుమూల ప్రాంతాలకు విజ్ఞానం అందచేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రారంభించిన పథకం?
2. 2018ను ఏ సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది?
3. మార్చి 23ను 'యువ సాధికారిత దినోత్సవం'గా ప్రకటించిన రాష్ట్రం ?
4. ఔషధ చట్టం అమలుపై తొలిసారిగా జాతీయ సదస్సును ఎక్కడ నిర్వహిస్తున్నారు?
5. కేరళ ప్రభుత్వం రాష్ట్ర ఫలంగా ప్రకటించిన ఫలం?

సమాధానాలు 7లో

ఆపరేషన్ ద్రవిడ పై డిజిపికి బిజెపి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సినీనటుడు శివాజీ వెల్లడించిన ఆపరేషన్ ద్రావిడ వెనుక ఉన్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి మాణిక్యాలరావు నేతృత్వంలోని బిజెపి నేతల బృందం డిజిపి మాలకొండయ్యను కోరారు. ఈ మేరకు శనివారం డిజిపిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దక్షిణ భారత దేశంలోని రాజకీయ పార్టీ లను నిర్వీర్యం చేసేందుకు ఆపరేషన్ ద్రవిడ పేరుతో ఒక జాతీయ పార్టీ ప్రయత్నాలు చేస్తోం దని, 'గురు' అని సంభోదించే వ్యక్తి దీని వెనుక ఉన్నట్లు శివాజీ ఇటీవల విలేకర్ల సమావేశంలో తెలిపిన విషయాన్ని వారు పేర్కొన్నారు. ఇలాంటివి రాజ్యాంగ నియమాలకు, ప్రజాస్వా మ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా మాణిక్యాలరావు మీడియాతో మాట్లా డుతూ శివాజీ వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోవా లని డిజిపిని కోరామన్నారు. ఆపరేషన్ ద్రవిడ కోసం రూ.4,800 కోట్ల భారీ కుట్ర చేసిన వారెవ్వరో వెంటనే తేల్చాని కోరినట్లు చెప్పారు.

రాజకీయ దురుద్దేశంతోనే

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక హోదా అంశంపై ప్రజల్లో విస్తృత స్థాయి చర్చను ప్రోత్సహించటానికి బదులు దానిని కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లో సెంటిమెంట్‌గా మార్చేందుకు ప్రయత్నించడం విచారకరమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు తమ రాజకీయ అజెండా కోసం ప్రజల సెంటిమెంట్లను రెచ్చగొట్టటం ఎంతమేరకు సబబో ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు 14వ ఆర్థిక సంఘం సిఫార్సులను సవరించామని, ఆంధ్రప్రదేశ్ లోని వనరులను పరిగణనలోకి తీసుకుని అవసరమైన సిఫార్సులు చేయాలని సూచించామని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలు, కొండ ప్రాంత రాష్ట్రాలతో సహా ఐదేళ్ల పాటు ఈ విధమైన సహాయం అందుకునే ఇతర ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే' అని పేర్కొన్నారు..

విభజన చట్టం అమలుపై ....

విభజన చట్టంలో అప్పటి ప్రధాని ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను అమలుచేయటం లేదనటాన్ని ఆయన తోసిపుచ్చారు. 'ప్రత్యేక సహాయంతో పాటు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా కేంద్రం ఎప్పటికప్పుడు అందిస్తోంది. .కేంద్ర ప్రభుత్వం హామీలన్నీ నెరవేరుస్తోందన్న విషయం మీకు తెలిసినప్పటికీ మీరు అంగీకరించకపోవచ్చు. బిజెపి మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిజమైన మిత్రపక్షం' అని పేర్కొన్నారు. విభజన చట్టంలోని 14వ సెక్షన్ ను ప్రస్తావించిన ఆయన దీని ప్రకారం 11 విద్యాసంస్థలను ఏర్పాటు చేయాల్సిఉండగా ఇప్పటికే తొమ్మిది సంస్థలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతపురం నుండి అమరావతికి ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టుకు రు.24000 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశామని, దీనికి సంబంధించి భూ కేటాయింపులను రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిఉందన్నారు.. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ప్రభుత్వం సూత్ర ప్రాయంగా అంగీకరించిందని, విశాఖ మెట్రో ప్రాజెక్టుపై సవరించిన ప్రాజెక్టు ప్రతిపాదనల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. దుగరాజపట్నం పోర్టు, కడపజిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణం ముందు ఆచరణ సాధ్యంకాదని భావించినప్పటికీ, ఇతర ప్రదేశాలలో పోర్టు నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని, అదే విధంగా కడప ఉక్కుఫ్యాక్టరీ అంశాన్ని పరిశీలిస్తున్నామని,కొత్త రైల్వే జోన్ ఏర్పాటు అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో వుందని తెలిపారు.

రాజధాని ... పోలవరం


కొత్త రాజధాని అమరావతి నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం అందచేస్తుందని, దీనికోసం ఇప్పటి వరకూ రు.2,500 కోట్లు అందచేసిందన్నారు.అయితే కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ రాజధాని అభివృద్ధి కోసం విడుదల చేసిన రు వెయ్యి కోట్ల నిధుల్లో కేవలం 8 శాతం మాత్రమే ఇప్పటి వరకూ ఖర్చయ్యాయ న్నారు. .పోలవరం ప్రాజెక్టు విషయంలో జలవనరుల శాఖ సిఫార్సు మేరకు 2010-11 నాటి ధరల ప్రకారం100 శాతం నిధులను అందచేస్తామని తెలిపారు.

మీ పథకాలకు మేమా బాధ్యలం?

2014-15లో రాష్ట్ర ఆర్థిక లోటు రు.16వేల కోట్ల మేర వుందన్న రాష్ట్ర ప్రభుత్వ లెక్కలపై స్పందిస్తూ వ్యవసాయ రుణమాఫీ, పెన్షన్ల పెంపు వంటివి కూడా దీనికి కారణమని చెప్పారు. 'మా పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో కూడా ఈ పథకాలను అమలు చేస్తున్నాం. అయితే, రాష్ట్రాల సొంత వనరుల నుండే నిధులు సమకూర్చుకుంటున్నాం. కేంద్రం నుండి ఆశించడం లేదు' అని తెలిపారు.

పన్ను రాయితీలపై ...

కేంద్రం ఎటువంటి పన్ను, పారిశ్రామిక రాయితీలు కల్పించలేదనడాన్ని కూడా అవాస్తవంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు రాయితీలు కల్పిస్తూ కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు 2016 సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ జారీ చేసిందనితెలిపారు. . వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం ఆర్థిక సహాయం విడుదల చేసినప్పటికీ రాష్ట్రం వాటిని వినియోగించు కోవటంలో విఫలమైందన్నారు.



అసత్యాలు... అర్ధసత్యాలు

మొదటి పేజీ తరువాయి

'తాజా పరిణామలను చూస్తే రాష్ట్రానికి న్యాయం చేయాలన్న ఉద్దేశ్యం వారికి లేదు. మొదటి నుండి దురుద్దేశ్యంతోనే వారు వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తోంది' అని చంద్రబాబుఅన్నారు. 'ఇతర రాష్ట్రాల కంటే ఎపికి ఎక్కువ నిధులిచ్చామని అమిత్‌షా రాయడం ఆయనకు కనీస అవగాహన లేదన్న విషయాన్ని తెలియచేస్తోంది' అని చంద్రబాబు అన్నారు. నిబద్ధత లేకుండా కాంగ్రెస్ రాష్ట్రాన్ని విభజించిందని, బిజెపి న్యాయం చేస్తుందని నాలుగేళ్లుగా ఎదురు చూశామని తెలిపారు. చివరి బడ్జెట్‌లోనూ ఎపికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ కన్నా బిజెపియే ఎక్కువ మోసం, అన్యాయం చేసిందని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు.

ఇదేం పద్ధతి !

2016-17కి రూ.6600 కోట్లు ఆర్థిక లోటు ఉన్నట్టు ఆర్థిక సంఘం తెలిపిందని, ఆ నిధులు విడుదల చేయాలని నీతిఆయోగ్ సిఫారసు చేశాక కూడా డబ్బులు వెనక్కి తీసుకున్నారని చెప్పారు. 'ఇదేం పద్ధతి...గతంలో ఎక్కడైనా,ఎప్పుడైనా జరిగిందా' అని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థలకు రూ.11672 కోట్లు అవసరమైతే నాలుగేళ్లలో రూ.576 కోట్లు ఇచ్చారని, ఈ లెక్కన విద్యా సంస్థలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి 50 ఏళ్లు పడుతుందని వ్యాఖ్యానించారు.

ఎయిర్‌పోర్టుల అభివృద్ధికి వేల కోట్ల విలువైన భూములిచ్చామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం చేపడుతున్నామంటున్నారని, రాష్ట్రంలో జాతీయ రహదార్లకు ఎంత ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నడికుడి-కాళహస్తి రైల్వేలైన్‌కు భూములిచ్చి, 50 శాతం నిధులిస్తే దీన్ని కూడా రాష్ట్రానికి ఏదో చేస్తున్నామని చెప్పుకుంటురన్నారు. కేంద్రం తీరుతో విజయవాడ మెట్రో మళ్లీ మొదటికొచ్చిందన్నారు.

లేఖ నిండా దుర్బుద్ధే!

'ఢిల్లీ, ముంబయిలకు కేంద్రం నిధులు, ఎపికి ఎడిబి రుణం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అప్పుడు మీకు గుర్తురాలేదా' అని ప్రశ్నించారు. రాజధాని నిధులను దారి మళ్ళిచినట్లు కనపడుతోందంటూ లేఖలో అమిత్‌షా రాయడంపై ఆయన మండి పడ్డారు. 'అటువంటి అలవాటు నాకు లేదు. మీకు ఉంది కాబట్టి ఇలా రాశారేమో... అయినా ఇదేం పద్ధతి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి, జాతీయ పార్టీ అధ్యక్షుడి హోదాలో ఇలా రాస్తారా. అవమానిస్తారా? ఈ లేఖ నిండా రాష్ట్ర ప్రజలను అవమాన పరచాలన్న దుర్బుద్ధి తప్ప మరేమి కనిపించడం లేదు' అని అన్నారు,.

హోదా తేల్చాల్సిందే

ఒక వైపు రాష్ట్రానికి అన్యాయం చేశారని పార్లమెంటులో పోరాటాలు సాగుతుంటే, ఈనెల 21న కేంద్ర కేబినెట్ ఈశాన్య రాష్ట్రాలకు రాయితీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చినప్పుడు ఎపికి ఆ రాయితీలు ఎందుకివ్వరని ప్రశ్నించిన ఆయన రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చి తీరాల్సిందేనని అన్నారు. 'హోదా విషయం తేల్చాల్సిందే. ఇది రాష్ట్ర ప్రజల హక్కు. దక్షిణాది రాష్ట్రాలతో సమానంగా ఎదగాలంటే మరో పదేళ్లు పడుతుంది. అంతవరకు హోదా ఇవ్వాల్సిందే' అని అన్నారు స్పెషల్ పర్పస్ వెహికల్ ద్వారా హొూదా ద్వారా వచ్చే నిధులిచ్చి, కేంద్రం చేతులు దులుపుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

గండి కొట్టింది మీరే...

'మిత్రధర్మానికి మీరే ముందు గండి కొట్టారు' అని బిజెపి సభ్యుల నుద్దేశించి అన్నారు,. తెలంగాణలో ఎవరిని అడిగి తెలుగుదేశంతో తెగదెంపులు చేసుకున్నారని ప్రశ్నించారు. ఎపిలో రెండు రాజ్యసభ స్థానాలు మిత్రధర్మం మేరకే ఇచ్చామన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎప్పుడూ కేంద్రం వద్దకు వెళ్లలేదని స్పష్టం చేశారు. ' తెలుగువారి ఆత్మగౌరవం అంటే లెక్కలేదా? సైన్యానికి కేటాయించిన నిధులు కూడా కావాలని అడుగుతామని లీక్‌లు ఇస్తారా? ఆంధ్ర ప్రజలు మీకు అలా కనిపిస్తున్నారా. ఇటువంటి వ్యాఖ్యలు మానుకోండి.' అని అన్నారు.

ప్యాకేజితో అప్పులు తీరతాయా : జగన్

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో



కేంద్రం అమలు చేసిన ఆర్థిక హామీలతో ప్రత్యేక హోదా ప్రస్తావనార్హం కాదంటూ బిజెపి అధ్యక్షులు అమిత్‌షా, ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన లేఖను ప్రతిపక్ష వైసిపి నేత వైఎస్ జగన్మోహనరెడ్డి తప్పుపట్టారు. ఆ లేఖలో అమిత్‌షా రాసిన పేర్కొన్న అంశాల పట్ల జగన్ ఒక ప్రకటనలో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్రం అప్పులు 60 ఏళ్లలో రూ.97 వేల కోట్ల నుంచి నాలుగేళ్లలో రూ.2.25 లక్షల కోట్లకు చేరుకున్నాయన్న విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ప్యాకేజి ఏవిధంగా ప్రత్యేక హోదాకు సమానమని చెబుతారని, ప్యాకేజికి చంద్రబాబు ఎలా ఒప్పుకున్నారని జగన్ ప్రశ్నించారు.పారిశ్రామిక రాయితీలు, నూరు శాతం ఐటి మినహాయింపులు, జిఎస్టీ మినహాయింపులు, విద్యుత్తు రాయితీలు లేకుండా రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని నిలదీశారు. టిడిపి, బిజెపిలు హోదా ఇస్తామన్న హామీని ఎన్నికల్లో ఇచ్చారని గుర్తు చేశారు. చివరికిప్పుడు ఎపికి ఎంతో చేశామని బిజెపి, ఏమీ చేయలేదని టిడిపి పరస్పరం చర్చించేకంటే, ఇప్పకైనా హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకుండా రాష్ట్రం బతకలేదని, ఇక్కడి యువతకు ఉపాధి లభించదని జగన్ స్పష్టం చేశారు. అవిశ్వాసం తర్వాత రాజీనామాల వరకు, ఆతర్వాత ప్రత్యేక హోదా వచ్చే వరకు తమ పోరాటం ఆగదని తేల్చి చెప్పారు.

బిజెపి దుష్ప్రచారం మానుకోవాలి : మధు


ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



బిజెపి దుష్ప్రచారం మానుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తి స్థాయిలో నేరవేర్చిందని అమిత్‌షా ప్రకటించడాన్ని మధు తీవ్రంగా ఖండించారు. అమిత్‌షా లేఖ అసత్యాలతో కూడుకుందని విమర్శిం చారు. దేశవ్యాప్తంగా అమలు జరిగే పథకాల్లో భాగంగానే రాష్ట్రానికి ఇచ్చిన నిధులను ప్రత్యేక సాయం కింద చూపడం బిజెపి మోసకారితనా నికి నిదర్శమని పేర్కొన్నారు. రహదార్లకు, విమానాశ్రయాల అభివృద్ధి వంటి వాటికి ఇచ్చిన నిధులను ఇందులో పేర్కొనడం మాటలతో రాష్ట్ర ప్రజానీకాన్ని మరోమారు వంచన చేయడమేనని విమర్శించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలతో, విభజనతో ముడిపడి ఉన్న అంశమని తెలిపారు. ఇది బిజెపి, టిడిపి తమ సొంత వ్యవహారంలా భావించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రాష్ట్రప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా బిజెపి నిజస్వరూపాన్ని గ్రహించి రాష్ట్ర ప్రయోజనాలకోసం అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు అమిత్‌షా దుష్ప్రచారాన్ని ఖండిచాలని కోరారు.

వామపక్షాలతో త్వరలో సమావేశం : పవన్ కల్యాణ్


ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



ప్రత్యేక హోదాపై వామపక్ష నేతలతో త్వరలో సమావేశం నిర్వహించనున్నట్టు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రజల అభీష్టాన్ని నెరవేర్చేందుకు ఏ విధంగా ముందుకు వెళ్లాలో ఈ సమావేశంలో నిర్ణయిస్తామని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశం అనంతరం లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ్ వంటి అనుభవజ్ఞులు, సీనియర్ రాజకీయ నాయకులు, మేధావులతో కూడా సమాలోచనలు చేపడతామన్నారు. బిజెపి అధ్యక్షులు అమిత్‌షా సిఎం చంద్రబాబుకి లేఖ రాయ డం, దానికి శాసనసభలో సిఎం జవాబు ఇవ్వడం చూస్తోంటే ప్రత్యేక హోదా బిజెపి ఎప్పటికీ ఇవ్వదని, దానిని సాధించే స్థితిలో తెలుగుదేశం పార్టీ లేదన్న విషయం అర్థమవుతోందన్నారు. ఎంత కాలం ఈ ముసుగులో గుద్దులాటని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై విసిగిపోయిన ప్రజల రోడ్ల పైకి వచ్చి నిరవధిక ఆందో ళనలకు దిగే పరిస్థితులు కల్పించొద్దని కోరారు. ప్రత్యేక హోదా తప్ప మిగిలిన వాటి గురించి వినే స్థితిలో ప్రజలు లేరనే యథార్థాన్ని ప్రభుత్వాలు గుర్తించాలన్నారు.

నాలుగేళ్లుగా అన్యాయం సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో




రాష్ట్రానికి నాలుగేళ్లుగా బిజెపి అన్యాయం చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. ఇది చాలక పెత్తనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన బిజెపి అధ్యక్షులు అమిత్‌షాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షాకు శనివారం రామకృష్ణ లేఖ రాశారు. పార్లమెంటులో ఎపికి ఇచ్చిన హామీల అమలు తీరు గురించి మాట్లాడకుండా పదేపదే కప్పదాటు వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. యుసిలకు, ప్రత్యేక హోదా ప్రకటించడానికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో అవినీతి జరుగుతుంటే ఇన్నాళ్లూ కేంద్ర ప్రభుత్వం కళ్లు మూసుకుని పాలన సాగిస్తోందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బట్టి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారనేది స్పష్టంగా అర్థమవుతోందని విశ్లేషించారు. ఈ రాజకీయాలకు భయపడి చేతులు ముడుచుకు కూర్చునే స్థితిలో ఆంధ్రులు లేరనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని సూచించారు. ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి, పార్లమెంటు నిర్ణయాల పట్ల గౌరవం ఉంటే తక్షణమే ఎపికి ప్రత్యేక హోదా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేకం

ఉల్లి ధరలు భారీగా పతనం

- క్వింటా కనిష్ట ధర రూ. 300
- అప్పులే మిగిలా యంటున్న రైతులు




కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు ఇబ్బడిముబ్బడిగా వచ్చిన ఉల్లి దిగుబడులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్‌లో ఉల్లి ధరలు భారీగా పతనమయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాత.. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన ఉల్లిని మార్కెట్‌కు తెస్తే కనీసం కూలీల ఖర్చులు కూడా రాని దుస్థితి నెలకొంది. ఆరు నెలలుగా ధరలు పెరిగి కాస్త ఊపిరి తీసుకున్న రైతులకు మళ్లీ కన్నీళ్లే మిగిలాయి. ఈ నెల రెండో వారం నుంచి ధరలు పాతాళానికి పడిపోవడంతో ఉల్లి రైతులు లబోదిబోమంటున్నారు.

రాష్ట్రంలోనే అత్యధికంగా కర్నూలు జిల్లాలో ఉల్లి సాగు చేస్తారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 23 వేల ఎకరాలలో సాగు చేసిన రైతులు మంచి దిగుబడి సాధించారు. మార్కెట్‌లో క్వింటా ఉల్లి ధర రూ. 3 వేల నుంచి రూ.4 వేల వరకు లభించడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. రబీలోనూ ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రైతులు 14,447 ఎకరాలలో సాగు చేశారు. ఈ నేపథ్యంలోనే రైతులందరూ మార్కెట్‌కు తమ దిగుబడులను ఒకేసారి తెచ్చారు. దీనికి తోడు తెలంగాణ రాష్ట్రంలోని రైతులు కూడా కర్నూలు మార్కెట్‌కే ఉల్లిని తీసుకురావడంతో ధరలు ఒక్కసారిగా పూర్తిగా పడిపోయాయి. శనివారం మార్కెట్‌యార్డులో ఉల్లి క్వింటా కనిష్టంగా రూ.300, గరిష్టంగా రూ.600 ధర పలికింది. ధరలు బాగున్నపుడు తాడేపల్లిగూడెం మార్కెట్‌కు ఉల్లిని ఎగుమతి చేసేవారు. ప్రస్తుతం ధర పడిపోవడంతో రవాణా ఖర్చులు కూడా రావనే భయంతో ఎక్కువ మంది రైతులు కర్నూలు మార్కెట్‌కే ఉల్లిని తరలిస్తున్నారు.

పెట్టుబడిలో సగమైనా రాలేదు



2015లో క్వింటా ఉల్లి రూ.3,500 నుంచి రూ.4 వేల వరకు పలికింది. 2016 లో నాలుగెకరాల్లో ఉల్లి పంట వేశాను. రూ.250 నుంచి రూ.700 మధ్య పలకడంతో కనీసం పెట్టుబడులు దక్కలేదు. ఈసారి ఖరీఫ్‌లో ఆదాయం బాగుందని రబీలోనూ రెండెకరాల్లో మళ్లీ సాగు చేశాను. పంట చేతికొచ్చేలోపు ధరలు పడిపోయాయి. పెట్టుబడిలో సగం కూడా రాలేదు.

– తలారి వెంకటస్వామి, వడ్డెమాన్ గ్రామం

కూలి కూడా రాలేదు



నాకున్న ఎకరం పొలంలో ఉల్లి వేశాను. మొత్తం ఖర్చు రూ.30 వేలు వచ్చింది. 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటా రూ.300 నుంచి రూ.600 వరకు పోతోంది. సరుకుని ట్రాక్టర్‌కు తీసుకొస్తే వచ్చే క్వింటా రూ.450లు పోయింది. వచ్చిన డబ్బు కిరాయికే సరిపోయింది. ఖరీఫ్‌లో వేరే పంటలు వేసి నష్టపోయా. ఇప్పుడు ఉల్లి వేసి ధరలేక నష్టపోయాను. మా ఇంట్లో అందరం కష్టపడ్డాం. కనీసం మా కూలి కూడా రాలేదు.

– రైతు రామకృష్ణ, ప్రాతకోట గ్రామం

సంక్షిప్తం

అసెంబ్లీ మంగళవారానికి వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభ సమావేశాలను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ కోడెల శివప్రసాదరావు ప్రకటించారు. ఈనెల 25 అదివారం సెలవుదినం కావడంతోపాటు సోమవారం శ్రీరామనవమి సందర్భంగా సెలవు ప్రకటించారు. దీంతో సమావేశాలు మంగళవారం తిరిగి ప్రారంభం కానున్నాయి.

ఎన్టీఆర్ వర్సిటీ పిజి నోటిఫికేషన్ విడుదల

పిజి మెడికల్, డెంటల్ డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) లో అర్హత పొందిన ఎంబిబిఎస్ పూర్తి చేసిన వారు సోమవారం ఉదయం 11 గంటల నుంచి ఈ నెల 31 సాయంత్రం 8 గంటలలోగా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. పిజి మెడికల్ అభ్యర్థులు http://appgmed.apntruhs.in, పిజి డెంటల్ అభ్యర్థులు http://apmds.apntruhs.in వివరాలు పొందవచ్చు.

గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు

గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు ఈనెల 26 నుంచి 28 వరకు చేపట్టే సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిఐటియు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ నర్సింగరావు, ఎంఎ గఫూర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ బ్యాంకుల్లో పనిచేస్తున్న క్యాజువల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని, క్యాజువల్ ఉద్యోగుల కనీస వేతనాలు పరిష్కరించాలని, బ్యాంకుల ప్రైవేటీకరణ ఆపాలని, పెరిగిన అవసరాలకు అనుగుణంగా గ్రామీణ బ్యాంకుల్ని పెంచాలని, ఖాళీ పోస్టులను భర్తీ తదితర డిమాండ్ల సాధనకు పోరాడుతూ ఇప్పటికే అనేక దఫాలు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు నడిపారని వివరించారు. సమస్యల పరిష్కరానికి ప్రభుత్వ ముందుకు రాకపోవడంతో గత్యంతరంలేని పరిస్థితుల్లో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలపై చర్చించి పరిష్కరించాలని కోరారు.

2020 నాటికి క్షయ నిర్మూలన : సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

2020 నాటకి క్షయ వ్యాధిని రాష్ట్రం నుంచి సమూలంగా తరిమికొట్టేలా కార్యచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ఆ వ్యాధి నిర్మూలన కోసం ప్రత్యేకంగా రూపొందించిన ' ఎండ్ టిబి ' కార్యక్రమానికి సిఎం శ్రీకారం చుట్టారు. వ్యాధి నిర్మూలన, రోగులకు అందించే చికిత్సకు సంబంధించిన పథకాన్ని శనివారం అసెంబ్లీలో తన ఛాంబర్‌లో సిఎం ఆవిష్కరిం చారు. రాష్ట్రంలో ప్రతి క్షయవ్యాధిగ్రస్తునికి చికిత్స పోషకాహారం కోసం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) కింద ఇక నుంచి నెలకు రూ 500 అందించాలని సిఎం అధికారులకు చెప్పారు. ప్రయివేటు ఆస్పత్రులలో చికిత్స పొందే వారి వివరాలు కూడా తప్పనిసరిగా ప్రభుత్వానికి తెలియజేసేలా ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్యఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ ఎస్. అరుణ కుమారి, క్షయ వ్యాధి నివారణ అధికారి టి. రామారావు బ్రోచర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

అవిశ్వాసం పెడితే ఎవరూ మద్దతివ్వరు : అశోక్

ప్రజాశక్తి - విజయనగరం కంటోన్మెంట్

ఎన్‌డిఎపై అవిశ్వాసం తీర్మానం పెడితే తమ పార్టీ ఎంపీలు తప్ప, మిగతా పార్టీల ఎంపీలెవరూ ఓట్లు వేస్తారనే నమ్మకం తనకు లేదని కేంద్ర మాజీమంత్రి పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. మంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం శనివారం విజయనగరం విచ్చేసిన గజపతిరాజుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. నాలుగేళ్లుగా విభజన హామీలపై పోరాడుతున్నామని, అయినా కేంద్రబడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని, అందుకే కేంద్రమంత్రి పదవులకు రాజీనామా చేసి, ఎన్‌డిఎ నుంచి వైదొలగామని తెలిపారు. ఎన్‌డిఎ నుంచి ఏకపక్షంగా బయటకు వచ్చేశామంటూ బిజెపి నాయకులు చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదన్నారు. అమిత్ షా రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన లేఖపై స్పందిస్తూ, అమిత్‌షాకు విభజన హామీల గురించి చాలాసార్లు విన్నవించామని, అప్పుడు పట్టించుకోకుండా ఇప్పడు లేఖలు రాయడం తగదన్నారు.

రెండేళ్లలో 70 మంది ఆత్మహత్య

అన్నదాతల బలవన్మరణాలపై శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి ప్రత్తిపాటి



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గత రెండేళ్ల లో 70 మంది రైతులే ఆత్మహత్యలకు పాల్పడ్డారని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో శనివారం సభ్యులడిగిన ప్రశ్నలకు, సభలో వ్యవసాయ మంత్రి లేనందున ప్రత్తిపాటి సమాధానమిచ్చారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఆ కుటుంబ సభ్యులకు వెంటనే చెల్లిస్తున్నట్లు చెప్పారు. 2015లో 160 మందికి 145 మందికి, 2016లో 54 మందికి 48 మందికి చెల్లింపులు చేశామన్నారు. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గతేడాది 119 మంది ఆత్మహత్యలకు పాల్పడగా కేవలం 39 మందిని మాత్రమే ప్రభుత్వం ధ్రువీకరించిందన్నారు. జిల్లాలో 1.06 లక్షల మంది కౌలు రైతులుండగా 20 వేల మందికే గుర్తింపు కార్డులిచ్చారని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. ఇందువల్ల కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న వారి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపులో తీవ్ర జాప్యమవుతోందని తెలిపారు.

రేషన్ పంపిణీలో సమస్యలు పరిష్కరించండి: స్పీకర్



రేషన్ పంపిణీలో సమస్యలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు స్పీకర్ కోడెల శివప్రసాదరావు సూచించారు. ఈ అంశంపై సభ్యులు కోరిన విధంగా సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. దీంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. జిల్లా నుంచి మరో జిల్లాకు రేషన్ కార్డు బదిలీ, వేలిముద్రలు పడకపోవడం, కుటుంబ గుర్తింపు కార్డుగా పింక్ కార్డు మంజూరు చేయడం తదితర సమస్యలను పరిష్కరించాలని సభ్యులు కోరారు.

జానపద అకాడమీ ఏర్పాటు చేస్తాం మంత్రి అఖిలప్రియ

జానపద కళలను ప్రోత్సహించడానికి జానపద అకాడమీని ఏర్పాటు చేస్తున్నట్లు సాంస్కృతిక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు చెప్పారు. రూ.88 కోట్లతో డప్పు ఉత్సవాలను అన్ని జిల్లాల్లో డప్పు ఉత్సవాలను అన్ని జిల్లాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన కళాకారులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. విజయవాడలో సాంస్కృతిక కేంద్రం ఏర్పాటుకు రూ.10 కోట్లు కేటాయించామన్నారు. ఇతర జిల్లాలో వీటికి భూములు కేటాయించాల్సి ఉందన్నారు.

థియేటర్లలో తిను బండారాల అధిక ధరలపై185 కేసులు

సినిమా థియేటర్లలో తినుబండారాలపై అధిక ధరలు వసూలు చేసే విషయంలో దాడులు నిర్వహించి 185 కేసులు నమోదు చేయడంతోపాటు రూ.10.61 లక్షల జరిమానా వసూలు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. జనవరి నుంచి ప్యాకింగ్ చేసిన ఉత్పత్తులను బహిరంగ మార్కెట్ ధరలకే విక్రయిస్తున్నట్లు చెప్పారు. సినిమా టిక్కెట్ల కంటే తినుబండారాల ధరలు అధికంగా ఉంటున్న విష యాన్ని పలు వురు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. మంత్రి కాలువ శ్రీనివాసులు సమాధానమిస్తూ సినిమా టిక్కెట్ ధరలపై సబ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీ థియేటర్ల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు.

ఏకీకృత ఉపాధ్యాయ విద్యా కోర్సులకు 33 కళాశాలల ఎంపిక: మంత్రి గంటా

ఏకీకృత ఉపాధ్యాయ విద్యా కోర్సులు అందించేందుకు జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సిటిఇ) రాష్ట్రంలో 33 కళాశాలలను ఎంపిక చేసిందని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కళాశాలల్లో ప్రభుత్వ నిబంధనల అమలు తీరు పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్. వెంకట్రావు చైర్మన్‌గా గల కమిటీ ఆరు కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని గుర్తించిందన్నారు. వాటి అనుమతిని రద్దు చేయనున్నట్లు చెప్పారు.

వైద్య మిత్రలుగా ఫార్మాడి పట్టభద్రులు

ఫార్మాడి పట్టభద్రులను వైద్య మిత్రలుగా నియమించే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎమ్మెల్యే ప్రభాకర చౌదరి మాట్లాడుతూ 3 వేల మంది ఈ కోర్సు పూర్తి చేశారని మరో 21 వేల మంది కళాశాలల్లో కోర్సును అభ్యసిస్తున్నారని చెప్పారు. వీరి ఉపాధి దిశగా ప్రభుత్వ చర్యలు లేవని తెలిపారు. ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, వెంకటేష్, సూర్యారావు మాట్లాడుతూ వీరిని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫార్మసిస్టులుగా నియమించాలని సూచించారు.

మండలిలో ప్రశ్నల వాయిదాపై పిడిఎఫ్ అసంతృప్తి

- మంత్రులు రాకుంటే నేనేంచేయను : చైర్మన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలిలో ప్రశ్నలు వాయిదా వేయడంపై పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలి ప్రశ్నోత్తరాల సమయంలో మూడు ప్రశ్నలను మంత్రులు రాలేదనే కారణంతో మండలి చైర్మన్ ఎన్ ఎండి ఫరూక్ శనివారం వాయిదా వేశారు. వచ్చిన ప్రశ్నలను వాయిదా వేసుకుంటే పోతే ఇక ఈ సమావేశాలెం దుకని బాల సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. పది ప్రశ్నల్లో ఐదు ప్రశ్నల వాయిదా పడుతున్నాయని చెప్పారు. మంత్రులు జవా బివ్వ డానికి సిద్ధం కాని ప్రశ్నలనే వాయిదా వేస్తున్నారని తెలిపారు. మంత్రులు రాకపోతే తానేమీ చేయలేనని చైర్మన్ ఫరూక్ చెప్పారు.

వెలుగొండకూ ప్రాధాన్యత ఇవ్వాలి : యండపల్లి

రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన ప్రాధాన్యత వెలుగొండ ప్రాజెక్టుకు కూడా ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి కోరారు. ప్రకాశం జిల్లాలో 22 మండలాలకు తాగునీరు అందటం లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్న ఉద్యమకారులను ప్రభుత్వం అరెస్టులు చేయించిందని పేర్కొన్నారు. ఇటీవల అరెస్టు చేసిన వారిని నాలుగు రోజుల పాటు ప్రభుత్వం జైల్లో ఉంచిందన్నారు. ఈ ప్రాజెక్టుకు కేటాయించిన రూ. 350 కోట్లు సరిపోవని, ఒకేసారి రూ.1500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రెండు దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్టు ఆలస్యమవుతుండటంపై టిడిపి సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, పోతుల సునీత జలవనరుల మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును ప్రశ్నించారు. ప్రాజెక్టు ఆలస్యానికి యంత్రాలే కారణమని మంత్రి దేవినేని సమాధానం చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఇంతవరకు రూ.4,583కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.2,844.19 కోట్లు అవసరమని తెలిపారు.

ఆర్టీసీ విలీనం లేదు..

ఎపిఎస్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే ఆలోచన లేదని రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. వైసిపి సభ్యులు వెన్నపూస గోపాల్‌రెడ్డి అడిగిన ప్రశ్న శనివారం మండలిలో చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో సుమారు రూ.8 వేల కోట్ల వరకు ఉన్న ఆర్టీసి నష్టాలను రూ.3 వేలకోట్లకు తగ్గించామని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసి అప్పులను తీర్చుకోవడానికి ప్రభుత్వం సహాయం చేయాల్సివున్నా చేయడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లెవెలుగు బస్సులు లేక ప్రైవేట్ ట్రావెల్స్ ఇష్టా నురాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, వీటిని అరికడితే ఆర్టీసికి లాభాలు వస్తాయని సూచించారు. సభ్యులు బొడ్డు నాగేశ్వర రావు మాట్లాడుతూ అద్దె బస్సుల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల వద్ద వసూలు చేస్తున్న పన్నును వారికే ఖర్చు చేయాలని సభ్యులు కత్తినరసింహరెడ్డి తెలిపారు. ఆర్టీసిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని సభ్యులు రాము సూర్యారావు కోరారు.

ఏప్రిల్‌లో మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ ఖాతాలు - మంత్రి నారాయణ

రాష్ట్రంలోని మున్సిపల్ ఉపాధ్యాయులకు 2018 ఏప్రిల్ 2 నాటికి పిఎఫ్ ఖాతాలు ప్రారంభిస్తామని మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. ట్రెజరీల నియంత్రణ కింద మున్సిపల్ ఉపాధ్యాయుల భవిష్య నిధి ఖాతాలను నిర్వహించేందుకు తీసుకున్న చర్యలు గురించి చెప్పాలని సభ్యులు కత్తినరసింహరెడ్డి కోరారు. 13 జిల్లాల్లో 6,755 మంది ఉపాధ్యాయులకు సంబంధించి రూ.6210.24 లక్షలు ఉన్నాయని మంత్రి పేర్కొనగా మున్సిపల్ ఉపాధ్యాయుల భవిష్య నిధిపై గందరగోళం నెలకొందని టీచర్ ఎమ్మెల్సీలు తెలిపారు. వివిధ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో టీచర్ల డబ్బు గోల్‌మాల్ అయ్యిందన్నారు. పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఖాతాలు ప్రారంభిస్తామని గత సమావేశాల్లో చెప్పి ఇప్పటి వరకు ప్రారంభించలేదన్నారు. పిడిఎఫ్ సభ్యులు వై శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మార్కాపురం, చీరాల మున్సిపాల్టీల్లోని ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు ఉన్నాయో లేదో తెలియడం లేదన్నారు.

చిన్నగొట్టిగలు, యర్రావారిపాళ్యం మండలాలకు నీరెప్పుడు ?

యండపల్లి ప్రత్యేక ప్రస్తావన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాకు చెందిన చిన్నగొట్టిగలు, యర్రావారిపాళ్యం మండలాలకు నీరు అందడం లేదని యండపల్లి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ప్రధాన ప్రాజెక్టులు హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ ద్వారా కాని వాటి ప్రధాన కాలువలు గానీ, పిల్ల కాలువలు కూడా ఈ మండలాలకు లేవన్నారు. ప్రత్యేకమైన పథకాల ద్వారా ప్రాజెక్టు నీరు అందివ్వాలని ప్రత్యేక ప్రస్తావన శాసనమండలిలో చైర్మన్ ఎన్ఎండి ఫరూక్‌కు శనివారం తెలిపారు. ఈ రెండు మండలాల్లో చిన్నగొట్టిగలు పెద్దచెరువుకు యర్రావారిపాళ్యం రెడ్డి చెరువు నుంచి వస్తున్న సప్లై చానల్స్‌ను వెడల్పు చేసి కాంక్రీట్‌గా పనులు చేపట్టాలని కోరారు. రెడ్డి చెరువు నుంచి చిన్నగొట్టిగలు పెద్దచెరువు అధికంగా సప్లై చానల్ నుంచి నీరు వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

ఉర్దూ హెచ్ఎంలనే నియమించాలి : బొడ్డు నాగేశ్వరరావు

ఉర్దూ పాఠశాలల్లో ఉర్దూ ప్రధానోపాధ్యాయులనే నియమించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు కోరారు. ప్రత్యేక ప్రస్తావన మండలి చైర్మన్ ఫరూక్‌కు అందజేశారు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలంలోని అమీనాబాద్ ఉర్దూ ఉన్నత పాఠశాల, వినుకొండలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలకు బదిలీ కోరుకుని వెళ్లారని వివరించారు. తెలుగు మీడియం ప్రధానోపాధ్యాయులు అనివార్యంగా పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయంచేయాలని కోరారు.

పిఎ అలవెన్సులు పెంచాలి: బాలసుబ్రహ్మణ్యం

ప్రజాప్రతినిధులుగా పనిచేస్తున్న వ్యక్తిగత సహాయకుల అలవెన్సులు పెంచాలని పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం కోరారు. ప్రత్యేక ప్రస్తావగా శాసనమండలిలో చైర్మన్ ఫరూక్‌కు అందజేశారు. వ్యక్తిగత సహాయకులుగా ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న వారికి రూ.1000లు, ప్రైవేట్ వ్యక్తులకు రూ.6వేలు చెల్లించాలని 2001లో ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. రూ.వెయ్యిలను రూ.5వేలు చేయాలని, రూ.6వేలను రూ.15వేలు చేయాలని కోరారు.

రాష్ట్రంలో అవినీతికి పరాకాష్ట పట్టిసీమ

ఎమ్మెల్సీ సోము వీర్రాజు



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అవినీతికి పట్టిసీమ పరాకాష్టగా మారిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టిసీమకు రూ.1,667 కోట్లు వ్యయమైతే, స్పిల్‌వేకు రూ.1,400 ఖర్చు చేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. టెండరు ప్రకారం 30 మోటార్లు ఏర్పాటు చేయల్సి ఉండగా 24 మాత్రమే ఏర్పాటు చేశారని చెప్పారు. కేవలం మట్టి తీయడానికే రూ.67 కోట్లు ఖర్చు చేశారన్నారు. 24 మోటార్ల నీరు కుడికాల్వకు చేరడానికి 12 పైపులైన్లు ఏర్పాటు చేశారని, దీని వ్యయం రూ.817 కోట్లన్నారు. ఇవన్నీ తాము చెబుతున్న అంశాలు కాదని కాగ్ నివేదికలో పేర్కొన్న విషయాలేనన్నారు. నీరు-చెట్టులో భాగంగా చెరువుల్లో మట్టి తవ్వినందుకు రూ.4 వేల కోట్లు టిడిపి నాయకులు ప్రభుత్వం నుంచి ఉపాధి పథకంలో పొందారని, ఆ వచ్చిన మట్టి అమ్ముకుని మరో రూ.10వేల కోట్లు జేబుల్లో వేసుకున్నట్లు తెలిపారు. నరేగా నిధులు పక్కదారి పడుతున్నాయని పేర్కొన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం సైతం అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. తుని నియోజకవర్గంలో వర్మికంపోస్టు గోతులు తవ్వకుండా రూ.3 కోట్ల అవినీతి పాల్పడినట్లు చెప్పారు. సర్వశిక్షా అభియాన్ పథకంలో పిల్లలకు యునిఫాం కుట్టే విషయంలో అవినీతి చోటు చేసుకుందన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు తీసుకున్నా అవినీతి ప్రస్ఫుటం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేలను కంట్రోల్ చేసే పరిస్థితి లేదని, పరిపాలన గాడితప్పిందని అన్నారు. టిడిపి అంటే తెలుగు డ్రామా పార్టీగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు.



నిధులు రాకుండా అడ్డుకున్న ఘనత సోముదే



పట్టిసీమ గురించి శాసనమండలిలో చర్చకు వస్తే పారిపోయిన వ్యక్తి సోము వీర్రాజు. కేంద్రం నుంచి నిధులు రాకుండా అడ్డుకున్న ఘనత కూడా ఆయనదే. కేంద్రం రైల్వే జోన్ ఇవ్వడం కుదరదన్నప్పుడు నోరు విప్పని వ్యక్తి కూడా ఆయనే. ఎపికి సాయం గురించి కేంద్రాన్ని అడగలేని దద్దమ్మలు ఎపి బిజెపి నాయకులు. మోడీ హయాంలో జరుగుతున్న కుంభకోణాల మీద కాంగ్రెస్, కమ్యూనిస్టులతో విచారణకు సిద్ధమా?

- బీద రవిచంద్ర, టిడిపి ఎమ్మెల్సీ

సోము వీర్రాజు రాజీనామా చేయాలి



తెలుగుదేశం ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిం దంటున్న సోము వీర్రాజు మా పార్టీ ఎమ్మెల్యేలతో గెలిచిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి. పట్టిసీమ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు. రూ.1400 కోట్లతో రూ.30 వేల కోట్ల ఆదాయాన్ని అందించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిది. నాలుగేళ్లుగా కనిపించని అవినీతి ఇప్పుడే కనిపించిందా? ఎంపిగా పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కని నీవా టిడిపిని విమర్శించేది?

- బుద్దా వెంకన్న, టిడిపి ఎమ్మెల్సీ


ఆంధ్రుల మనోభావాలు తెలియని బిజెపి



బిజెపికి తెలుగువారి మనోభావాలు తెలియవు. 2011 జనాభా లెక్కల ప్రకారం నిధులు కేటాయించాలని 15వ ఆర్థిక సంఘానికి కేంద్రం సిఫార్సు చేయడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. 1981 జనాభా లెక్కల ప్రకారమే నిధులు కేటాయించాలి. దక్షిణాది ద్వారా వచ్చే పన్నులను ఉత్తరాదికి మళ్లించడం దారుణం. టిడిపిని విమర్శించే ముందు బిజెపి నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇప్పటికైనా తెలుగువారి బాధను అర్థం చేసుకోండి.

-ఎ ఆనందరావు, టిడిపి ఎమ్మెల్యే, అమలాపురం

సోము వీర్రాజు తీసేసిన తహాశీల్దార్



సోము వీర్రాజు తీసేసిన తహాశీల్దార్. ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారు.కేంద్రం ఈశాన్య రాష్ట్రాలపై ఉన్న ప్రేమను ఎపిపై ఎందుకు చూపడంలేదు. మిత్రధర్మానికి బిజెపి తూట్లు పొడిచింది. పోలవరం నిధుల్లో ఎందుకు కోత విధించారు? ఎపిపై కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నాం. విజయసాయిరెడ్డి ప్రధాని కార్యాలయానికి మచ్చ తెస్తున్నారు. దీనిపై బిజెపి స్పందించకపోవడం సిగ్గుచేటు. లోపల విశ్వాసం బయట అవిశ్వాసమా? బిజెపి జనసేనను కలుపుకోవడానికి ప్రయత్నిస్తోంది.

-టిడిపి ఎమ్మెల్యే జివి ఆంజనేయులు

టిడిపి బైటికొచ్చింది.. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే



టిటిపి అసమర్ధ , అవినీతి పాలనను కప్పిపుచ్చుకునేందుకే ఎన్డీయే నుండి బయటకు వచ్చింది. కేంద్రంపై నిందారోపణలు చేయడం తగదు. స్పెషల్ వెహికల్ పర్పస్ కింద నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. నిధులు మళ్లించేందుకు కుదరదని టిడిపి భావిస్తోంది. రాజధాని నిర్మాణానికి ఇచ్చిన నిధుల్లో కేవలం 8శాతం మాత్రమే ఖర్చు చేశారు. మిగిలిన నిధులెక్కడ? రాజకీయప్రయోజనాలు ఆశించకుండా అభివృద్ధి తరహా నమూనాలో ముందుకు వెళ్తున్నాం ఎపి ప్రజల పట్ల ఎటువంటి వివక్షా లేకుండా నిధులు మంజూరు చేస్తున్నాం. రైల్వే జోన్ అంశంపై సానుకూలంగా ఉన్నాం, 2014నుండి 2018 మధ్య కాలంలో గతంతో పోల్చుకుంటే 107శాతం నిధులు కేంద్రం ఇచ్చింది. టిడిపి నీచరాజకీయాలకు వడిగడుతోంది. దుగరాజపట్నం పోర్టు నిర్మాణం సాధ్యం కాదని నిపుణుల కమిటీ చెప్పింది. రైల్వేజోన్ అంశంపై సానుకూలంగా ఉన్నాం. కడప ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించడానికి కేంద్రం సిద్ధంగా ఉంది.

- బిజెపి ఎమ్మెల్సీ మాధవ్

సామాజిక మాధ్యమాలపై నియంత్రణ

- జీరో అవర్‌లో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య డిమాండ్
- రైతు బజారులో వికలాంగులను తొలగించారు
- ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఆధారాల్లేని ఆరోపణలు, విమర్శలు ఎక్కువై పోతున్నాయని సిఎం చంద్రబాబును సహా ఎవరినైనా ఇష్టానుసారం కామెంట్ చేస్తున్నారని వాటిని నియంత్రించడానికి చట్టాలు చేయాల్సిన అవసరముందని అసెంబ్లీలో శనివారం జరిగిన జీరో అవర్‌లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజ్‌గోపాల్ అన్నారు. కృష్ణా జిల్లాలోని రైతు బజార్లలో మూడేళ్ల క్రితం వికలాంగులకు ఇచ్చిన దుకాణాలను ఎటువంటి నోటీసులూ లేకుండా తొలగించారని, ఇబ్బందులు పడుతున్న వారందరికీ న్యాయం చేయాలని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన కోరారు. అనకాపల్లి ప్రాంతంలోని సంపత్‌పురాలో కెమికల్ ఫ్యాక్టరీ యాజమాన్య నిర్లక్ష్యంతో మృతి చెందిన కార్మికులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సన్యాసిరాజు కోరారు. తలవాయి మండలంలో ఎస్‌కె కెనాల్‌కు లిఫ్ట్ ఏర్పాటు చేస్తే 12 గ్రామాలకు నీటి ఇబ్బందులు తొలుగుతాయని ఎమ్మెల్యే రామకృష్ణ పేర్కొన్నారు. పేదలకు కేటాయించిన స్థలాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రామాంజనేయులు కోరారు. గోపాలపురం నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో మెట్ట ప్రాంతంలో వేసవి నీటి ఎద్దడి తొలగించడానికి నీటి ట్యాంకులను నిర్మించాలని ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు కోరారు. భీమవరం, ఉండేపల్లి రహదారిపై కొత్త బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే వీరాంజనేయులు కోరారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలో 60, 70 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్‌అండ్‌బి బ్రిడ్జిలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని వాటి స్థానంలో కొత్తవి నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే వెంకటరమణ కోరారు. విజయవాడ మచిలీపట్నం రహదారిపై విజయవాడ దాటిన తరువాత డ్రైనేజ్ నిర్మాణాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని కడలూరు వద్ద ఉన్న గిరిజన కాలేజ్‌ను డిగ్రీకి అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి కోరారు.

గిరిజన ప్రాంతాల్లో కిరోసిన్ పంపిణీ చేయాలి

గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆ ప్రాంతంలో కిరోసిన్ సరఫరా చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే రాజేశ్వరి కోరారు. ఆర్టీసీ కారుణ్య నియామకాల్లో మహిళల ను తీసుకోవడం లేదని ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు కోరారు. విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్న ధర్మాజీగూడెం ప్రాంతంలో 133 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పీతల సుజాత కోరారు. ప్రభుత్వం ఇచ్చిన మిలటరీ భూమికి పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఆర్డీఓ ఇబ్బంది పెడుతుందని సమస్య పరిష్కరించాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలో 45 సంవత్సరాల క్రితం నిర్మించి ఆస్పత్రి కూలిపోయే పరిస్థితిలో ఉందని కొత్తది నిర్మించాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అప్పనపల్లి ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యే నారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. సభ్యుల చెప్పిన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రులు హామీ ఇచ్చారు.

విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలి

పిడిఎఫ్ వాయిదా తీర్మానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని విఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలని శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు డిమాండ్‌చేశారు. ఈ మేరకు పిడిఎఫ్ ఫ్లోర్‌లీడర్ వి బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు వాయిదా తీర్మానాన్ని శాసనమండలి చైర్మన్ ఎన్ఎండి ఫరూక్‌కు శనివారం అందజేశారు. విఆర్‌ఎలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్చించాలని పట్టుబట్టారు. ఈ నెల 22న పెద్ద ఎత్తున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారని గుర్తుచేశారు. వారి న్యాయమైన సమస్యలైన వేతనాల పెంపు, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు, పే స్కేల్ అమలు, పెన్షన్ సదుపాయం అమలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చైర్మన్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు.

తెలంగాణాలోని ఆంధ్ర విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్

- ప్రభుత్వానికి సభలో ఎమ్మెల్యేల వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో స్థానికత ఉండి తెలంగాణాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ వర్తింప చేయాలని ఎమ్మెల్యే గోవింద్ సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, అల్ప సంఖ్యాక వర్గాలు, మహిళా శిశు సంక్షేమం అనే అంశంపై అసెంబ్లీలో శనివారం లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రా నుంచి వలస వెళ్లిన వారికి ఫీజుల విషయంలో అన్యాయం జరుగుతుందని వారికి న్యాయం చేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళలు, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. అందరికీ గ్యాస్ పొయ్యిలను సరఫరా చేసి మహిళపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నిబద్ధతను చాటారని ఎమ్మెల్యే వీరాంజనేయులు పేర్కొన్నారు. కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చేనేత, రజకులతో పాటు భూమిలేని దళితులకు భూమిని అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే తెలిపారు. టిడిపి అంటేనే బిసిలు అనే విధంగా రూ.10 వేల కోట్లుతో సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయడం దేశ చరిత్రలో ఎక్కడా లేదని ఎమ్మెల్యే చాంద్‌బాష తెలిపారు. మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

రుణాలివ్వని బ్యాంకులపై ఒత్తిడి

బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టి కోట్లాది రూపాయిల నిధులు కేటాయించినా రుణాలు మంజూరులో బ్యాంకులు ఇబ్బంది పెడుతున్నాయని లఘు చర్చలో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. మార్జిన్ మనీని ముందుగా ప్రభుత్వం చెల్లించి మళ్లా వాపసు తీసుకునే వెసులుబాటు కల్పిస్తే బ్యాంకర్లు ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. 139 బిసి కులాల్లో కేవలం 11 కులాలకే ఫెడరేషన్లు ఉన్నాయని మిగిలిన వాటికీ ఏర్పాటు చేయాలన్నారు. రజకులకు వెంటనే ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. బిసిల్లోని 90 కులాలకు ఇంత వరకు రాష్ట్రంలోని చట్ట సభల్లో రాజకీయ ప్రాతినిధ్యం లభించలేదని వచ్చే ఎన్నికలకు వారికి కూడా సీట్లు కేటాయించాలని విష్ణుకుమార్‌రాజు సూచించారు. ఎమ్మెల్యేలు యామినిబాల, సుగుణమ్మలూ సంక్షేమంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వ్యవస్థలో తప్పులు సహజం

నా దృష్టికి తీసుకొస్తే సరిదిద్దుకుంటా : మండలిలో మంత్రి లోకేష్



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వమనేది చాలా పెద్ద వ్యవస్థ, దీంట్లో తప్పులు జరగవని తాను అనడం లేదని మంత్రి నారా లోకేష్ అన్నారు. గ్రామీణ నీటి సరఫరాపై శనివారం శాసనమండలిలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ తనపై ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. తప్పులు జరిగినట్టు తన దృష్టికి తీసుకొస్తే వాటిని సరిదిద్దుకుంటానని చెప్పారు. అటవీ ప్రాంతంలో మైనింగ్ చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి సరఫరా పైపుల్లో ఎప్పుడో చనిపోయిన ఎలుకలు, కోతుల కళేబరాలు ఉంటున్నాయని, వాటి శుద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు చెపారు. మార్చి 2019 నాటికి ప్రతి ఒక్కరికి కాలుష్య రహిత నీటిని సరఫరా చేయడం ప్రభుత్వ లక్ష్మమన్నారు. వాటర్ గ్రిడ్ ద్వారా తాగు నీరు సరఫరా చేసేందుకు జిల్లాను యూనిట్‌గా తీసుకొని టెండర్లు ప్రకటిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు తాగు నీటిని అందించడం కోసం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించనున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ఫేజ్-2ను సెప్టెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. పశువులకు కూడా నీటి తొట్టిలు కట్టిస్తున్నట్టు చెప్పారు. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో పంట కుంటలు తవ్వడానికి రైతులు ముందుకు రావడం లేదన్నారు.

ఆక్వా సాగు వల్లే నీటి ఎద్దడి పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలి
పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

ఆక్వా సాగు వల్ల నీటి కాలుష్యం పెరగడంతో పాటు తాగు నీటి సమస్య తీవ్రమవుతోందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో అక్వా సాగుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తే, మూడు పంటలు పండే వ్యవసాయ భూముల్లో కూడా అక్వా సాగు చేస్తూ తాత్కాలిక ఆదాయానికి ఆశపడుతున్నారని, ఈ పరిణామాలు భవిష్యత్‌లో చాలా ప్రమాదకరమన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆర్వోఆర్ ప్లాంట్ల ద్వారా తాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. పలు ప్రాంతాల్లో ఫ్లోరైడ్ కలుషిత నీరు తాగడం వల్ల కిడ్నీ వ్యాధుల భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నదీ జలాల్లోని ఇసుక తవ్వకాలు కూడా పర్యావరణ శాస్త్రవేత్తల సూచనల మేరకే చేపట్టాలన్నారు. గ్రామ పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలని, అర్హతలున్న వారికి గ్రామ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని కోరారు.

సంపాదకీయం

నాటకం రసరమ్యం

'కావ్యేషు నాటకం రమ్యమ్' అన్నారు. అంటే కావ్యాలలో నాటకం రమ్యమైనదని అర్థం. కావ్యాలలో నాటకానికున్న ప్రాధాన్యతకీ, ప్రాచుర్యానికీ అద్దం పడుతుందీ వాక్యం. 'నాటకాంతం హి సాహిత్యం' అన్నాడు మహాకవి కాళిదాసు. అంటే- అన్ని సాహిత్య ప్రక్రియలలోనూ చివరిగా స్పర్శించవలసిన అంకం నాటకమని అర్థం. కవిత్వం, వ్యాసం, కథ... ఇలా అన్ని సాహిత్య ప్రక్రియలను స్పృశించిన తర్వాత మాత్రమే నాటకాన్ని రచించాలని, అప్పుడు మాత్రమే నాటక రచనకు నిండుదనం చేకూరుతుందని కాళిదాసు భావన. వస్తురూపాన్నీ, భావగంధాన్నీ, ఆనందాన్నీ, సామాజిక ప్రయోజనాన్నీ, సందేశ స్వరూపాన్నీ తెలియజేయడానికి దృశ్య రూపకమైన సౌలభ్యం వుండటం వల్లనే నాటక ప్రక్రియ లలితకళల సమాహారమైంది. రచయిత తాను చెప్పదలచిన సందేశాన్నీ త్వరితగతిన సామాజికుల హృదయంలో నాటడానికి నాటకం అనువైన సాధనం. నాటకంలోని పాత్రలు రంగస్థలంపై హావభావాలతో, సంభాషణా చాతుర్యంతో, పాత్రోచితమైన వేషధారణతో, నవరసాలకు ప్రతినిధులై ప్రేక్షక మనోఫలకంపై నిలిచిపోయేటట్లు ప్రదర్శించినప్పుడు ఆ మాట, ఆ పాట, ఆ చేష్ట, ఆ భావం పదునెక్కి ఆశించిన ఫలితాన్నిస్తాయి. పౌరాణికం, చారిత్రకం, సాంఘికం... నాటక వస్తువు ఏదైనా ఉన్నత విలువలు కలిగివున్నప్పుడు, మనిషి జీవితం అందులో ఒదిగిపోయినప్పుడు అది రసజ్ఞుల మన్ననలకు పాత్రమౌతుంది. వారి మనోఫలకంపై ముద్రితమౌతుంది. కాబట్టే 'నాటకం రసాత్మకం కావ్యం' అన్నారు. 'రవి గాంచని చోట కవి గాంచు'నన్నది కవిత్వ విస్తృతికి, గాఢతకు, సమకాలీనతకు దర్పణం. సమాజాన్ని భిన్న కోణాల్లో స్పృశించి దాని స్వభావాలను భిన్న పాత్రలతో చిత్రీకరించగలిగే సృజన, దూరదృష్టి కవి సొంతం. కవి కలానికి ఉండే ఆలోచనల బలం విశ్వజనీన పాత్రలకు జీవం పోస్తుంది. కాలం, ప్రాంతం, భాష ఏదైనా- ఆయా పాత్రలు అజరామరం, సజీవం, నిత్య నూతనం. రంగస్థలంపై రస రమ్యతను రాగరంజిత మొనర్చిన విభిన్న పాత్రలెన్నింటినో సృష్టించి, పంచవ్యాప్తంగా తన నాటకాలతో ఆంగ్ల భాషను పరిపుష్టం చేసిన మహాకవుల్లో షేక్స్‌పియర్‌ది అగ్రతాంబూలం. బెర్టోల్ట్ బ్రెచ్ట్, ఆంటోన్ చెహోవ్ వంటి వారు సామాన్యుని జీవిత సంఘర్షణను వస్తువుగా తీసుకుని నాటక రచనలు సాగించారు. 20వ శతాబ్దపు పోరాట ఆయుధంగా 'ఆధునిక వీధినాటిక'ను సఫ్దర్ హష్మి అభివర్ణించారు. ఆ దిశగా వీధి నాటకాన్ని శక్తివంతమైన కళారూపంగా, పోరాట ఆయుధంగా మలచడంలో ఆయన కృషి ఆదర్శప్రాయం.

నాటకం- మనసులకు ఉల్లాసం కలిగించే ప్రక్రియ. పంచేంద్రియాల ద్వారా మనసుల్ని రంజింపజేసే మాధ్యమం. మానసికోల్లాసంతో పాటు జీవితంలోని మంచి చెడులను గురించిన వివేచన కలిగించడం దీని బాధ్యత. సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ నాటకం సమాజాన్ని అధికంగా ప్రభావితం చేస్తుంది. వరకట్నం, స్త్రీల సమస్యలు, అంటరానితనం, దళిత సమస్యలు, కార్మిక సమస్యలు, కులాంతర వివాహాలు, నిరుద్యోగం, రాజకీయం ఇలా... సమాజంలోని ప్రతి అంశంపైనా, సమస్యపైనా నాటకం స్పందిస్తుంది. తన ప్రభావాన్ని చూపుతుంది. కన్యాశుల్కం, వరవిక్రయం, చింతామణి, ఎన్జీవో నుండి ఇటీవలి 'పడమటి గాలి' వరకూ వచ్చిన అనేక నాటకాలు ఈ కోవలోనివే. లెనిన్ చెప్పినట్లుగా 'కళ ఒక సాధనం. జన చైతన్యానికి అదొక ఆయుధం'. కళ ప్రజలది. ప్రజల నుంచి ప్రజలకు అనే విషయం మనకు అవగతమవుతుంది. ప్రజలు కోరుకుంటున్న ఓ పరిష్కారానికి ఈ కళారూపం ఓ బొమ్మకట్టి రేఖామాత్రంగా ఆవిష్కరిస్తుంది.

సినిమాల కారణంగా నాటకానికి, టీవీ, ఇంటరెట్ కారణంగా సాహిత్యానికి ఆదరణ కరువైందనే ధోరణి సమసి పోవాలి. సమస్త కళలను తనలో ఇముడ్చుకున్న సినిమా వర్ధిల్లినప్పటికీ, నాటకం కూడా తన ఉనికిని కాపాడుకోవాలి. పశ్చిమ దేశాల్లో ఇప్పటికీ సజీవంగా వున్న రంగస్థలం... మన దేశంలో మరాఠీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో కొత్త పుంతలు తొక్కుతూండగా, తెలుగునాట మాత్రం దీనికి భిన్నమైన వాతావరణం ఉంది. కొత్తగా ఒక ప్రక్రియ అభివృద్ధి చెందినప్పటికీ అంతకు ముందున్న ప్రక్రియ అంతరించిపోకూడదు. మన రాష్ట్రంలో సాంఘిక ప్రయోజనం చేకూర్చే అనేక నాటకాలు వచ్చాయి. 'కన్యాశుల్కం' నాటకం సమాజ సంస్కరణ దిశగా మొదలై, మూఢవిశ్వాసాలపై సంధించే అస్త్రంగా, జనచైతన్యానికి బలమైన ఆయుధంగా మారింది. ప్రజానాట్యమండలి ప్రదర్శించిన 'మా భూమి' నాటకం ప్రజల్లో చైతన్యాన్ని ప్రజ్వలింపజేసింది. ఇటీవలి అత్యంత ప్రజాదరణ పొందిన నాటకం... పాటిబండ్ల ఆనందరావు 'పడమటి గాలి'. ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగా పల్లె జీవితంలో వెల్లువెత్తిన సంక్షోభాన్ని ప్రతిబింబించింది. సమాజ చైతన్యానికి ఉపకరించే ఇలాంటి నాటకాలు మరిన్ని రావాల్సి ఉంది. దీనికోసం ప్రభుత్వంతో పాటు నాటక కళా ప్రియులంతా నడుం కట్టాల్సిన అవసరముంది. అప్పుడే ప్రపంచ రంగస్థల దినోత్సవానికి ప్రాముఖ్యత సంతరించుకుంటుంది.

ఇదీ విషయం




అవిశ్వాసం మారిపోయి
ఆరాటం పెరుగుతోంది...
విపక్షం ప్లేటు మార్చి
ముఖం చాటేస్తోంది!

మాటల్లోనే యుద్ధం
చేతల్లో సరుకు లేదు...
'ఛీ' కొడతారని కూడా
నేతల్లో జంకు లేదు!

- కొల్లూరు వెంకట్

యువతపై ఫేస్‌బుక్ మానసిక నియంత్రణ

విశ్లేషణ



వి శ్రీనివాసరావు

యువతీయువకులందరికీ సుపరిచితమైన పేరు ఫేస్‌బుక్. క్రమంగా ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగమై పోతున్నది. ఆఖరికి రాజకీయ నాయకులు, సినీ నటులు సైతం తమ అభిప్రాయాలు వెల్లడించడానికి దీనిని వేదికగా వాడుకుంటున్నారు. ఇలా ప్రతి రోజు కోట్లాదిమంది ఒకరితో ఒకరు కనెక్ట్ అయి వుంటున్నారు. వీరి భావాలు, అభిప్రాయాలు పది మందికీ వేగంగా చేరుతుంటాయి. ప్రతి ఒక్కరి వ్యక్తిగత సమాచారం కూడా ఇందులో ఉంటుంది. వారి వయసు, ప్రాంతం, లింగం, వృత్తి, వగైరా సమాచారం ఆధారంగా వారి భావాలను, అభిప్రాయాలను ఫేస్‌బుక్ విశ్లేషిస్తుంది. ఫేస్‌బుక్‌లో షేర్, వ్యాఖ్యానం, లైక్ అనే మూడు కాలమ్స్ ఉంటాయి. మనం ఒకదానిని లైక్ చేస్తున్నామంటే మన ఇష్టాయిష్టాలేమిటో మిగతావారికి అర్థమవుతుంది. మనం చేసే వ్యాఖ్యానాలను బట్టి మన అభిప్రాయాలు వెల్లడవుతాయి. మన వ్యాఖ్యానాల మీద ఇతరులు ప్రతి వ్యాఖ్యానాలు చేస్తుంటారు. ఇతరుల వ్యాఖ్యనాల మీద మనం కూడా అభిప్రాయాలు చెప్పవచ్చు. మనతో కనెక్ట్ అయి వున్నవారితో వేరొకవైపు వారితో ఇంకొకరు కనెక్ట్ అయి వుంటారు. ఇలా మనతో నిమిత్తం లేకుండానే అనేకమంది అంతర్గతంగా కనెక్ట్ అయి వుంటారు. మన మిత్రుల అభిప్రాయాల మీద వారి మిత్రులు చేసే వ్యాఖ్యానాలు కూడా మనకు తెలుస్తుంటాయి. అలాగే మన వ్యక్తిగత జీవితంలో జరిగే అనేక కార్యకలాపాల మీద ఫోటోలు, వీడియోలు పెడుతుంటాము. ఉదాహరణకు పుట్టినరోజు, రిటైర్‌మెంట్ రోజు, పెళ్లిరోజు ఇలా ఏదో ఒక ఈవెంట్ మీద అప్‌లోడ్ చేస్తుంటాము. ఇవన్నీ మనకు, మన స్నేహితులకు మాత్రమే తెలుసునని, ఆ పరిధి దాటి బయటకుపోదని అనుకుంటుంటాము. కానీ మన వ్యక్తిగత సమాచారంతో సహా అభిప్రాయాలు, సన్నివేశాలతో ఆ కంపెనీ వ్యాపారం చేస్తుందంటే మనం నమ్మలేం. ఈ కారణంగానే జూకర్‌బర్గ్ అతి తక్కువ కాలంలో ప్రపంచంలో అత్యంత సంపన్నులైన ఐదుగురులో ఒకడిగా ఎదగగలిగాడు. ఫేస్‌బుక్‌లో వచ్చే వ్యాపార ప్రకటనలు, మన సమాచారం వారి సంపాదనకు కారణం. ప్రతి ఒక్కరి వ్యక్తిగత అభిరుచులను బట్టి మనకు వ్యాపార ప్రకటనలు వస్తుంటాయి. మనం ఇతరులతో జరిపే సంప్రదింపులు, లైక్‌లను బట్టి మనం దేనిని ఇష్టపడుతున్నామో వారి కంప్యూటర్ రికార్డు చేస్తుంది. దీనినే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏ.ఐ) అంటారు. దీని ఆధారంగా మనకు ఇష్టమైన వస్తువుల ప్రకటనలు వస్తుంటాయి. ఒకరి పేజీలో వచ్చే ప్రకటనలు మరొకరి పేజీలో రావు. మన అభిరుచులు మారితే అడ్వర్‌టైజ్‌మెంట్లు మారతాయి. ఉదాహరణకు పలానా సినిమా మనకు ఇష్టమంటే అలాంటి సినిమా ప్రకటనలన్నీ మనకు వస్తుంటాయి. అంతే కాదు. ఆ సినిమా భావాలు, సన్నివేశాల ఆధారంగా మన మానసిక స్థితిని కూడా వారు అంచనా వేస్తారు. విడి విడి డేటానంతా ఒక చోట చేర్చి ప్రాసెస్ చేయడాన్నే బిగ్ డేటా అంటారు. ఈ రోజు సాఫ్ట్‌వేర్ వ్యాపారంలో బిగ్ డేటా అతి పెద్ద సరుకు. చాలా మంది కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మార్కెట్‌లో బిగ్ డేటాకు ఉన్న ప్రాధాన్యతను బట్టి ఆ కోర్సు నేర్చుకుని ఉద్యోగ ప్రయత్నాలు చేస్తుంటారు. ఇలాంటి బిగ్ డేటాపై ఆధిపత్యమే ఫేస్‌బుక్ వ్యాపార రహస్యం. ఫేస్‌బుక్ దాని మరో వ్యాపార సంస్థ వాట్సప్, గూగుల్, యాహు, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీలు ఈ వ్యాపార రంగంలో పోటీ పడుతుంటాయి. ఇలా ప్రజాభిప్రాయాన్ని మలిచే టెక్నాలజీని సైకోగ్రాఫిక్స్ అంటారు. మనల్ని ఆకర్షించడానికి అనేక రకాల సేవలు ఉచితంగా అందిస్తుంటాయి. ఇప్పుడీ రంగం లోకి జియో కొత్తగా ప్రవేశించింది. ఇలా బిగ్ డేటా బడా కోర్పొరేట్ సంస్థల రాజకీయ, వ్యాపార సాధనంగా మారింది. తద్వారా సామాజిక ఆధిపత్యానికి దారితీస్తోంది.



తమది దేశభక్తిగల పార్టీ అని, ఇతరులంతా దేశద్రోహులని బీజేపీ నిరంతరం ఆడిపోసుకుంటుంది. ఈ ఉదంతంతో బీజేపీ దేశభక్తి ఏమిటో ప్రజలకు వెల్లడైంది. భారతదేశ ప్రజల వ్యక్తిగత సమాచారం, భావాలు ఒక విదేశీ కంపెనీ సేకరించి అమ్ముకుంటుంటే దానిని నివారించాల్సిన పార్టీ గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా ఒప్పందం చేసుకుని సమాచారాన్ని వాడుకోవడం ఏ తరహా దేశభక్తి కిందకు వస్తుందో బీజేపీ వారు చెప్పాలి.

2013లో కేంబ్రిడ్జ్ అనెలిటికా అనే కంపెనీ కోగన్ అనే రిసర్చిస్కాలర్‌తో కలసి ఫేస్‌బుక్‌తో ఒప్పందం చేసుకొని డేటాపై ఆధిపత్యం సంపాదించింది. 2015 లోనే ఇది బయటపడ్డా ఫేస్‌బుక్ ఎలాంటి రక్షణ చర్యలూ తీసుకోకుండా ఇప్పుడు వివాదం అవడంతో క్షమాపణ చెపుతోంది. యాప్ ద్వారా ఫేస్‌బుక్‌లో క్విజ్ పోటీ పెడతారు. వారిచ్చే సమాధానాలను బట్టి భావాలు అంచనా వేస్తారు. దీనిని అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు అమ్ముకుని సొమ్ము చేసుకుంది. ఈ సమాచారం ఆధారంగానే ట్రంప్ ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించి విజయం సాధించాడు. ప్రజల మానసిక స్థితిని బట్టి 115 రకాల అబద్దపు వార్తలను సృష్టించి కోట్లాది మంది ఓటర్ల భావాలను ప్రభావితం చేయగలిగాడు. దాని మీదనే ఇప్పుడు అక్కడ విచారణ సాగుతున్నది. 2014 ఎన్నికలలో ఇలాంటి సమాచారం ఆధారంగానే మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, కాంగ్రెస్ తమ కంపెనీకి క్లయింట్‌లని కేంబ్రిడ్జ్ అనెలిటికా కంపెనీ పేర్కొంది. దీని మాతృసంస్థ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ లేబరేటరీస్‌తో మన దేశానికి చెందిన ఓవలెనో బిజినెస్ ఇంటెలిజెన్స్ (ఓబిఐ) అనే సంస్థ ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా ఈ పార్టీలు సమాచారం కొనుక్కున్నట్లుగా ఇప్పుడు బయటపడుతున్నది.

2014 ఎన్నికలలో సోషల్ మీడియాపై బీజేపీ వేల కోట్లు వెచ్చించింది. వేలమంది సాంకేతిక నిపుణులను వినియోగించింది. వాలంటీర్లను రిక్రూట్ చేసుకుని వారు చేసే లైక్‌లు, షేర్‌లు ఆధారంగా డబ్బులు ఇచ్చేవారు. 2012 నుండి గుజరాత్ మోడల్‌ను వీరు ప్రచారం చేయడం మొదలు పెట్టారు. యువతలో వున్న అసంతృప్తిని సోషల్ మీడియా ద్వారా అంచనా కట్టి వారి మానసిక స్థితిని బట్టి వీరు ప్రచారం నిర్వహించారు. మోడీ ప్రధాని అయితేనే ఈ సమస్యలన్ని పరిష్కారమవుతాయని ఒక తటస్థ వ్యక్తి చెబుతున్నట్లుగా ప్రచారం చేసేవారు. దీనికి అనేకమంది ప్రభావితం అయ్యేవారు. ఎవరు ఎలాంటి సమస్యకు స్పందిస్తారో బిగ్ డేటా ద్వారా వారు తెలుసుకుంటారు. వారితో ఆ అంశాలమీదనే చర్చలు చేస్తారు. తద్వారా మోడీ మేనియాను ఒక ట్రెండ్‌గా సృష్టించగలిగారు. చదువుకున్న యువతలో ఈ భావాలు వేలంవెర్రిగా వ్యాపించాయి. ఈ అనుభవాలను చూశాకే కాంగ్రెస్ కూడా ఆ కంపెనీతో జత కట్టింది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి.

తమది దేశభక్తిగల పార్టీ అని, ఇతరులంతా దేశద్రోహులని బీజేపీ నిరంతరం ఆడిపోసుకుంటుంది. ఈ ఉదంతంతో బీజేపీ దేశభక్తి ఏమిటో ప్రజలకు వెల్లడైంది. భారతదేశ ప్రజల వ్యక్తిగత సమాచారం, భావాలు ఒక విదేశీ కంపెనీ సేకరించి అమ్ముకుంటుంటే దానిని నివారించాల్సిన పార్టీ గుట్టుచప్పుడు కాకుండా రహస్యంగా ఒప్పందం చేసుకుని సమాచారాన్ని వాడుకోవడం ఏ తరహా దేశభక్తి కిందకు వస్తుందో బీజేపీ వారు చెప్పాలి. మోడీ ప్రత్యక్షంగా ఫేస్‌బుక్ యజమానిని కలవడమే కాకుండా ఫేస్‌బుక్, పేటీఎం లాంటి కంపెనీలకు తన ఫోటో వేసుకుని ఎడ్వర్‌టైజ్‌మెంట్ చేసుకునే అవకాశం కూడా కల్పించాడు. డిజిటల్ ఇండియా పేరుతో ఇలాంటి కంపెనీలకు భారత దేశంలో అవకాశం కల్పించాడు. బీజేపీ గాడ్‌ఫాదర్ ఆర్ఎస్ఎస్ ఈ విషయంలో నోరు మెదపడం లేదు. విదేశీ కంపెనీలు భారత దేశంలో ఇష్టానుసారం చెలరేగిపోవడానికి బీజేపీ ప్రభుత్వమే అవకాశం కల్పించింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధార్ పేరుతో 120 కోట్ల మంది ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి పెట్టింది. ఈ సమాచారాన్ని జియోతో సహా అనేక ప్రైవేటు కంపెనీలు ఉపయోగించుకుంటున్నాయి. కొంత మంది ఆధార్ సమాచారాన్ని హ్యాక్ చేసి బహిరంగ మార్కెట్‌లో కూడా అమ్ముకున్నారు. ఇప్పుడు ఫేస్‌బుక్ ద్వారా బయటపడిన ఉదంతంలో బీజేపీ నేరుగా భాగస్వామి. ఇలాంటి పార్టీలు భారతదేశాన్ని భద్రంగా ఉంచగలుగుతాయా?

మన దేశం లోని ఇంటర్నెట్ వ్యవస్థ అనేక భద్రతా లోపాలను ఎదుర్కొంటున్నది. పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని భద్రపరిచే చట్టం కూడా ఏదిలేదు. ప్రైవేటు కంపెనీలు తమ వ్యాపార లాభాల కోసం పౌరుల సమాచారాన్ని ఇష్టానుసారం వాడుకుంటున్నాయి. చట్టరీత్యా వారికి ఆ హక్కు లేదు. అనుమతి లేకుండా ఎవరు వ్యక్తిగత సమాచారాన్ని వాడుకోకూడదని సుప్రీం కోర్టు స్పష్టంగా తీర్పు నిచ్చింది. అయినా ఇది ఆగలేదు. ప్రభుత్వం దీనిని అనుమతిస్తూనే వుంది. ఇది వ్యక్తుల భద్రతకే కాదు దేశభద్రతకు కూడా ప్రమాదం. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ కూడా డేటా నిర్వహణకు గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. మెసేజ్‌లు పంపడానికి ఫేస్‌బుక్‌తో అంగీకారానికొచ్చింది. అసలే ఈవియంలపై ప్రజలకు అనేక అనుమానాలున్నాయి. ఈ స్థితిలో ఇలాంటి ఒప్పందాలు మన ప్రజల తీర్పును వమ్ము చేయడానికి దారి తీసే ప్రమాదం ఉంది. మన ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజాస్వామ్యం కూడా విదేశీపరం అయితే ఇంకేముంది?

మన ప్రజల వ్యక్తిగత సామర్థ్యం, బలహీనతలు అర్థం చేసుకుని దెబ్బ తీయడానికి ఏ శత్రు దేశమైనా ప్రయత్నించవచ్చు. దీనిని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఇది చేతకానితనం కాదు, కావాలనే విదేశీ కంపెనీలకు ఊడిగం చేసే పని. విదేశీ కంపెనీలలో పని చేస్తున్న ప్రముఖ ఇంజనీర్లు, వ్యూహకర్తలు, భారతీయులే. విదేశీ కంపెనీల మీద ఆధారపడే బదులు మన వాళ్ల శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకుని సొంతంగా మన కాళ్లపై మనమే అభివృద్ధి కావచ్చు. దీనికి బదులుగా మోడీలు, చంద్రబాబులు విదేశాల చుట్టూ తిరిగి అయినవారికి, కానివారికి ప్రణామాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి, చంద్రబాబు తనయుడు లోకేష్ బాబు ఒక రెండు ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తెమ్మని ప్రతిపక్షాలకు సవాలు విసిరాడు. తాము ఆ పని చేస్తున్నందుకు పొంగిపోతున్నాడు. మేక్ ఇన్ ఇండియా నినాదం ఇస్తూ ఈ మాట అనడానికి వారికి సిగ్గుగా అనిపించడంలేదు. వారు తీసుకొచ్చే విదేశీ కంపెనీలను నడిపేదంతా భారతీయులే. వారు తెచ్చే పెట్టుబడంతా భారతదేశం నుండి బయటకు పోయిన నల్లడబ్బే. మోడీ వాగ్దానం చేసినట్లు ఈ బ్లాక్‌మనీనంతా దేశానికి తెస్తే మనమే ఎన్నో కంపెనీలను పెట్టుకోవచ్చు. మన మానవ సంపదను మనం కాపాడుకుంటే ఎంతో సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. దానికి బదులుగా ప్రతిదానికి విదేశీ కంపెనీలపై ఆధారపడితే మన దేశమే డొల్లవుతుంది. ఫేస్‌బుక్ ఉదంతం దీనినే నిరూపిస్తుంది. ఇప్పటికైనా మోడీ, చంద్రబాబులు విదేశీగానం మాని, స్వదేశీ అభివృద్ధిపై దృష్టిపెట్టాలి. మన పౌరుల సమాచార భద్రతకు గ్యారంటీ కల్పించే చట్టం తేవాలి. లేకుంటే చరిత్ర వీరిని క్షమించదు.

(రచయిత సిపిఎం కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు)

కవిత

పత్రికలు

అనుక్షణం
న్యాయాన్ని ప్రతిధ్వనించే
ఘంటారావాలు
జ్ఞానాన్ని అందించే
అక్షర జ్యోతులు
ప్రజాస్వామ్యానికి పురుడు పోసే
మంత్రసానులు

సమసమాజ వెలుగుకై
సమాదయ్యే సత్యశోధకాలు
నిలువెత్తు అగ్నిధారలు
విశ్వమానవుల గీతికలు!

నిప్పులు చల్లారిపోవచ్చు
నీళ్ళింకిపోవచ్చు
వజ్రవైఢూర్యాలు ఊడిపోవచ్చు
అక్షరాలు అజేయం
పత్రికలు మహ అజేయం!!

పత్రికలు...
కష్టజీవుల గొంతుకలు
పోరాటాల బావుటాలు
అభాగ్యుల ఆత్మబంధువులు
బహుజనుల రక్తబంధువులు!!

అక్షరాలు...
శ్రమ దోపిడిని
సామాజిక అసమానతలను
నేలకూల్చే గునపాలు
ప్రజా హక్కులను ఎలుగెత్తి పాడే
ప్రజా డప్పులు ఆత్మగౌరవ పతాకాలు

సముద్రం అడుగులో దాగిన అవినీతికి
పొగ పెడతాయి
దురహంకారంతో అమాయక రాజ్యాలపై
మీసాలు దువ్వుతున్న సామ్రాజ్యవాదాన్ని
తగులబెడతాయి
అంతుచిక్కని నేరచరితుల అడుగుల్ని
అద్దంలో ఆవిష్కరిస్తాయి

పత్రికలు...
చీకట్లో లాంతరులై
సమాజాన్ని నడిపిస్తూ
సమానత్వానికి వారధులౌతాయి
సాధికారతను ప్రతిధ్వనిస్తూ
సమైక్యతా భావాలకు వేదికలౌతాయి
ప్రజావార్తలతో
ప్రజల ముంగిట రంగవల్లులౌతాయి!!

- వనపట్ల సుబ్బయ్య

జన వాక్యం

స్పీకర్ వాయిస్...




ప్రభుత్వాలకు తొత్తులుగా స్పీకర్ వ్యవస్థ వుంది. స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించిన దాఖలాలు చాలా తక్కువే అనుకోవాలి. అసలు స్పీకర్ వ్యవహారశైలికి కొన్ని నియమ నిబంధనలు, విధివిధానాలు ఉన్నాయి. దీనికి తోడు సభ్యుల ప్రవర్తనను నిర్దేశిస్తూ ప్రవర్తనా నియమావళి కూడా ఉంటుంది. వివిధ అంశాలకు సమయం కేటాయింపు కొరకు బిజినెస్ ఎడ్వైజరీ కౌన్సిల్ ఉంటుంది. కాని నేడు ఆ కౌన్సిల్ కూడా పెద్దగా పనిచేయడం లేదు. అందులో పూర్తిగా ప్రభుత్వంలోని మంత్రులదే పైచెయ్యి. వారు ఎలా అంటే అలానే సాగుతుంది. స్పీకర్, రాష్ట్రపతి, గవర్నర్ వంటి కీలక పదవులలో ఉన్నవారు కూడా దేశం గురించి ప్రజల ఆకాంక్షల గురించి పట్టించుకోకపోతే ఆ పదవులు ఎందుకు? ప్రస్తుతం జరుగుతుందదే. ఏది ఏమైనా రాజకీయ పదవులు వేరు. రాజ్యాంగ పదవులు వేరు అని ఆ స్థానాలలో ఉండే వారు అర్థం చేసుకొని మసలుకుంటే ప్రజలకు మేలు చేసిన వారౌతారు.

విజ్జు, ఈ మెయిల్ ద్వారా.

వ్యాసాలు, ఉత్తరాలు పంపాల్సిన చిరునామా
editpageps@gmail.com

'అవిశ్వాస' భారతంలో అభద్ర ఘట్టాలు

సమీక్ష



తెలకపల్లి రవి


ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం మోడీ ప్రభుత్వంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం ప్రహసనంగా మారింది. రోజూ సభ కొలువు తీరడం, నిముషాలలోనే వాయిదా వేయడం నిత్యకృత్యమైంది. అయితే అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చినా రాకపోయినా ప్రజలు అవిశ్వాసం ప్రకటించడం జరిగిపోయింది. ప్రత్యేక హోదా కోసం గురువారం కూడా రాష్ట్రంలో జాతీయ రహదారుల దిగ్బంధం జయప్రదంగా నడిచింది. కేంద్రం చేసిన అన్యాయం, అలక్ష్యం ప్రజలను ఆగ్రహావేదనలకు గురి చేస్తున్నది. హోదా నిరాకరించడమే గాక దానికి సరిపడా ప్యాకేజీ అన్న బిజెపి కేంద్రం పది వేల కోట్లకు పైచిలుకు మాత్రమే ఇచ్చినట్టు కేంద్రమే అధికారికంగా అంగీకరించింది (అందులో అధిక భాగం 2017 తర్వాత). విభజన చట్టం పదేళ్లలో ఈ రెండు రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి సాధించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పిందే తప్ప పదేళ్ల వ్యవధినివ్వలేదు. కనుక పదేళ్లలో చేయవలసినవి ముందే చేశామని చెప్పుకుంటూ బిజెపి అధ్యక్షుడు అమిత్ షా లేఖ రాయడం దారుణం. ఈ పూర్వ రంగంలో టిడిపి, బిజెపి తమతో వుంటే కప్పిపెడతామనీ కాదంటే విప్పిచెబుతామని విపరీత విన్యాసాలు చేస్తున్నాయి. మోడీ తమను అవమానించారని, బెదిరించారని 'ఆపరేషన్ గరుడ' నడిపిస్తున్నారని ఎన్నెన్నో కథనాలు వెలువడుతున్నాయి. ఈ దాగుడు మూతలాపి ఉభయులూ వాస్తవాలను ప్రజలతో పంచుకుంటే చాలా మంచిది. లేకపోతే ఇద్దరినీ అనుమానించాల్సిందే. వైసీపీ ఎంపి విజయసాయి రెడ్డిని పదేపదే అనుమతిస్తున్న ప్రధాని కార్యాలయం నేరాల అడ్డాగా మారిపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు సభా వేదికపైనే పలుసార్లు ఆరోపించినా కేంద్రం ఖండించడం లేదు. ఇంత పోరాటం మధ్యలో సాయిరెడ్డికి కూడా ఈ ప్రదక్షిణలు వివాదాస్పదమే. వీరిద్దరి మధ్యలోనూ జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ పేరేదైనా నిధులు వస్తే చాలన్నట్టు మాట్లాడి తర్వాత సర్దుకోవడానికి ప్రయత్నించారు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీతో ముచ్చట్లు జరిపిన మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి అధికారికంగా చర్చలకు వెళ్లడం గురించి ప్రతిపాదించి ప్రతికూలత వల్ల విరమించుకున్నారు. కేంద్రం కొన్ని ప్రతిపాదనలు పంపినట్టు అనుకూల మీడియా కథనాలు ఇస్తున్నది. కనుక అవిశ్వాసంపైన కూడా అవిశ్వాసం నెలకొన్న దశ.



ఇందిరాగాంధీ



విపి సింగ్



దేవగౌడ



నరేంద్ర మోడీ

భాగస్వాములు అన్నా డిఎంకె వంటి పార్టీల మద్దతుతో మోడీ 300 ఓట్ల వరకూ తెచ్చుకోవచ్చన్న అభిప్రాయం వున్నా గతానుభవాల నేపథ్యంలో వెనుకాడుతున్నారనేది స్పష్టం. గతంలో పలుసార్లు కొందరు తెలుగుదేశం సభ్యులే అవతలివారికి సాయం చేయడం కూడా సత్యం. ఇప్పుడు మోడీ హవా తగ్గుతున్నట్టు వచ్చిన వివిధ సర్వేలు, అభిప్రాయ సేకరణలు, అంతర్గత నిరసనల నేపథ్యంలో బిజెపి- ఆరెస్సెస్‌లు చిక్కులు కొనితెచ్చుకోవడానికి సిద్ధంగా లేవు.

అవన్నీ అలా వుంచితే బిజెపి కోణంలో అవిశ్వాస చర్చ చేపట్టక పోవడానికి చాలా కారణాలున్నాయి. చర్చ ఎపి హోదాతో మొదలైనా అది తన నిర్వాకాలపై సార్వత్రిక అభిశంసనకు దారి తీస్తుందన్న భయం సర్కారులో వుంది. బిజెపిలోనూ మోడీ పట్ల చాలా అసంతృప్తి, అవిశ్వాసం పేరుకుపోయినట్టు ఆ పార్టీ వారే చెబుతున్నారు. యశ్వంత్ సిన్హా నాయకత్వంలో ఇరవై మంది ఎంపిల వరకూ ఆ కోణంలో ఆలోచిస్తున్నారట. చర్చ లేకుండా సభ ముగించేస్తే ఏ సమస్యా వుండదన్న వ్యూహంలో బిజెపి వుంది.

గతంలో దేశ రాజకీయాలను మలుపులు తిప్పిన అవిశ్వాస తీర్మానాల చరిత్ర కూడా బిజెపి భయానికి కారణమవుతున్నది. ఇందిరాగాంధీకి తిరుగులేని ఆధిక్యత వున్నంత కాలం అవిశ్వాసాలు రాజకీయ విమర్శకు సాధనాలుగానే వుండేవి. ఆమె హయాంలో పెద్ద ప్రతిపక్షంగా వున్న సిపిఎం అత్యధిక సార్లు అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించింది. ఎమర్జన్సీ విధించి నిరంకుశ పాలన సాగించిన ఇందిరాగాంధీ 1977లో ఓటమి పాలైనాక వివిధ పక్షాలు కలసి ఏర్పర్చిన జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే బిజెపి (అప్పటికి జనతాలో కలిసిన జనసంఘం) నాయకులు ఆరెస్సెస్‌తో తమ అనుబంధాన్ని కాపాడుకోవడం కోసం దానికి వెన్నుపోటు పొడిచారు. ద్వంద్వ సభ్యత్వ సమస్య రగుల్కొగా ఆరెస్సెస్ తమ మాతృసంస్థగానే వుంటుందని భీష్మించారు జనసంఘం నాయకులు. ఆ సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ నేత సిఎం స్టీఫెన్ యథాలాపంగా ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసు పెను ప్రకంపనాలకు దారితీసింది. బయిట నుంచి ప్రభుత్వానికి మద్దతునిస్తున్న సిపిఎం బిజెపి ఆరెస్సెస్ గుప్పిట్లో చిక్కిన జనతా ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలని తీర్మానించింది. ఆ విషయం బయిటకు రాగానే ప్రధాని మొరార్జీ దేశాయి రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పించారు.


1989 ఎన్నికలలో విపి సింగ్ నాయకత్వం లోని జనతా దళ్ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అద్వానీ మతతత్వ రథయాత్రను అడ్డుకుని అరెస్టు చేసింది. బయిట నుంచి బిజెపి వామపక్షాలు ఇచ్చే మద్దతుపై ఆధారపడినా లౌకిక తత్వం కోసం ఆయన గట్టిగా నిలబడ్డారు. అద్వానీ అరెస్టు కాగానే విపి సింగ్‌కు మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు వాజ్‌పేయి రాష్ట్రపతికి లేఖ ఇచ్చారు. సభలో బల నిరూపణకు రాష్ట్రపతి ఆదేశించారు. కాంగ్రెస్ బిజెపితో కలసి వ్యతిరేకంగా ఓటేయడంతో విపి సింగ్ 142-346 ఓట్ల తేడాతో దిగిపోయారు. 64 మంది ఎంపిలతో జనతాదళ్ నుంచి బయిటకు వచ్చిన చంద్రశేఖర్‌ను 190 మంది సభ్యులున్న కాంగ్రెస్ బలపర్చి మూడు మాసాలు నడిపించింది. రాజీవ్ గాంధీ ఇంటి ముందు పోలీసులను పెట్టారనే ఆరోపణతో కూలదోసి మధ్యంతర ఎన్నికలు తెచ్చింది. రాజీవ్‌గాంధీ హత్య జరగడంతో మొదటి దశ తర్వాత ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ సానుభూతితో కాంగ్రెస్ గెలిచి... పివి నరసింహారావు మైనార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి లోపాయికారిగా బిజెపితో సర్దుబాటు చేసుకున్నారు. బాబ్రీ మసీదు విధ్వంసం తర్వాత బిజెపి ఆయనపై అవిశ్వాస తీర్మానం తీసుకురాగా తెలుగుదేశం సభ్యులు ఫిరాయించి ఆయనను బతికించారు. 1996లో కేవలం 160 స్థానాలు వున్న వాజ్‌పేయి బలం లేదని తెలిసీ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. 13 రోజుల తర్వాత ఓటింగులో బలం చూపించుకోలేక ఇంటి దారి పట్టారు, అప్పుడు కాంగ్రెస్ మద్దతుతో దేవగౌడ నాయకత్వంలో ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏడాదిలోనే కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు సీతారాం కేసరి కక్షగట్టి ఓడిస్తుంటే బిజెపి కూడా చేతులు కలిపింది. 1998లో ఎన్నికల తర్వాత కూడా బిజెపికి మెజార్టీ రాకున్నా తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ పదవి నుంచి ఫిరాయించి ఎన్‌డిఎ వైపు వాలిపోయారు. అలా ఏర్పడిన వాజ్‌పేయి ప్రభుత్వం 1999లో అంటే 13 నెలల్లో పడిపోక తప్పలేదు. ఎన్‌డిఎ నుంచి అన్నా డిఎంకె నిష్క్రమణ, అందుకు కారణమైంది. లోక్‌సభకు రాజీనామా చేయకుండా కొనసాగు తున్న అప్పటి ఒరిస్సా ముఖ్యమంత్రి గిరిధర్ గోమాంగో ఓటు చెల్లుతుందని స్పీకర్ ప్రకటించడంతో ప్రభుత్వం పతనమైంది. 2004లో వామపక్షాల మద్దతుతో వచ్చిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అణు ఒప్పందంపై మొండి పట్టు పట్టడంతో బయిట నుంచి బలపరుస్తున్న వామపక్షాలు గట్టిగా వ్యతిరేకించాయి. ఆ సమయంలో తెలుగుదేశంతో సహా వివిధ పార్టీలను చీల్చి తమతో చేర్చుకుని ఒప్పందాన్ని నెగ్గించుకున్నారు. 2009లో మళ్లీ అధికారంలోకి వచ్చినా వరుస కుంభకోణాలతో ప్రజల ఛీత్కరింపులకు గురై, మోడీకి అవకాశం లభించింది.

ఇటీవల యుపి, బీహార్ ఉప ఎన్నికల ఫలితాల తర్వాత లోక్‌సభలో బిజెపి సంఖ్యాబలం కనీస మెజార్టీకి పడిపోయింది. తెలుగు దేశం నిష్క్రమించింది. భాగస్వాములు అన్నా డిఎంకె వంటి పార్టీల మద్దతుతో మోడీ 300 ఓట్ల వరకూ తెచ్చుకోవచ్చన్న అభిప్రాయం వున్నా గతానుభవాల నేపథ్యంలో వెనుకాడుతున్నా రనేది స్పష్టం. గతంలో పలుసార్లు కొందరు తెలుగుదేశం సభ్యులే అవతలివారికి సాయం చేయడం కూడా సత్యం. ఇప్పుడు మోడీ హవా తగ్గుతున్నట్టు వచ్చిన వివిధ సర్వేలు, అభిప్రాయ సేకరణలు, అంతర్గత నిరసనల నేపథ్యంలో బిజెపి- ఆరెస్సెస్‌లు చిక్కులు కొనితెచ్చుకోవడానికి సిద్ధంగా లేవు. అభద్రత వెన్నాడుతున్నది. 'యుద్ధానికి సిద్ధం పోరాటానికి భయం' అన్న ఇంగ్లీషు సామెత చందంగా కేంద్రం వాయిదాలతో పుణ్య కాలం గడిపేస్తున్నది. సభలో అవిశ్వాసం రాకపోయినా ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆగ్రహానికి మాత్రం గురికాక తప్పదు.











బాబాయ్ హోటల్ !

బాబాయ్ హోటల్.. ఈ పేరు విజయవాడ వాసులకు మాత్రమే కాదు, ఖండాంతర ప్రజలకూ పరిచయమే. ఏడు దశాబ్దాలకుపైగా రుచికరమైన అల్పాహారాన్ని అందించడంలో 'బాబాయ్ హోటల్'కి నెయ్యితో పెట్టిన విద్య. ఈ హోటల్‌లో జాతీయ స్థాయి నాయకుల నుంచి సామాన్య ప్రజానీకం వరకు అల్పాహారాన్ని ఆరగించిన వారే.

అలా మొదలైన రుచి

'బాబాయ్ హోటల్'ని 1942లో గాంధీనగర్‌లోని నాగేశ్వరరావు పంతులు రోడ్డులో ఒక చిన్నగుడిసెలో పాతూరి సాంబమూర్తి అనే ఆయన ప్రారంభించారు. ఈ హోటల్‌కు వచ్చే వారంతా ఆయన్ని 'బాబాయ్' అంటూ ఆప్యాయంగా పిలిచేవారు. అనతి కాలంలోనే ఈ హోటల్‌కు 'బాబాయ్ హోటల్' అని పేరు వచ్చింది. ఆనాటి నుంచి నేటి వరకు 'బాబాయ్ హోటల్'గానే పిలుస్తున్నారు. సాధారణంగా నగరాల్లో హోటల్స్ అంటే ఒక్కో వీధిలో నాలుగైదు ఉంటాయి. అవి కొంతకాలం మాత్రమే ఉనికిలో ఉంటాయి. కొత్త హోటల్స్ ఏర్పాటైతే పాత వాటిని మరచిపోతారు. కానీ 75 ఏళ్లుగా 'బాబాయ్ హోటల్' అల్పాహార ప్రియుల మన్ననలు పొందుతుండడం చెప్పుకోదగ్గ విశేషం. ఇంటి తరహా టిఫిన్, నాణ్యత పాటించడమే దీనికి కారణం.

కళాకారులకు నెలవు

ఒకప్పుడు ఈ హోటల్ ఎంతోమంది కళాకారులు, రాజకీయవేత్తలకు చర్చా వేదికగా ఉండేది. సినీ కళాకారులు, రాజకీయ నాయకులు ఎందరో ఈ హోటల్‌లో అల్పాహారాన్ని ఆరగించేవారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, చంద్రమోహన్, వేటూరి సుందరరామ్మూర్తి, దర్శకులు జంధ్యాల, కృష్ణ దంపతులు, బాలకృష్ణ, కళాతపస్వి కె.విశ్వనాథ్, దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, దాసరి నారాయణరావు, ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, మోహన్‌బాబు, కృష్ణంరాజు, జయసుధ, ఎ.ఆర్.రెహమాన్ ఇలా చెప్పుకుంటూపోతే ఎందరో తారలు, సాంకేతిక నిపుణులు 'బాబాయ్ హోటల్' ఇడ్లీలంటే మహాఇష్టంతో తినేవారు. రుచిలోనూ, శుచిలోనూ ఎక్కడా బాబాయ్ రాజీపడేవారు కాదట!



రుచి తెలిసిన వారెందరో!

'బాబాయ్ హోటల్'లోని ఇడ్లీ రుచిని స్వయంగా చవిచూసిన వారెందరో. అందుకే, 1977లో అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి చేతుల మీదుగా బాబాయ్ సాంబమూర్తి ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. 1988లో విజయవాడలో మహానాడు జరిగింది. ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు 'బాబాయ్ హోటల్' నుంచి ప్రత్యేకంగా తెప్పించిన అల్పాహారాన్ని ఎ.బి.వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, దేవీలాల్, రామకృష్ణ హెగ్డే, అజిత్‌సింగ్, రాంజెఠ్మలానీలాంటి రాజకీయ ప్రముఖులకు ఆయనే స్వయంగా వడ్డించి, వాళ్ల చేత ప్రశంసలు అందుకున్నారు.

అంతేకాకుండా 'బాబాయ్ హోటల్' పేరుతో సినిమా టైటిల్స్ పెట్టినా, పాటల పద అల్లికల్ని అమర్చినా దాని వెనుక 'బాబాయ్ హోటల్' పదార్థాల కమ్మదనం, ఆస్వాదన తాలుకూ అనుభూతి ఉందన్నమాటే! 'ఆహా ఏమి రుచి... తినరా మైమరచి' అంటూ ఉదయమైతే చాలు ఈ హోటల్‌లో టిఫిన్ చేసేందుకు జనం క్యూ కడతారు. తొమ్మిది గంటలలోపు సీటు దొరకడం కష్టమే. సాయంత్రం ఆరు తర్వాతా ఇదే పరిస్థితి.

> **'ఆహా**
> **'ఇడ్లీ' రుచి.. తినరా మైమరచి..'**
> **ఇది సినిమా పాటకు పేరడీలా ఉన్నా అచ్చంగా ఇది విజయవాడ 'బాబాయ్ హోటల్' ఇడ్లీ రుచి. సగటు మనిషి నుంచి దేశ ప్రథమపౌరుడి దాకా 'బాబాయ్ హోటల్' ఇడ్లీ రుచి చూసినవారే. లేత తమలపాకుల్లాంటి ఇడ్లీ. దానిమీద శనగపప్పు చట్నీ.. ఆపై కమ్మటి నెయ్యి.. ఓ పక్కన నేనూ ఉన్నానంటూ అల్లం చట్నీ.. కారప్పొడి.. నోరూరిస్తుంటాయి. ఈ మధ్యకాలంలో విజయవాడ వచ్చిన అపర కుబేరుడైన ముఖేష్ అంబానీ సైతం బాబాయ్ ఇడ్లీ రుచికి ఫిదా అయ్యారట! అంతటి కమ్మని ఖ్యాతిగన్న మన 'బాబాయ్ హోటల్' వెనుకగల రుచికరమైన కథేంటో తెలుసుకుందాం పదండి!**

తరాలు మారినా మారని రుచి

'బాబాయ్ హోటల్' మెనూ వింటుంటేనే అల్పాహార ప్రియులకు నోరూరుతుంది. ప్రారంభం నాటి మెనూనే నేటికీ కొనసాగిస్తున్నారు. హోటల్ పేరు వినగానే ముందుగా గుర్తుకొచ్చేది పొగలు కక్కుతూ.. నోట్లో వేయగానే జర్రున, వెచ్చగా కడుపులోకి జారిపోయేంత మెత్తని ఇడ్లీలు. నెయ్యి, వెన్న, కారప్పొడి.. ఈ మూడింటి కాంబినేషన్‌లో అదిరిపోతాయి ఇడ్లీలు. ఈ ఇడ్లీ అంటే ఎన్టీఆర్‌కు ఎంతో ఇష్టమని చెప్పుకుంటారు. అలాగే ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర వేసిన పెసరట్టు ఎంత కమ్మగా ఉంటుందో చెప్పలేం.

ఇంకా ఉప్మా, పెసర, మినపట్టు, ఉప్మా మినప, మసాల దోశ, కారప్పొడి దోశ, గోధుమరవ్వ ఉప్మా వంటి అల్పాహారం అందుబాటులో ఉంటాయి. ఇటీవల కట్టె పొంగల్ స్పెషల్ అదనంగా మెనూలో చేర్చారు. వీటిలో ఏ వెరైటీ అయినా లొట్టలేసుకుంటూ కస్టమర్ తినాల్సిందే.

అతిథులకు స్వాగతాంజలి

ఇప్పటికీ ఎవరైనా ప్రముఖులు నగరానికి వచ్చినప్పుడు 'బాబాయ్ హోటల్ ఎక్కడా?' అని అడిగి మరీ తెలుసుకుని వస్తుంటారు. పెద్దపెద్ద స్టార్‌హోటళ్ళలో బస చేసినా.. కనీసం పార్శిల్ తెప్పించుకునైనా ఆ రుచిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటికీ అక్కడి కుర్చీలను ఒక్కసారి మనం తడిమి చూస్తే రాజకీయ నాయకులు, కళాకారులు మనల్ని ఆప్యాయంగా పలకరిస్తున్నట్లుగా అనుభూతి కలుగుతుంది.

నాటి వారసత్వం

బాబాయ్ 1985లో మరణించారు. ఆయనకు పిల్లలు లేరు. దీంతో ఆయన బావమరిది కామేశ్వరరావు హోటల్ బాధ్యతలను స్వీకరించారు. ఎక్కడా నాణ్యతలో రాజీపడకుండా బాబాయ్ పేరుకు మచ్చ రాకుండా చూస్తూ 2000లో చనిపోయారు. ఆ తర్వాత ఆయన కుమారులు వలివేటి నరసింహారావు (చంటి), నారాయణ శాస్త్రి (బుజ్జి) హోటల్ నిర్వహణను చేపట్టారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకూ, సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 10.30 వరకూ హోటల్ తీసి ఉంటుంది. బాబాయ్ ఉన్నప్పుడు హోటల్ నిర్వహణ ఏవిధంగా ఉందో ఇప్పటికీ అలాగే నడుపుతున్నారు. ధరల పట్టికలో మార్పు ఉండవచ్చుగానీ వంటకాల రుచిలో ఏమాత్రం మార్పు రాలేదు.

- స్వర్ణలత నూకరాజు,
ఫొటోలు: టి.వి. రమణ.



చాలా సంతోషంగా ఉంది

ఈ హోటల్‌ను నడిపేవారిలో మాది మూడోతరం. మాకు ఏమాత్రం ఆదరణ తగ్గలేదనటానికి ఈ మధ్య ముఖేష్ అంబానీ వచ్చినప్పుడు ఆయనకు అతిథ్యంగా మా హోటల్ నుంచే టిఫిన్ పార్శిల్ వెళ్లింది. ఇలాంటివి మాకెంతో సంతోషాన్ని కలిగిస్తాయి.

- నరసింహారావు(చంటి),
నిర్వాహకులు



అదే రుచి

పదేళ్ల క్రితం కెనడా నుంచి ఇక్కడికి వచ్చినప్పుడు ఇదే హోటల్‌లో టిఫిన్ చేశా. మళ్లీ విజయవాడకు ఇప్పుడే రావడం. విజయవాడ అంటే నాకు ముందుగా గుర్తొచ్చేది 'బాబాయ్ హోటలే!' అప్పటికి, ఇప్పటికీ రుచిలో తేడా ఏమీ లేదు.

- కె.విజయ్ శాస్త్రి, కెనడా



నేతి ఇడ్లీ చాలా ఇష్టం

'బాబాయ్ హోటల్'లో నేతి ఇడ్లీ అంటే చాలా ఇష్టం. నేను చిన్నప్పటి నుంచి ఇక్కడే టిఫిన్ చేస్తున్నా. వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, ఆర్డర్ ఇచ్చిన వెంటనే సర్వ్ చేస్తుంటారు.

- శ్రీను, విజయవాడ.

పుచ్చకాయ విత్తనాలను పారేయొద్దు!

వేసవిలో పుచ్చకాయను తింటే ఎన్ని రకాల ప్రయోజనాలున్నాయో వేరేగా చెప్పాల్సిన పనిలేదు. శరీరానికి అవసరమైన ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్ అందుతాయి. అయితే కేవలం పుచ్చకాయ మాత్రమే కాదు, అందులో ఉండే గింజలూ ఉపయోగమే. అందుకే వాటి విత్తనాలను పారేయొద్దు.

➤ పుచ్చకాయ విత్తనాల్లో అనేకరకాల ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్స్, మినరల్స్ ఉంటాయి. విటమిన్ బి, థయామిన్, నియాసిన్, ఫోలేట్, పొటాషియం, ఐరన్, జింక్, పాస్ఫరస్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి. వీటివల్ల శక్తి శరీరానికి లభిస్తుంది. కేవలం 100 గ్రాముల పుచ్చకాయ విత్తనాలను తీసుకుంటే వాటిలో 600 క్యాలరీల శక్తి ఉంటుంది.



➤ పుచ్చకాయ విత్తనాలను పుచ్చకాయల్లాగే నేరుగా తినవచ్చు. కానీ వాటి రుచి చాలామందికి నచ్చదు. అయితే అలా తినలేకపోతే వాటిని ఎండబెట్టి, పొడి చేసుకుని నీటిలో కలుపుకుని తాగవచ్చు. లేదంటే విత్తనాలను నీటిలో బాగా మరిగించి, ఆ నీటిని తాగాలి. అప్పుడు అనేక ఫలితాలు కలుగుతాయి.

➤ పుచ్చకాయ విత్తనాల్లో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది జీర్ణ సంబంధ సమస్యలను తొలగిస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే క్రిములు నాశనమవుతాయి.

➤లివర్ వ్యాధులు, వాపులతో బాధపడే వారికి పుచ్చకాయ విత్తనాలు చక్కని ఔషధంగా పనిచేస్తాయి.

➤పుచ్చకాయ విత్తనాల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగానే ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, పలు రకాల ఇన్ఫెక్షన్లను నయం చేస్తాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటాయి.



➤ వీటిని తింటే బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగుపడుతుంది. గుండె సంబంధ సమస్యలు తగ్గి, ఆరోగ్యం మెరుగవుతుంది.

➤ యాంటీ ఏజింగ్ లక్షణాలు పుచ్చకాయ విత్తనాల్లో ఉన్నాయి. వీటిని తింటే వయస్సు మీద పడడం కారణంగా చర్మంపై వచ్చే ముడతలు పోతాయి.

➤ మధుమేహులకు పుచ్చకాయ విత్తనాలు మేలు చేస్తాయి. ఇవి వారి రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. దీంతో మధుమేహం నియంత్రణలో ఉంటుంది.

➤ జ్వరం వంటివి వచ్చినప్పుడు పుచ్చకాయ విత్తనాలను మరిగించి చేసిన నీటిని తాగిస్తే త్వరగా కోలుకుంటారు.

➤ పుచ్చకాయ విత్తనాల్లో జ్ఞాపకశక్తి పెంచే ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఈ విత్తనాలను నీటిలో మరిగించి, తయారుచేసిన మిశ్రమాన్ని తాగితే మెమొరీ పవర్ పెరుగుతుంది.

➤ శరీరంలో నీరు అధికంగా చేరిన వారు పుచ్చకాయ విత్తనాలతో తయారైన నీటిని తాగాలి. దీంతో ఆ సమస్య నుంచి బయటపడవచ్చు.

★

తిన్న వెంటనే చల్లనినీరు తాగొద్దు



ఈ సీజన్లో చల్లనినీరు తాగడానికే అంతా ఇష్టపడుతుంటారు. ఎందుకంటే మండే ఎండల్లో చల్లనినీరు గొంతు దిగుతుంటే వచ్చే హాయే వేరు. అయితే రోజులో ఎప్పుడైనా చల్లని నీరు తాగవచ్చు. కానీ భోజనం చేశాక మాత్రం చల్లని నీటిని తాగొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

✧ జీర్ణాశయంలో ఎప్పుడూ శరీర ఉష్ణోగ్రత కంటే కాస్త ఎక్కువగా వేడి ఉంటుంది. అలా ఉండాలి కూడా. ఎందుకంటే అలా వేడి ఉండడం వల్లే తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ సులభంగా జరగాలంటే జీర్ణాశయంలో కచ్చితంగా కనీస ఉష్ణోగ్రత ఉండాలి.

✧ అయితే భోజనం చేయగానే చల్లని నీటిని తాగడం వలన జీర్ణాశయం లోపలున్న ఉష్ణోగ్రత తగ్గిపోతుంది. దీంతో తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు చాలా సమయం పడుతుంది. మళ్లీ జీర్ణాశయంలో ఉష్ణోగ్రత పెరిగే వరకూ పేగులు, కణాలు, నాడులు అన్నీ మందకొడిగా ఉండిపోతాయి. అవి మామూలు స్థితికి రావడానికి కనీసం 20 నిమిషాలు పడుతుంది. దీంతో జీర్ణక్రియ ఆగిపోతుంది. ఫలితంగా జీర్ణాశయం, పేగుల్లో గ్యాస్ ఏర్పడుతుంది. విష పదార్థాలు తయారవుతాయి.

✧ భోజనం చేసిన వెంటనే చల్లనినీటిని ఎప్పుడూ తాగరాదు. తప్పనిసరైతే గది ఉష్ణోగ్రతకు సమానంగా ఉండే నీటిని తాగాలి. గోరువెచ్చని నీటిని తాగినా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనివల్ల శరీరంలో అధికంగా ఉన్న కొవ్వు కూడా కరిగి, బరువు తగ్గుతారు.

✧ తాగేముందు నీటిని బాగా మరిగించి, ఆ తరువాత వడబోసి దానిని చల్లార్చాలి. అవి గోరువెచ్చని స్థితికి వచ్చిన తరువాత మాత్రమే తాగాలి.

★

జీవన సౌరభం

ఎవరికైనా రోజుకి 24 గంటలే
గెలిచేవాడు
ఆ 24 గంటలు కష్టపడతాడు..
ఓడేవాడు ఆ 24 గంటలు
కష్టపడాలా అని ఆలోచిస్తుంటాడు



జీవన చిత్రం

ఫోటో : టి.వి. రమణ

గమనిక

ఈనెల 23వ తేదీన ఈ పేజీలో ప్రచురించిన 'ఆమెకు పుస్తకాలే ఆస్తిపాస్తులు' కథనంలో– రాజకీయ శిక్షణ తరగతుల ఫొటో పొరపాటున వచ్చింది. అందులో లీలమ్మ లేరు. కథనంలో ఒకచోట నిర్మల డాక్టర్ ఎన్ భాస్కరరావు గారి అమ్మాయి అని వచ్చింది. ఆమె ఎన్‌వి భాస్కరరావు గారి అమ్మాయి. పొరపాటుకు చింతిస్తున్నాం

- ఎడిటర్

మీ కోసం

తెల్లని లెదర్ బ్యాగుమీద ఇంకు మరకలు పడితే, ఆ మరక మీద కొద్దిగా టూత్‌పేస్ట్ రుద్ది, తుడవాలి.



ఫ్లిప్‌కార్ట్‌కు నష్టాలు రెండింతలు

న్యూఢిల్లీ : ఆన్‌లైన్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ భారీ నష్టాలు చవి చూసింది. 2017 మార్చి నాటికి రూ.24వేల కోట్ల నష్టాలు నమోదైనట్లు సింగపూర్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. 2016 మార్చితో ముగిసిన ఏడాదిలో రూ.10వేల కోట్ల నష్టాలు చవి చూసింది. ఫ్లిప్‌కార్ట్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్ బ్యాంకు 2.5బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టడం ద్వారా 20శాతం వాటాను కేటాయించింది. ఇ-కామర్స్ రంగంలో నెలకొన్న భారీ పోటీ వల్ల ఫ్లిప్‌కార్ట్ నష్టాల నుంచి బయటపడలేకపోతోంది.



పసిడి పరుగు...

అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న వాణిజ్య యుద్ధం వల్ల బంగారం ధరలు నెల గరిష్టానికి చేరాయి. శనివారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.85 పెరిగి వరుసగా రూ.31,835, 31,685గా పలికింది. కిలో వెండిపై రూ.50 పెరిగి రూ.39,600కు చేరింది.



పిఎన్‌బి సాయం..

పిఎన్‌బి హైదరాబాద్ సర్కిల్ సిఎస్‌ఆర్‌లో భాగంగా తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో మహిళలు, పిల్లల కోసం పని చేస్తున్న శ్రీ పద్మావతి ఎడ్యూకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (స్ప్రెడ్స్)కు నీటి శుద్ధి యంత్రాలను అందించింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్కిల్ హెడ్ డిఎన్ అంబేద్కర్, ఉన్నతాధికారులు వి నీలిమా, ఆర్ సాయి శ్రీనివాస్, స్ప్రెడ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వాటిపై దిగుమతి సుంకం తగ్గింపు



న్యూఢిల్లీ : దేశంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించడానికి వీలుగా భారత్‌కు దిగుమతయ్యే అయ్యే టెలివిజన్ ప్యానెల్స్‌పై సుంకాన్ని తగ్గిస్తున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్(సిబిఇసి) ప్రకటించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను శనివారం జారీ చేసింది. ఎల్‌ఇడి, ఎల్‌సిడి టీవీల్లో ఉపయోగించే ప్యానెల్స్‌పై దిగుమతి సుంకాన్ని 5శాతానికి పరిమితం చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2018-19 బడ్జెట్‌లో టివి ప్యానెల్స్‌పై విధిస్తున్న దిగుమతి సుంకాన్ని రెట్టింపు చేసింది. గతంలో 7.5శాతంగా ఉన్న కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం 15శాతానికి చేర్చింది. ప్రస్తుతం ఇది 5 శాతానికి తగ్గింది.

మార్కెట్లోకి గెలాక్సీ జె7 ప్రైమ్ 2

న్యూఢిల్లీ : సామ్‌సంగ్ భారత మార్కెట్లోకి గెలాక్సీ జె7 ప్రైమ్ 2 స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. గతేడాది ఆవిష్కరించిన గెలాక్సీ జె7 ప్రైమ్ విజయవంతం కావడంతో ఈ సీరిస్‌లోనే దీన్ని ఆవిష్కరించింది. దీని ధర 13,990గా నిర్ణయించింది. ఆక్టా-కోర్ ప్రాసెసర్‌ను, 13 ఎంపి ఫ్రంట్ కెమెరా, 5.5 అంగుళాల ఫుల్ హెచ్‌డి టిఇటి డిస్‌ప్లే, కార్నింగ్ గొరిల్లా గ్లాస్, మెటల్ యూనిబాడీ డిజైన్ 1.6గిగాహెడ్జ్ ఆక్టా-కోర్ ఎక్సీనోస్ 7 సిరీస్ ప్రాసెసర్ దీని ప్రత్యేకతలుగా ఉన్నాయి. అదే విధంగా 3జిబి ర్యామ్, 32జిబి ఇంటర్నల్ స్టోరేజ్, 128 జిబి వరకు విస్తరణ మెమరీ, 3300 ఎంఎహెచ్ బ్యాటరీ, ఫింగర్‌ప్రింట్ సెన్సార్ తదితర ఫీచర్లు కలిగి ఉంది.

ఫేస్‌బుక్‌కు దిగ్గజాల షాక్

- ఖాతాలను తొలగిస్తున్న కంపెనీలు
- భారీగా మార్కెట్ విలువ పతనం



న్యూయార్క్ : కోట్లాది మంది ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసిన ప్రముఖ సోషల్ మీడియా వేదిక ఫేస్‌బుక్‌కు ఇతర దిగ్గజ కంపెనీలు కాకపుట్టిస్తున్నాయి. ఈ వ్యవహారంపై అసంతృప్తిగా ఉన్న ఖాతాదారులు ఫేస్‌బుక్ ఖాతాలను తొలగించాలని పిలుపునిస్తున్నారు. అదే విధంగా పలు కార్పొరేట్ కంపెనీలు ఎఫ్‌బి ఖాతాలను డిలీట్ చేస్తున్నాయి. తాజాగా మొజిల్లా, టెస్లా, స్పేస్‌ఎక్స్ ఎఫ్‌బికి గుడ్‌బై చెప్పాయి. ముఖ్యంగా లక్షలాది ఫాలోవర్లు ఉన్న టెస్లా, స్పేస్‌ఎక్స్ కంపెనీల ఫేస్‌బుక్ అకౌంట్లను తొలగించినట్టు ఎలన్ మస్క్ ప్రకటించడం కలకలం రేపింది. ఫేస్‌బుక్ అనేది ఒకటుందనేది తనకు తెలియదంటూ వ్యంగ్యస్త్రాలు సంధించారు. తాను గానీ, తన కంపెనీలుగానీ ఫేక్ ఎండార్స్‌లు చేయవన్నారు. సోషల్ మీడియా వేదికల్లో ఇన్‌స్ట్రాగ్రామ్ పర్వాలేదన్నారు. ఇక ప్రముఖ సెర్చ్ ఇంజిన్ మొజిల్లా ఫైర్‌ఫాక్స్ కూడా తాము ఫేస్‌బుక్ నుంచి తాత్కాలికంగా వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. అయితే మొజిల్లా తన ఖాతాను తొలగించనప్పటికీ, ఇకపై ఈ ఖాతా నుంచి ఎలాంటి పోస్టులు చేయబోమని వెల్లడించింది. ఇప్పటికే వాట్సాప్ సహ వ్యవస్థాపకుడు బ్రెయిన్ ఆక్టన్ కూడా 'ఇది ఫేస్‌బుక్‌ను డిలీట్ చేయాల్సిన సమయమని అన్నారు. 2016లో అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ కోసం పనిచేసిన కేంబ్రిడ్జ్ అనలిటికాకు 5కోట్ల మంది ఫేస్‌బుక్ ఖాతాదారుల వ్యక్తిగత సమాచారాన్ని ఓ యాప్ ద్వారా సేకరించారు. దీన్ని ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు జూకర్‌బర్గ్ కూడా అంగీకరించారు. తప్పు చేసినట్టు ఒప్పుకున్నారు. మీ డేటాను రక్షించే బాధ్యత తమదని, ఒకవేళ తాము అలా చేయలేకపోతే, మీకు సేవ చేసే అర్హత కలిగి ఉండమని తెలిపారు. ఇప్పుడు జరిగింది మరోసారి జరగదని హామీ ఇచ్చారు. ఆయన విశ్వాసం కోల్పోయిన ఖాతాదారులు ఎఫ్‌బిని వీడుతున్నారు.

వారంలో 75 బిలియన్ డాలర్లు ఫట్

ఫేస్‌బుక్ లీక్ వ్యవహారం ఆ కంపెనీ మార్కెట్ విలువను అమాంతం కోల్పోయేలా చేసింది. దీంతో వారం వ్యవధిలోనే ఫేస్‌బుక్ స్టాక్స్ 14 శాతం దిగజారి 160 డాలర్లకు పడిపోయింది. దీంతో ఒక్క వారంలోనే ఫేస్‌బుక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా 75 బిలియన్ డాలర్ల మేర దిగజారింది. జుకర్‌బర్గ్ రెండు నెలల్లో 10.3 బిలియన్ డాలర్లు నష్టపోయారని మరో రిపోర్టు పేర్కొంది. దీంతో బ్లూమ్‌బర్గ్ బిలీనియర్స్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో జుకర్‌బర్గ్ 3 స్థానాలు కిందకి పడిపోయి, 7వ స్థానంలోకి వచ్చేశారు.

పిఎన్‌బి 'పరివర్తన' బాట



హైదరాబాద్ : నీరవ్ మోడీ మోసంతో భారీగా దెబ్బతిన్న పంజాబ్ నేషనల్ బ్యాంకు పునర్వైభవం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుంది. మున్ముందు కుంభకోణాలు జరుగకుండా నిరోధించేందుకు మిషన్ పరివర్తన్ పేరుతో పది అంచెల వ్యూహానికి శ్రీకారం చుట్టింది. లాభాలను గరిష్ఠ స్థాయికి తీసుకెళ్లడం, ఆస్తుల నాణ్యతను, రుణాల వసూళ్లను, ఉత్పాదకతను పెంపొందించుకోవాలని నిర్దేశించుకున్నట్లు పిఎన్‌బి సిఇఒ సునీల్ మెహతా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రిటైల్ వ్యాపారాన్ని పెంపొందించుకునేందుకు కొత్త పద్ధతులను పాటించడం, తప్పులను, ఫిర్యాదులను తగ్గించుకుని సరికొత్త నిఘా పద్ధతులను అవలంబించనున్నట్లు తెలిపారు. తాము ఏమీ పొరపాటు చేయలేదని, నిన్న జరిగినవి నేడు పునరావృతం కావని అభిప్రాయపడ్డారు.

అప్రమత్తత అవసరం

- ఒడి దుడుకులే..!
- పొంచి ఉన్న ప్రతికూలతలు

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

దేశీయ, అంతర్జాతీయ పరిణామాల మధ్య గత రెండు నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఉప ఎన్నికల్లో బిజెపికి తీవ్ర పరాభావం ఎదురుకావడంతో పాటు కేంద్రంలో ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాసం ఎత్తుగడలు కొనసాగడంతో ప్రతికూలత కొనసాగుతుంది. అదే విధంగా పంజాబ్ నేషనల్ బ్యాంకుకు నీరవ్ మోడీ వేల కోట్లలో మోసం చేయడం బ్యాంకింగ్‌తో పాటు ఇతర సూచీలను భారీ నష్టాలకు గురి చేసింది. వచ్చే వారం కూడా వీటితో పాటు ఇతర పరిణామాలు మార్కెట్ల దిశ, దశను ప్రభావితం చేయనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మార్చి 26తో ప్రారంభమయ్యే వారంలో మదుపర్లు అప్రమత్తంగా ఉండాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. వివిధ ప్రతికూల అంశాలు పొంచి ఉన్నందున మార్కెట్లు ఒడిదుడుకులకు గురైయ్యే అవకాశం ఉందంటున్నారు.

వాణిజ్య యుద్ధం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపు అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ పరిణామం వల్ల ఇప్పటికే ప్రపంచ మార్కెట్లతో పాటు భారత సూచీలు నష్టాలను ఎదుర్కొన్నాయి. 1930 సంక్షోభం కాలంలో అంటే దాదాపుగా 80 సంవత్సరాల క్రితం చోటు చేసుకున్న వాణిజ్య యుద్ధం మళ్లీ మొదలయ్యిందని నిపుణులు పేర్కొంటున్నారు. ట్రంపు విదేశీ దిగుమతులపై భారీగా సుంకాలను విధించాలని నిర్ణయించడం, ముఖ్యంగా చైనా ఉత్పత్తులపై ఆంక్షలు పెట్టినంత పని చేయడంతో ట్రేడ్ వార్‌కు ఆజ్యం పోసినట్లయ్యింది. ఈ పరిణామం వచ్చే వారం మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని బ్రోకర్లు పేర్కొంటున్నారు.

చమురు ధరలు..

అంతర్జాతీయ మార్కెట్‌లో వరుసగా పెరుగుతున్న చమురు ధరలు కూడా దేశీయ మార్కెట్లపై ప్రభావాన్ని చూపనున్నాయి. 2016-17లో దాదాపుగా 86 బిలియన్ డాలర్ల విలువ చేసే చమురు దిగుమతి జరిగింది. ఆ ఏడాది బ్యారెల్ చమురు ధర 55 డాలర్లుగా ఉంది. ఈ ఏడాది 60 బిలియన్ డాలర్లకు అటు, ఇటుగా పలికితే పెద్ద ఇబ్బందులు ఉండకపోవచ్చు. కాని ప్రస్తుతం 65 డాలర్ల సమీపంలో చోటు చేసుకుంటున్న చమురు ధరలు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపనున్నాయి.

ఆర్థిక ఫలితాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి మార్చితో ముగిసిన తుది త్రైమాసికానికి గాను కార్పొరేట్ కంపెనీలు తమ ఆర్థిక ఫలితాలను ఏప్రిల్ మొదటి వారం నుంచి వెల్లడించనున్నాయి. ఆయా కంపెనీల ఫలితాలపై ముందస్తు అంచనాలు మార్కెట్లపై ప్రభావాన్ని చూపనున్నాయి. జిఎస్‌టి అమలులో చాలా వరకు స్పష్టత రావడంతో కంపెనీల ఆర్థిక ఫలితాలు బాగుండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

రాజకీయ అనిశ్చితి..

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై తెలుగు దేశం పార్టీ అవిశ్వాస తీర్మాణానికి చేస్తున్న ప్రయత్నం మార్కెట్లపై ప్రతికూల వాతావరణాన్ని పెంచుతున్నాయి. ఈ అవిశ్వాస తీర్మాణానికి పలు రాష్ట్రాలు మద్దతు ఇవ్వడానికి ముందుకు రావడంతో బిజెపి సర్కార్ ఆందోళనకు గురైతున్న విషయం తెలిసిందే. రానున్న కొద్ది నెలల్లో ఎన్నికల సన్నద్ధం మొదలు కావడంతో చోటు చేసుకోబోయే రాజకీయ సమీకరణాల అంచనాలను మదుపర్లు కీలకంగా తీసుకోనున్నారు.

ఫెడ్ ఎఫెక్ట్..

అమెరికా ఫెడరల్ రిజర్వు ప్రస్తుత ఏడాదిలో మూడు సార్లు వడ్డీ రేట్లు పెంచనున్నట్లు సంకేతాలు ఇచ్చింది. ఈ ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్‌ఐఐలు తరలిపోవడానికి కారణమవుతుంది. ఈ అంశం భారత మార్కెట్లపై తీవ్ర ప్రతికూలతను పెంచనుంది.

S.S.C. MODEL PAPER

SOCIAL PAPER-II

ప్రాక్టీస్ బిట్ పేపర్లు

PART - B(1)

Time : 30mts. Max. Marks : 10

Instructions:1. Write the CAPITAL LETTERS showing the correct answer for the following questions in the brackets provided against each question.
2. Each question carries 1/2 marks.
3. Answer all the questions.
4. Answers are to be written in the question paper only.
5. Marks will not be awarded in case of any over writing and rewriting or erased answers.

Section - IV 20x1/2=10M

Instructions:
1. Answer all questions.
2. Each question carries 1/2 mark.

14. Why 20th century is an 'age of extremes' ( )
i) a period of extremes great expectations.
ii) a period of great monarchies
iii) a period of great dangerous developments.
A) i only B) ii only
C) i and iii D) iii only

15. the organ of UNO that leads with education and cultural activities ( )
A) UNESCO B) WHO
C) UNICEF D) ILO

16. Germany waged a genocidal war , which resulted mass murder of civilians belongs to a group of ( )
1) gypsies 2) polish civilians
3)jews 4) disabled.
A) 1,2 B) 3,4
C) 1,3,4 D) All the above.

16. "Auschwitze" means ( )
1) Concentration camp
2) Mass killing centre
3) Technical knowledge hub
4) Public distribution system
A) 1,2 B) 1,3 C) 2,3 D) 3,4

17. Identify the wrong statement. ( )
A) Agent orange is a plant killer.
B) It was sprayed by US forces from cargo planes.
C) It contained nitrogen peroxide and dioxin.
D) Napalam is a deadly bomb which caused intense damage to humans.

18. Arrange the following in chronological order ( )
1) Versailles treaty
2) Indian government act
3) Salt satyagraha
4) End of 1st World War
A) 1,2,3,4 B) 2,3,4,1 C) 4,1,3,2 D) 4,3,2,1

19) Find the wrong statement: ( )
1) The princess were given privy purses after accession of princely states.
2) Azad Hind Fouz was formed with German Soldiers.
3) Muslim league was started in 1906.
A) 1 only B) 2 and 3 C) 2 only D) 1 and 2

20. There is a dual polity but has no dual judiciary ( )
A) India B) USA C) Nepal D) Japan

21. The people of Madras Presidency speak ( )
i) Tamil ii) Telugu
iii) Malayalam iv) Kannada
v) gondi vi) oriya
A) i & ii B) ii & iii
C) iii & iv D) all

22. Farmers of UP and Haryana agitated under the leadership of ( )
A) VP singh B) Mahendra singh
C) Jyothi basu D) Advani

23. Find the correct statement ( )
1. The makers of constitution represented only certain regions of the country.
2. Supreme court of india has said that basic features of constitution can not be amended.
A) 1 only B) 2 only
C) both are correct D) both are incorrect.

24. Find the odd one ( )
A) Secularism B) Socialism
C) Democracy D) Preamble

25. When emergency imposed ( )
A) Priority had given to eradication of poverty
B) All political arties worked actively.
C) Restrictions were put on fundamental rights.
D) Development was be good at that time

26. Name the prime minister who is related with operation Blue Star ( )
A) Indira Gandhi B) Rajiv Gandhi
C) Devegowda D) V P singh

27. Government formed by a temporary alliance is called ( )
A) Single party dominance
B) Multi Party system
C) Coalition government
D) none of the above.

28. The article related to presidential rule
A) 374 B) 356 ( )
C)204 D) 375

29. The countries emerged as super powers after world war 2 ( )
A) Germany, Italy B) USA and britain
C) Britain and USSR D) USA and USSR

30. Who is responsible for the enormous change in the technological sector in india ( )
A) Sardar pater B) Rajeev Gandhi
C) PV narsimharao D) Deve Gowda.

30. The main cause of cold wars between the countries is ( )
A) Colonial Power B) Ideological conflict
C) Rivalry in industries D) Disarmament policy.

32. The secretary General of UNO is ( )
A) Ban ki moon B) Antoio Guterres
C) U thant D) Deepak mishra

33. Who can get access to information according to RTI? ( )
A) Government servants B) Students
C) Police D) Every citizen.

PART - B

Time : 30mts. Max. Marks : 10

Instructions:1. Write the CAPITAL LETTERS showing the correct answer for the following questions in the brackets provided against each question.
2. Each question carries 1/2 marks.
3. Answer all the questions.
4. Answers are to be written in the question paper only.
5. Marks will not be awarded in case of any over writing and rewriting or erased answers.

Section - IV 20x1/2=10M

Instructions:
1. Answer all questions.
2. Each question carries 1/2 mark.

14. The following countries were not invited to Versailles treaty ( )
A) Russia, Austria, Germany
B) Britain, USA, USSR
C) Austria, Japan, Italy
D) Britain, Japan

15. The act gave way to dictatorship in Germany by Hitler ( )
A) Enabling Act B) Disabling Act
C) A and B D) Colonial Act

16. Which statement is related to Mao Zedong ( )
1. The twin agenda of land reform and nationalization won a strong social base.
2. His programme was called as three principles – sun,min chui
3. His ideas became the basis of the Guomindang party.
A) 1,2 B) 2,3 C) 1 only D) 2 only

17. Arrange the following in chronological order ( )
1. Quit India movement
2. Separation of Pakisthan
3. Indian Government Act
4. Royal Navy Revolt
A) 1,2,3,4 B)3,1,4,2 C) 1,3,2,4 D) 1,4,2,3

18. Find the correct statement ( )
1. Tebhaga moment took place in Bengal
2. Tebhaga moment is an agitation for freedom from British
3. It was led by Jyothi basu
4. None of the above

19. Match the following ( )
1. Quit India ( ) A) Congree
2. Muslim League ( ) B. 1906
3. Vallabhai Patel ( ) C) Integration of Indian union
4. Single party dominance ( ) D) Do or Die
A) A,B,C,D B) B,C,D,A
C) D,B,C,A D) B,D,A,C

20. Federation means ( )
A) Central government is powerful
B) Dual polity C) Unitary
D) Satate government is powerful

21. After independence, food production was increased between 1964-67 because ( )
A) Land reforms implemented
B) 5 year plans
C) Green revolution implemented in 1965
D) Pink revolution occurred.

22. Find the wrong statement about 42nd constitutional amendment ( )
A) It was known as a mini constitution.
B) excluded the courts from election disputes
C) Strengthening and giving more powers to state governments.
D) Strengthening central government

23. The chief architect of NAM ( )
A) Marshal Tito B) Kwam.N.Kruma
C) Ban –ki-moon D) Jawahar Lal Nehru

24. The coalition could not implement any policy with the fear of withdrawl of support by one party is… ( )
A) Semi paralysis B) Party paralysis
C) Party Crisis D) Multi party democracy.

25." Despite huge increase in development expenditure, the story of poor remain the same"-who said this? ( )
A)Indira Gandhi B) PV Narasimha rao()
C) Rajiv Gandhi D) Deve Gouda

26. The border with…..could not be sealed due to both diplomatic and geographical conditions
A) Pakistan B) China ( )
C) Burma D) Bangladesh

27. The first non-congress party attempted to consoli-date itself by dismissing nine congress governments in the state ( )
A) Congress (I) B) Janatha party
C) Lokdal D) Janasangh

28. Arrange the following in a chronological order ( )
1. Operation blue star
2. Formation of Janatha party government
3. Ram janmabhoomi Radha yaathra
4. NDA government by Vajpeyee
A) 1,2,3,4 B) 2,3,4,1
C) 4,3,2,1 D) 2,1,4,3

29. OBC reservations recommended by Mandal commission implemented in the regime of ( )
A) VP singh B) Rajiv Gandhi
C) NT ramarao D) Morarjee Deshayi

30. Find the odd one about NT Rama Rao
A) Midday meal scheme ( )
B) Janmabhoomi programme
C) Rs.2 per Kg rice to poor
D) Liquor prohibition

31. Neil Armstrong landed on moon in ( )
A) 1970 B) 1979 C) 1969 D) 1960

32. Shimla agreement was signed between
A) Bhutto and Lalbahadur Sasthri ( )
B) Zulphikar Ali Bhutto and Rajiv Gandhi
C) Zulphikar Ali Bhutto and Indira Gandhi
D) None of the above

33. This is not the bsic feature of Lok Adalath
A) Highest court fee for poor ( )
B) Direct interaction with judge
C) Procedural flexibility and speedy trials
D) All the above

Part -B (1) (Answers)

14. B 15. A 16. D 17. D
18. B 19. A 20. C 21. A
22. D 23. A 24. C 25. A
26. B 27. D 28. D 29. C
30. C 31. B 32. D 33. A

Part -B (2) (Answers)

14. A 15. A 16. C 17. B
18. A 19. C 20. B 21. C
22. C 23. D 24. B 25. C
26. D 27. B 28. D 29. A
30. B 31. C 32. C 33. A

గిరిజన యూనివర్సిటీకై సిపిఎం జీపు జాతాకు విశేష స్పందన

ప్రజాశక్తి - విశాఖపట్నం

గిరిజన విశ్వవిద్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన జీపు జాతాకు శనివారం విశాఖ జిల్లా డుంబ్రిగూడ మండలంలో విశేష స్పందన లభించింది. ప్రత్యేక హోదా, రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఈ జాతా జరుగుతోంది. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం స్పష్టం చేశారు. ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు వల్ల సుమారు పది వేల మంది విద్యార్థులు వివిధ రంగాల్లో చదువుకోవచ్చున్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గిరిజన చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నాయని చెప్పారు.



బస్సుయాత్ర హైదరాబాద్‌లో జరిగే సిపిఎం 22వ అఖిల భారత మహాసభల ప్రచారం కోసం బస్సు జాతాలను ప్రారంభిస్తున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

మహారాష్ట్ర రైతుల మహా పాదయాత్ర స్ఫూర్తిదాయకం

సిపిఎం మహాసభల బస్సు జాతాను ప్రారంభించిన బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహారాష్ట్రలో రైతులు నిర్వహించిన మహా పాదయాత్ర దేశానికే స్ఫూర్తి అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు తెలిపారు. మహారాష్ట్రలో నాసిక్ నుంచి ముంబాయి వరకు లక్షలాది మంది రైతులు నిర్వహించిన పాదయాత్ర బిజెపి ప్రభుత్వాన్ని వణికించిందని చెప్పారు. మహాపాద యాత్ర స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 18 నుంచి 22 వరకూ హైదరాబాద్‌లో జరిగే సిపిఎం 22వ అఖిల భారత మహాసభల ప్రచారం కోసం బస్సు జాతాలు శనివారం తెలంగాణలోని రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రారంభమయ్యాయి. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో బస్సుజాతాను రాఘవులు జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే ప్రజా పోరాటాలపై మహాసభల్లో చర్చించనున్నట్టు చెప్పారు. దళితులపై ప్రతి రోజూ ఎక్కడో చోట దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు అంబేద్కర్ విగ్రహాలు కూడా అగ్రవర్ణాల వాడల్లో ఉండకూడదన్న దుర్మార్గ ఆలోచనలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో మల్లన్నసాగర్ పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలు సేకరించి వందలాది మంది రైతులను నిర్వాసితులను చేసిందన్నారు. మహాజన పాదయాత్ర సందర్భంగా ముక్కు నేలకు రాయాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, ఇప్పుడు తృతీయ ఫ్రంట్‌కు సిపిఎం మద్దతు కావాలని పాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం మహాసభల ప్రచారానికి సంబంధించిన పాటల సిడిని తమ్మినేని వీరభద్రం శనివారం హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో ఆవిష్కరించారు.

పోరాటంతోనే ప్రత్యేక హోదా

- ఉత్తరాంధ్రలో సిపిఎం జాతాలు
- విశాఖలో పాదయాత్రకు విశేష స్పందన

ప్రజాశక్తి యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వంతో పోరాడడం ద్వారానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజి, విశాఖపట్నానికి రైల్వే జోన్, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్న హామీలు అమలును సాధించుకోగలమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.తులసీదాస్ స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలన్న డిమాండ్‌తో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సిపిఎం ఆధ్వర్యాన శనివారం శ్రీకాకుళంలో చేపట్టిన జీపుజాతాను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితో లాలూచీపడి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిందని విమర్శించారు. 2014 ఎన్నికల్లో బిజెపి, టిడిపి ఉమ్మడి బహిరంగ సభల్లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకొచ్చాయని విమర్శించారు. విజయనగరం జిల్లాలో సిపిఎం చేపట్టిన ప్రచారయాత్ర రెండోరోజు శనివారం నెల్లిమర్ల, గుర్ల, గరివిడి, చీపురుపల్లి మండలాల్లో సాగింది. నెల్లిమర్ల మిమ్స్, మొయిద జంక్షన్, జ్యూట్‌మిల్లు గేట్ వద్ద ఉద్యోగులు, కార్మికులు, శ్రామికులను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్న హామీలు విభజన చట్టంలో ఉన్నప్పటికీ ఘనత వహించిన జిల్లా మంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజయ్‌కృష్ణ రంగారావు పదవులు తప్ప ప్రజల అవసరాలు పట్టించు కోలేదన్నారు. విశాఖ జిల్లా డుంబ్రిగుడ మండలంలో విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీని నిర్మించడంతో సుమారు పది వేల మంది విద్యార్థులు వివిధ రంగాల్లో చదువుకోవచ్చున్నారు.



విశాఖలో పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. బిజెపి గిరిజనులను చిన్నచూపు చూస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం అరకు డివిజన్ కార్యదర్శి కిల్లో సురేంద్ర పాల్గొన్నారు. నర్సీపట్నం, పాయకరావుపేట మండలాల్లో సిపిఎం జీపుజాతా సాగింది. రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని కోరుతూ విశాఖ నగరంలో సిపిఎం చేపట్టిన మహా పాదయాత్ర శనివారానికి నాలుగో రోజుకు చేరుకుంది. పారిశ్రామిక ప్రాంతాలైన స్టీల్‌ప్లాంట్ మెయిన్‌గేట్, దుర్గానగర్, సుందరయ్య కాలనీ, అరుణోదయ కాలనీ, వుడా కాలనీ, సమతానగర్ జంక్షన్లలో పాదయాత్ర బృందానికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అరుణోదయ కాలనీ జంక్షన్‌లో శ్వేత స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, సుందరయ్య కాలనీ జంక్షన్‌లో రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ విశాఖకు రైల్వేజోన్ వస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. పాదయాత్ర అగ్రభాగాన ఆటపాటలతో పిఎన్ఎం కళాకారులు సందడి చేశారు.

హోదా కోరుతూ నిరసన ర్యాలీ

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సామారంగం చౌక్ సెంటర్ నుండి కాళేశ్వరరావు మార్కెట్ వరకు ర్యాలీ జరిగింది. ర్యాలీలో సిఐటియు రాష్ట్ర నాయకులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు మాట్లాడారు. ప్రత్యేక హోదాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయన్నారు. చంద్రబాబు నాలుగేళ్లు బిజెపితో దోస్తీ చేసి ఇప్పుడు బయటకు రావడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో అవిశ్వాసం చర్చకు రాకుండా టిడిపి ఎంపిలే సభలో గోల చేస్తున్నారన్నారు. ఎపికి వెంటనే విభజన హామీలు అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పి.సుబ్బారెడ్డి, ఎం.బ్రహ్మయ్య, ఎం.సీతారాములు, ఈ.వి.నారాయణ, బాబు, చౌదరి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో జీపుజాతాను ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తులసీదాస్



విజయనగరం జిల్లా నెల్లిమర్లలో ప్రచారయాత్రలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

తిరోగమనం వైపు బిజెపి ఆర్థిక విధానాలు

సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలుటౌన్



బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళు తున్నాయని సిపిఎం కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు వి శ్రీనివాసరావు విమర్శించారు. సిపిఎం ప్రకాశం జిల్లా (తూర్పుప్రాంత) విస్తృత సమావేశం శనివారం ఒంగోలులో జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వి శ్రీనివాసరావు మాట్లాడారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలతో ప్రజలు తీవ్ర సమస్యలలో ఉన్నాయన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వ్యవసాయ రంగం దెబ్బతిందన్నారు. జిఎస్‌టి, నోట్లరద్దు, ఎఫ్‌డిఆర్ఐ బిల్లు ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగించాయన్నారు. ఇంకోవైపు మతోన్మాద చర్యలను ముమ్మరం చేశాయని విమర్శించారు. బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రతిఘటన జరుగుతోందన్నారు. బిజెపి దాడులను, ప్రజావ్యతిరేక చర్యలను ఎదుర్కోవాలంటే వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు బలపడాలన్నారు. అపుడే దీనికి పరిష్కారం లభిస్తుందన్నారు. పోరాడే వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను ప్రజలు బలపరచాలని పిలుపునిచ్చారు. సిపిఎం అఖిలభారత మహాసభలు ఏప్రిల్ 18 నుండి 22 వరకు హైదరాబాద్‌లో జరుగుతున్నాయనీ వాటిని జయప్రదం చేయాలని పిలుపిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎపికి ప్రత్యేక హోదా విషయంలో బిజెపి, టిడిపి రెండూ ఎపి ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం జరుగుతున్న పోరాటాలకు మద్దతుగా జిల్లాలోని ఇంటింటికి తిరిగి లక్ష సంతకాలను సేకరించాలని సిపిఎం జిల్లా సమావేశం నిర్ణయించింది. సిపిఎం ప్రకాశం జిల్లా (తూర్పుప్రాంత) కమిటీ కార్యదర్శి పూనాటి ఆంజనేయులు మాట్లాడారు.

రేపే ఎపిడబ్ల్యుజెఎఫ్ పదేళ్ల పండుగ

విజయవాడలో ప్రదర్శన, సభ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి

ఈ నెల 26న నవ్యాంధ్ర రాజధాని విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) పదేళ్ల పండుగను నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా విజయవాడ లెనిన్ సెంటర్ నుంచి అలంకార్ టాకీస్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకూ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆడిటోరియంలో ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలను రాష్ట్ర సమాచార శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసులు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్మికశాఖా మంత్రి పితాని సత్యనారాయణ, జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, వైసిపి నాయకులు కొలుసు పార్థసారధి, పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని జర్నలిస్టులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రైతు సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

రైతు సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి


ప్రజాశక్తి- కదిరి రూరల్(అనంతపురం)

రైతుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతు సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మాల్లారెడ్డి విమర్శించారు. శనివారం అనంతపురం జిల్లా కదిరి పట్టణం కోనేరు సర్కిల్ కెఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎఐకెఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా రైతు సదస్సును నిర్వహించారు. ముందుగా రైతు సంఘం కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయిన మల్లారెడ్డి మాట్లడుతూ.. పంట దిగుబడులు వచ్చినా, ధరల స్థిరీకరణ లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఏడు వింతలుంటే, 8వ వింతంగా అమరావతిని నిర్మిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాగునీరు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రయివేటు రుణాలను బ్యాంక్ రుణాలుగా మార్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రతి ఏడాది అతివృష్టి, అనావృష్టిప్రభావంతో నష్టపోతున్న రైతులు భూములు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పరిశ్రమల పేరుతో ఉన్న భూమిని కూడా లాక్కొన్ని రైతులకు అన్యాయం చేస్తున్నట్లు చెప్పారు. ఎడారిలా కనిపించే అనంతపురం ప్రాంతం సాగు వనరులను అందించకపోవడంతో ఎడారిని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలోనే రెండో వెనుకబడిన జిల్లా అనంతపురమని తెలిపారు. పండ్లతోటల పెంపకాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చదువుల కోసం ప్రభుత్వం నిధులు వెచ్చించాలని సూచించారు. రైతు సంఘం నాయకులు బడా సుబ్బిరెడ్డి, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్

ప్రజాశక్తి - నెల్లూరు



ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గపూర్ డిమాండ్ చేశారు. శనివారం విద్యుత్‌కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, పలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి పలుమార్లు కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. మార్చి 9న కార్మిక సంఘ నాయకులతో మంత్రి కళావెంకట్రావు చర్చలు జరిపారన్నారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తయిన తరువాత ముఖ్యమంత్రితో చర్చించి ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. యుఇఇయు రాష్ట్ర కార్యదర్శి ఎం. బాలకాశి మాట్లాడుతూ మంత్రితో చర్చల సందర్భంగా విధి నిర్వహణలో కార్మికుడు చనిపోతే రూ.10లక్షల ఇన్సూరెన్సు, రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన చెపుతూ.... రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు ఆరోగ్యబీమా కల్పించాలని తెలిపారు. వీటితో పాటూ కార్మికులు కోరు తున్న న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఆర్టీసీలో కారుణ్య నియామకాలేవీ?

బాధితులకు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి సంఘీభావం

ప్రజాశక్తి - గాంధీనగర్ (విజయవాడ)

ఎపిఎస్ ఆర్టీసీలో కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని బాధితులు స్థానిక ధర్నాచౌక్ వద్ద శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో కారుణ్య నియామకాలు జరిపిన ఆర్టీసీ యాజమాన్యం పురుషులకు ఉద్యోగాలిచ్చి, మహిళా బాధితులకు ఉద్యోగం ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. బాధిత మహిళలకు ఎంతో కొంత ముట్టజెప్పి ఆ ఉద్యోగాన్ని వేరొకరికి అమ్ముకునేందుకు కుట్ర చేస్తున్నారని, తమకు ఉద్యోగం తప్ప డబ్బులు అక్కర్లేదని వారు స్పష్టం చేశారు. బాధితులకు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి సంఘీభావం తెలిపారు.

తొలగించిన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని ర్యాలీ

ప్రజాశక్తి- కలెక్టరేట్, విశాఖ

అక్రమంగా తొలగించిన విసిటిపిఎల్, శ్రీనివాస ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ విశాఖలోని సరస్వతి పార్కు నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా విశాఖ పోర్టు స్టీవ్ డోర్ అండ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ, పదేళ్లుగా విశాఖ కంటైనర్ టెర్మినల్ శ్రీనివాస ట్రాన్స్‌పోర్టులో పనిచేస్తున్న వీరిని యాజమాన్యం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా నిలిపేసిందన్నారు.

ప్రజ్ఞ

జవాబులు

1. నైపుణ్య రథం (వరల్డ్ ఆన్ వీల్స్)
2. చిరుధాన్యాల సంవత్సరం (ఇయర్ ఆఫ్ మిల్లెట్స్)
3. పంజాబ్, 4. న్యూఢిల్లీ (మార్చి 23-24)
5. పనస పండు

పెన్నా పోరంబోకు భూములు పేదలవే..

- అన్నారెడ్డిపాళెంలో రెండోసారి భూ పోరాటం
- బడా భూస్వాముల పొలాల్లో జెండాలు పాతిన పేదలు

ప్రజాశక్తి-సంగం (నెల్లూరు)

బడా నేతల చేతుల్లోని పెన్నా పోరంబోకు భూముల్లో సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో పేదలు జెండాలు పాతారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సంగం మండలం, అన్నారెడ్డిపాళెంలో శనివారం తలపెట్టిన భూపోరాట వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారెడ్డిపాళెంలో పెన్నా పోరంబోకు భూములుగా ఉన్న 200 ఎకరాలను బడా భూస్వాముల నుంచి విముక్తి కల్పించి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. పేదలకు అండగా ఇక్కడ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందనా లేదన్నారు. దీంతో రెండోసారి ఆ భూముల్లో ఎర్ర జెండాలు పాతినట్లు వెల్లడించారు. 500 మంది పేదలతో కలసి జెండాలు పాతి భూముల్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ భూములను పేదలకు ఇచ్చే



నెల్లూరు జిల్లా సంగం మండలం అన్నారెడ్డిపాళెం పొలాల్లో జెండాలు పాతుతున్న సిపిఎం నాయకులు, పేదలు

వరకూ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఐదుగురు బడా భూస్వాములు ఈ ఆక్రమణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఒక రైతుకు రెండున్నర ఎకరా, లేదా ఐదెకరాల మెట్ట ఉండాలన్నారు. వీరి పేర్లపై 30 నుంచి 40 ఎకరాలు ఉన్నాయన్నారు. కడప జిల్లాలో కాశినాయన ఆశ్రమం సమీపంలో నాలుగు వేల ఎకరాలను భూపోరాటం చేసి పేదలకు పంపిణీ చేశామన్నారు. ఎర్రజెండా నీడలోనే ఈ పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో భూపోరాటాలు నిర్వహిస్తూ పేదలకు భూములు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఈ భూములు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు చెందుతాయన్నారు. ధనికులకు ఎలా చెందుతాయని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం పేదలకు ఏదో చేస్తుందనే ఆర్భాటమే తప్ప ఎక్కడ ఆచరణలో జరగలేదన్నారు.గతంలో పనిచేసిన కలెక్టర్ శంకరన్ పేదలకు చేసిన సేవలు గుర్తుండిపోయాయని తెలిపారు. ఆయన విగ్రహాలు పెట్టి మరీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాధం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకం

బెంబేలెత్తిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులు

- రూ.కోట్లు కుమ్మరించినా తొలగని కష్టాలు
- కలుషిత నీటితో ప్రజలకు అనారోగ్యం
- ఫిర్యాదు చేస్తే కొత్త సమస్యలు
- లీకేజీల నివారణపై మీనమేషాలు



గుంటూరులోని రామన్నపేట ప్రాంతంలో పైప్‌లైన్ కోసం తవ్విన గుంత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో తాగునీటి కష్టాలు కొనసాగుతున్నాయి. 20 రోజులుగా డయేరియా నగరాన్ని వెంటాడుతోంది. ఇప్పటివరకూ 19 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 20 రోజుల తరువాత డయేరియా అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కలుషిత నీరు తాగడం వల్ల నగరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న అనేకమంది ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నగరంలో 14 నెలలుగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులను షాపోజీ, పల్లోంజి సంస్థ చేపట్టింది. ఈ సంస్థపై జిల్లా, నగర అధికారులకు పట్టులేకపోవడంతో వారు ఇష్టారాజ్యంగా పనులు చేసినా అడిగే నాథుడే లేడు. పలుమార్లు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ భూగర్భ డ్రైనేజీ పైపులైన్లు ఏర్పాటును పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తవ్విన గోతులను సరిగా పూడ్చకపోవడంతోనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎప్పటికప్పుడు గోతులు పూడ్చాలని సంబంధిత కాంట్రాక్టు సంస్థను ఆదేశించినా వారు పట్టించుకోలేదు. ఎక్కడబడితే అక్కడ గోతులు తీసి వదిలేశారు. రూ.930 కోట్ల అంచనాలతో రూపొందించిన భూగర్భ డ్రైనేజీ పనులు 18 నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. గతేడాది జనవరి 30న పనులు ప్రారంభించారు. ఏడాది దాటినా ఇంకా 60 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. మొత్తం 1.40 లక్షల ఇళ్లకు డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వనున్నారు. మొత్తం 1,083 కిలోమీటర్ల మేరకు భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం జరగనుంది. మొత్తం అంచనాల్లో 70 శాతం నిదులు పైపు లైన్లనిర్మాణానికి, మిగిలినవి సివరేజ్ ప్లాంట్ల నిర్మాణానికి వినియోగిస్తారు.

సిఎం డ్యాష్‌బోర్డుకు ఫిర్యాదు చేసినా స్పందన నామమాత్రం : సిహెచ్ సాయికిరణ్.

తమ ప్రాంతంలో తాగునీటి పైపు లైన్లు లీకవుతున్నాయి. ఈ అంశంపై సిఎం డ్యాష్ బోర్డుకు ఫిర్యాదు చేశాం. రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. కానీ స్పందన లేదు. పాత వాటిల్లో కొత్త పైపులైను నిర్మాణంలో జాప్యం జరుగుతోంది.

మురుగులోనే మంచినీటి పైపు లైన్లు

మురుగునీటిలో పైపు లైను ఉందని ఫిర్యాదు చేశాం. రెండురోజుల తరువాత వచ్చి పైపు లైన్లు కట్ చేశారు. కొత్తవి తిరిగి వేయకుండా బడ్జెట్ రావాలని జాప్యం చేస్తున్నారు.

గంగాధర్, రామన్నపేట, గుంటూరు

సిపిఎం అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - నెల్లూరు / అనంతపురం కలెక్టరేట్

ఏప్రిల్ 18 నుంచి 22 వరకు సిపిఎం అఖిల భారత మహాసభలు హైదరాబాదులో నిర్వహించనున్నారని, ఈ మహాసభలకు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం ఉత్తర ప్రాంత జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ కోరారు. అనంతపురం గణేనాయక్‌భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ ఏర్పాటు కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కాంగ్రెస్, బిజెపి, టిడిపిలే ఏదో ఒక పార్టీలే అధికారంలోకి వచ్చి నూతన సరళీకరణ విధానాలను అనుసరిస్తున్నాయని అన్నారు. ప్రజలు రాజకీయ విధానాల్లో మార్పు కోరుకుంటున్నారని అది వామపక్ష పార్టీలతోనే సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా వేరుశనగ, కంది, పప్పుశనగ సేకరించిందన్నారు. ఇప్పటి వరకు 27,027 మంది రైతులతో 3,78,541 క్వింటాలు వేరుశనగ సేకరించిందన్నారు. ఇందుకు రూ. 168.45 కోట్లు చెల్లించాల్సి ఉండగా 8,977 మంది రైతులకు మాత్రమే రూ.61.02 కోట్లు చెల్లించిందన్నారు. ఈ సమస్యపై నెల 27న మార్క్‌ఫెడ్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు తెలిపారు. నెల్లూరులోని స్థానిక 26వ డివిజన్ బుజబుజనెల్లూరు, భగత్‌సింగ్ కాలనీలో ప్రచార కార్యక్రమం జరిగింది.కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచుతూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ఎపికి జరుగుతున్న అన్యాయంపై యువత గళమెత్తాలని పిలుపునిచ్చారు. జిల్లాలో కార్మికులు, పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిపిఎం అవిశ్రాంత పోరాటం చేసిందన్నారు. 22వ అఖిల భారత మహాసభల్లో దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక విధానాలపై సమగ్రంగా చర్చ జరుగుతుందని తెలిపారు. మహాసభలకు జిల్లా నుంచి పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కొండా ప్రసాద్, రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు బషీర్ అహ్మద్, ఆ డివిజన్ శాఖ కార్యదర్శి వెంకటేశ్వరు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టిని మళ్ళించేందుకే ఆరోపణలు : రాహుల్

న్యూఢిల్లీ : కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం తీవ్రంగా ధ్వజమెత్తారు. కోర్టుల్లో న్యాయమూర్తులను నియమించడంపై దృష్టి పెట్టడం పోయి బూటకపు వార్తలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. న్యాయ వ్యవస్థ కుప్పకూలుతోందని అంటూ కోర్టుల్లో కేసులు ఏ విధంగా పెండింగ్ వుండిపోయాయో ఆయన వివరించారు. ఇరాక్‌లో భారతీయుల హత్య వార్తల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు ప్రభుత్వం కాంగ్రెస్ గురించి ఒక కథనం అల్లుతోందని రాహుల్ విమర్శించారు. వివాదాస్పదమైన డేటా సంస్థతో కాంగ్రెస్ పార్టీకి సంబంధాలున్నాయని బూటకపు ఆరోపణలు చేస్తోందని అన్నారు.

వాకౌట్



పంజాబ్ ఆర్థికమంత్రి మన్‌ప్రీతత్‌సింగ్ బాదల్ బడ్జెట్ ప్రవేశపెడుతుండగా వాకౌట్ చేసిన శిరోమణి అకాలీదళ్, ఎంపి సభ్యులు

'ఎస్సీ, ఎస్టీ చట్టం తీర్పు'పై పునఃసమీక్ష

సుప్రీంకు విజ్ఞప్తి చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసిన సిపిఎం

ఇండియా న్యూస్ నెట్‌వర్క్, న్యూఢిల్లీ:

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఆ చట్టాన్ని నీరుకార్చేలా వుందని సిపిఎం పొలిట్‌బ్యూరో ఆందోళన వ్యక్తం చేసింది. దళితులపై రోజువారీ కొనసాగుతున్న అత్యాచారాలు, వేధింపులు, అగ్రకులాల అణచివేత వంటి సామాజిక వాస్తవాలను ఈ తీర్పు వెలువరించిన న్యాయమూర్తులు యుయు లలిత్, ఆదర్శ్ గోయెల్‌తో కూడిన ధర్మాసనం విస్మరించిందని పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో వ్యాఖ్యానించింది. ఈ చట్టం కింద అరెస్టయిన వారికి ముందస్తు బెయిల్ మంజూరుపై వున్న ఆంక్షలను తొలగించటంతో పాటు ప్రభుత్వోద్యోగుల అరెస్ట్‌కు వారి ఉన్నతాధికారి ముందస్తు అనుమతి వుండాలన్న ఈ తీర్పు ఈ చట్టం కింద దోషుల అరెస్ట్, వారిపై కేసుల విచారణను దాదాపు అసాధ్యం చేస్తోందని తెలిపింది. ఈ తీర్పుపై కేంద్రం సక్రమంగా స్పందించకపోవటం దురదృష్ట కరమని, ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ఈ తీర్పులోని అంశాలపై అభ్యంతరం వ్యక్తం చేసి వుండాల్సిందని అభిప్రాయపడింది. ఈ తీర్పు ద్వారా చట్టానికి జరిగే నష్టాన్ని నివారించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోకపోతే దళితులపై హింసకు తెగబడుతున్న శక్తులు సామాజిక సమానత్వాన్ని, న్యాయాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటాయని హెచ్చరించింది. ఈ తీర్పును పున్ణసమీక్షించాలని కోరుతూ వెంటనే రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జిన్‌పింగ్‌కు అభినందనలు తెలియచేసిన మోడీ

ఇరు దేశాల సంబంధాల బలోపేతానికి కృషి



బీజింగ్ : చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్ రెండోసారి అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు ఫోన్ చేసి అభినందనలు తెలియచేయడాన్ని 'జియామెన్ క్రమం'లో భాగంగా ఉన్నత స్థాయి వర్గాలు అభివర్ణిస్తున్నాయి. గతేడాది డోక్లాం అంశంపై నెలకొన్న ప్రతిష్టంభనతో ఇరు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునర్నిర్మించుకునేందుకు కృత నిశ్చయంతో చేసే ప్రయత్నంగా పరిగణిస్తున్నారు. డోక్లాం అనంతర కాలంలో సంబంధాల పునర్నిర్మాణానికి స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని బ్రిక్స్ సదస్సు అనంతరం మోడీ, జిన్‌పింగ్‌లు నిర్ణయించారని ఆ వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన సినా వెయిబో ట్విట్టర్‌లో కూడా జిన్‌పింగ్‌ను అభినందిస్తూ మోడీ, సందేశం పెట్టారు. జూన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశం అనంతరం ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడే అవకాశం వుందని, ద్వైపాక్షిక సమావేశానికి రంగం సిద్ధం కాగలదని ఆ వర్గాలు భావిస్తున్నాయి. ఈలోగా పలువురు నేతల ఉన్నత స్థాయి పర్యటనలు జరగాల్సి వున్నాయి.

పూర్తి స్థాయిలో సాగుతున్న చైనా రోదసీ స్టేషన్ నిర్మాణ పనులు

బీజింగ్ : మానవ సహిత రోదసీ అన్వేషణ ప్రణాళిక కోసం చైనా ఈ ఏడాది మూడో బ్యాచ్ వ్యోమగాములను ఎంపిక చేసింది. కొత్త వ్యోమగాముల్లో పైలట్లే కాకుండా, మెయింటెనెన్స్ ఇంజనీర్లు కూడా వుంటారని చైనా రోదసీ ఇంజనీరింగ్ కార్యాలయం (సిఎంఎస్‌ఇఒ) ప్రతినిధి తెలిపారు. ప్రస్తుతం స్టేషన్ అప్లికేషన్ వ్యవస్థకు సంబంధించినంతవరకు పేలోడ్లను అభివృద్ధి పరచడం పూర్తయింది. అనుకున్న ప్రణాళిక ప్రకారం మానవ సహిత రోదసీ నౌక, కార్గో నౌకల రూపకల్పన జరుగుతోంది. ఈ ఏడాది చైనా రోదసీ అన్వేషణ కార్యకలాపాలకు చాలా కీలకమైనది. స్పేస్ కేబిన్ భాగాలను సమకూర్చడం ఈ ఏడాది పూర్తవనుంది. పెద్ద ఎత్తున సంయుక్త ప్రయోగాలు నిర్వహించబడతాయి. మానవ సహిత రోదసీ అన్వేషణలో అంతర్జాతీయ కమ్యూనికేషన్, సహకారానికి చైనా చాలా ప్రాధాన్యతనిస్తోంది. ఔటర్ స్పేస్ వ్యవహారాల విషయంలో ఈ ఏడాది సిఎంఎస్‌ఇఒ, ఐక్యరాజ్య సమితితో సహకరించనుంది.

ఎన్‌డిఎ కూటమి నుండి వైదొలిగిన జిజెఎం

న్యూఢిల్లీ : గూర్ఖాలకు బిజెపి నమ్మక ద్రోహం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్‌డిఎ కూటమి నుండి గూర్ఖా జన ముక్తి మోర్చా(జిజెఎం) శనివారం వైదొలిగింది. జిజెఎం నేత ఎల్.ఎం లామా మాట్లాడుతూ తమ పార్టీకి ఎన్‌డిఎ కూటమి, బిజెపితో ఎటువంటి సంబంధాలు లేవని తెలిపారు. తమతో కేవలం ఎన్నికల కోసమే పొత్తు పెట్టుకున్నామని బెంగాల్ బిజెపి అధ్యక్షుడు దిలీప్ ఘోష్ చేసిన వ్యాఖ్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. బిజెపి జిజెఎంను ఎన్‌డిఎకు మిత్రులాలని, గూర్ఖాల కల 'తన కల' అని ప్రధాని మోడీ మాటలను వల్లే వేసిన దిలీప్ ఘోష్, ఇప్పుడు కేవలం ఎన్నికల కోసమే వారితో పొత్తు పెట్టుకున్నామన్నామని, ఆ పార్టీతో ఉమ్మడి రాజకీయ ప్రణాళిక లేదని అంటున్నారని లాంబా వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన ద్వారా బిజెపి గూర్ఖాలకు అన్యాయం చేస్తోందని అర్థమవుతోందన్నారు. 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో డార్జిలింగ్ నియోజకవర్గంలో బిజెపికి మద్దతు ఇచ్చిన విషయం ఆయనకు తెలుసునని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తమ ప్రజలు సమస్యలను బిజెపి పరిష్కరిస్తుందని ఆశించినప్పటికీ, మళ్లీ ప్రజలను మోసం చేసిందని అన్నారు.

ఆధార్‌కు భద్రత లేదు

వెల్లడించిన జడ్‌డినెట్ వెబ్‌సైట్

న్యూఢిల్లీ : ఆధార్ ద్వారా ప్రభుత్వం సేకరించిన వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు తస్కరించవచ్చునని, వ్యక్తుల పేర్లు, పన్నెండు అంకెల ఆధార్ సంఖ్య, వారి బ్యాంకు ఎకౌంట్ల వివరాలు తెలుసుకోవచ్చునని జడ్‌డినెట్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఆధార్ నంబరున్న వారెవరైనా దీనికి గురవుతారని ఢిల్లీకి చెందిన సెక్యూరిటి రీసెర్చర్ కరన్ సైని తెలిపాడు. ఇది రక్షణ లేమికి నిదర్శనం. ఈ వివరాలను తెలుసుకోవటానికి మీరు వినియోగదారుడై ఉండనవసరం లేదు. యూనిఫాం రీసెర్చ్ లొకేటర్ ద్వారా 20 నిముషాల సమయంలోనే ఆధార్ సమాచార వ్యవస్థలోకి ప్రవేశించవచ్చునని ఆయన తెలిపారు. ఆధార్ సమాచారం పూర్తి భద్రతతో ఉన్నదని గురువారం నాడు యుఐడిఎఐ సిఇవో చెప్పాడు. ఆ హామీ ఇచ్చి రెండురోజులు కూడా గడవకముందే ఆధార్ సమాచారానికి భద్రత లేదని మరో సంస్థ వెల్లడించటం ఆందోళన కలిగిస్తున్నది.

కిడ్నాప్ చేసిన వెంటనే 39 మందిని చంపేశారు

చనిపోయారని చెప్పొద్దని అధికారులు హెచ్చరించారు

ఇరాక్ కిడ్నాపర్ల నుండి బయటపడ్డ హర్జిత్ మసిహ్

బాధితులు చనిపోయారని ప్రభుత్వానికి తెలుసు

బతికున్నారని పార్లమెంటును తప్పుదోవ పట్టించిన విదేశాంగమంత్రి



న్యూఢిల్లీ : ఇరాక్‌లోని మోసుల్‌లో ఐఎస్ కిడ్నాపర్లు తమను 40 మందిని కిడ్నాప్ చేసి, 39 మందిని ఆ రోజే చంపేశారని ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి పంజాబ్‌కు చెందిన హర్జిత్ మసిహ్ చెప్పారు.భారత్‌కు తిరిగి వచ్చిన వెంటనే కిడ్నాపర్లు 39 మందిని చంపేశారని ప్రభుత్వానికి తెలిపానని, చని పోయిన వారి గురించి నోరెత్త వద్దని అధికారులు హెచ్చరించారని తెలిపాడు. భారత ప్రభుత్వ సంస్థల అధికారులు తనను బందీల మరణాలపై ఎక్కడా నోరు విప్పొద్దని హెచ్చరించినట్లు అతడు ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాడు.

2014 జూన్ 15న నలుపు రంగు దుస్తుల్లో వచ్చిన పదిమంది ఉగ్రవాదులు తమను చుట్టుముట్టి కిడ్నాప్ చేస్తున్నట్లు చెప్పారు. మమల్ని అందరినీ ఒక భారీ ట్రక్కులో తీసుకెళ్లారు. దాదాపు అరగంట తరువాత ట్రక్కును ఆపి మమ్మల్నందరినీ బయటకు వచ్చి, మోకాళ్లపై వరుసగా కూర్చోమన్నారు. అందరూ ఎంత బతిమాలుతున్నా వినిపించుకోకుండా కాల్పులు ప్రారంభించారు. నా పక్కనుండి వెంట్రుకవాసిలో బుల్లెట్ దూసుకుపోయింది. నా పక్కనున్న వాడి మృతదేహం నన్ను కాపాడింది. పరిసరాలను గుర్తించిన తరువాత నాతో వున్న 39 మంది మరణించినట్లు తెలుసుకున్నాను. అక్కడి నుండి కొంత దూరం పరుగెత్తి రోడ్డుపైకి వచ్చిన తరువాత అక్కడి స్థానికుడొకరు మా ఫ్యాక్టరీకి చేర్చాడు. బంగ్లాదేశ్ ఉద్యోగుల సాయంతో నేను ఎర్బిల్‌లోని ఇరాకీ సైనిక స్థావరానికి చేరుకున్నాను. అక్కడి నుండి భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించి, అక్కడి అధికారుల సాయంతో భారత్‌కు చేరుకున్నాను.

నేను భారత్‌కు వచ్చిన వెంటనే నన్ను ప్రభుత్వ సంస్థలు నిర్బంధించాయి. భారతీయ బందీల మరణాలపై ఎక్కడా నోరు విప్పొద్దని, ఈ సమాచారం బయటపడితే అది నా కుటుంబానికే ప్రమాదమని హెచ్చరించారు. వచ్చినపుడు కొద్దిరోజులు గ్రేటర్ నోయిడాలోని ఒక గెస్ట్‌హౌస్‌లో వుంచారని అతడు తెలిపాడు. తాను మొదట చెప్పిన మాటలకే ఇప్పటికీ కట్టుబడి వున్నానని, నా తోటి ఉద్యోగుల మరణాల విషయంలో మొదట తాను చెప్పిందే ఇప్పుడు రుజువైందని చెప్పాడు. ఇప్పుడు ఇరాక్‌లో కిడ్నాపయిన 39 మంది భారతీయులు మరణించారని స్వయంగా విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ప్రకటించారు. వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందచేస్తామంటున్నారు. ఈ నేపథ్యంలో నాపై మోపిన మనుషుల అక్రమ రవాణా కేసును రద్దు చేసి నన్ను బంధ విముక్తుడ్ని చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పాడు.

బాలికపై లైంగిక దాడి

కిరోసిన్ పోసి నిప్పంటించిన నిందితులు

దిస్పూర్ : ఐదవతరగతి చదువుతున్న బాలికపై ముగ్గురు బాలురు లైంగిక దాడి చేసి, అనంతరం కిరోసిన్ పోసి నిప్పటించిన ఘటన అస్సాంలోని నాగోన్ జిల్లాలో చోటుచేసుకుంది. బాలిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. ఈ ఘటనలో కారణమైన ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మూడో నిందితుని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వీరు మైనర్లు కావడంతో జువెనైల్ జస్టిస్ చట్టం కింద కేసు నమోదు చేయనున్నారు. తాము ఆమె నుండి తీసుకున్న మరణ వాంగ్మూలాన్ని బట్టి ఇద్దరిని అరెస్టు చేశామని, శుక్రవారం కోర్టులో హాజరు పరిచామని పోలీస్ సూపరింటెండెంట్ శంకర్ రైమేది తెలిపారు.

డ్రైవర్ లేని రైలును పరీక్షించనున్న చైనా

షాంఘై : డ్రైవరు లేని రైలుతో కొత్త మెట్రో లైనును షాంఘైలో మార్చి నెలాఖరులో పరీక్షించనున్నట్లు షాంఘై మెట్రో గ్రూపు శుక్రవారం ప్రకటించింది. 6.7కిలోమీటర్ల పొడవునా వుండే ఎపిఎం (ఆటోమేటెడ్ పీపుల్ మూవర్) వ్యవస్థ లో ఈ రైలు నడుస్తుందని తెలిపారు. తేలికపాటి బరువు వుండే, ఇంటెలిజెంట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సమయానుకూలంగా ఇంధనాన్ని ఉపయోగించు కునే వ్యవస్థ)లతో వుండే డ్రైవర్ రహిత రైళ్ళు సాధారణ రైళ్ళతో పోల్చుకుంటే తక్కువ ఇంధనాన్ని ఉపయోగించుకుంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఎపిఎం వ్యవస్థను ఎక్కువగా ఉపయోగిస్తారు. గతంలో బీజింగ్, గుయాంగ్ ఝూల్లో దీన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం షాంఘైలో ప్రపంచంలోనే అత్యంత పొడవైన మెట్రో నెట్‌వర్క్ 666 కిలోమీటర్లు వుంది.

బీహార్ ఆసుపత్రుల్లో దుస్థితి

17వేల మంది పేషెంట్స్‌కు ఒక డాక్టర్

పాట్నా : దేశంలో వైద్యుల కొరత ఉందని మరోసారి తేటతెల్లమైంది. బీహార్‌లో 17,000 మంది పేషెంట్స్‌ను ఒక డాక్టర్ మాత్రమే చూశారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మంగల్ పాండే అసెంబ్లీలో శుక్రవారం వెల్లడించడం దీనికి ఉదాహరణ. బీహార్‌లో డాక్టర్, ప్రజల నిష్పత్తి1:17,685 ఉందని తెలిపారు. ఇది జాతీయ సగటు 1:11, 097కు కంటే ఎక్కువ ఉండటం గమనార్హం. వైద్య కళాశాలతో సహా రాష్ట్రంలో 6,830 మంది వైద్యులు పనిచేస్తున్నారని ఒక ప్రశ్నకు సమాధానం తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్యూటివో) ప్రమాణాల ప్రకారం వైద్యులు, పేషెంట్ల 1:1000 నిష్పత్తి, ప్రతి వెయ్యి మంది ప్రజలకు ఒక డాక్టర్ వుండాల్సి వుంది.. దేశంలో నమోదు చేసుకున్న వైద్యులు 10 లక్షల మంది ఉండగా, బీహార్‌లో 40, 043 మంది ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో వైద్యులను నియమించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 2016 బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 1,805 వైద్యులు, 665 మంది నిపుణులను నియమించిందని తెలిపారు.

వంటగ్యాస్ రుణ వసూలు వాయిదా

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద పేదవారికి రుణాలపై అందిస్తున్న ఉచిత ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన రుణాల వసూలును వాయిదా వేస్తూ ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా 3.6 కోట్ల పేద మహిళలకు జూన్ 2015 నుంచి ఉచిత ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్‌ను ప్రభుత్వం అందిస్తున్నది .ఈ గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించి రూ.1600ను ప్రభుత్వం భరిస్తోంది. ఎల్‌పిజి సిలిండర్‌తో పాటు స్టవ్ కొనుగోలుకు సంబంధించిన ఖర్చును లబ్ది దారులే భరించాల్సి ఉంది. ఈ విషయంలో పేదలకు సహాయం చేసేందుకు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వడ్డీ రహిత రుణాలను అందిస్తున్నాయి. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో వీటి వసూలు ప్రక్రియను వాయిదా వేసినట్లు భావిస్తున్నారు.

సహాయం కోసం ఎదురు చూస్తున్న ముంబయి వాసి

న్యూఢిల్లీ : రోడ్డు ద్వారా ప్రపంచాన్ని చుట్టి తను అనుకున్న లక్ష్యాన్ని పూర్తిచేసి, మొట్టమొదటి భారతీయుడిగా రికార్డును సృష్టించాలని, తన జర్నలిస్టు వృత్తిని వదిలేసిన ముంబయి వాసి విష్ణుదాస్ చాప్కేకు సమస్య రావడంతో ఆరువారాల పాటు సెంట్రల్ అమెరికాలోని కోస్టారికాలో ఉండిపోయారు. తన తదుపరి గమ్య స్థానం నికరాగువా చేరుకోవడానికి కావలసిన వీసా కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుండి అమెరికాకు మార్గం ఉండటంతో ఆయన విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మా స్వరాజ్, స్థానిక భారతీయ రాయబార కార్యాలయం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఒబామా ఫౌండేషన్‌ను సహాయం చేయాలని కోరారు. అయినప్పటికీ అతని అభ్యర్థనకు ఎటువంటి స్పందన రాలేదు. 'భారత పాత్రికేయుడైన



నేను వాతావరణ మార్పుపై అవగాహన కల్పించడం కోసం ప్రపంచాన్ని చుట్టి వచ్చాను. ఇప్పటి వరకు ఆసియా, ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా చుట్టి వచ్చాను. యుఎస్ వీసా కోసం ఎదురుచూస్తు న్నాను. ఒబామా ఫౌండే షన్ ద్వారా ఏమన్నా సహాయం చేయ గలరా? ఇప్పుడు నేనే కోస్టారికాలో చిక్కుకున్నాను' అని చాప్కే ట్వీట్ చేశారు. ఎటువంటి సహాయం అందకపోతే తాను ఒక ఫ్లైట్‌ను తీసుకొని భారత్‌కు వెళతానని ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ ప్రయాణానికి ముందు ఎటువంటి వీసాను తీసుకోకూడదని అనుకున్నానని తెలిపారు.

జెఎన్‌యు విద్యార్థుల పాదయాత్రలో మహిళా జర్నలిస్టుపై దాడి

అనంతరం పోలీసుల క్షమాపణ

విచారణకు ఆదేశించిన జాతీయ మహిళా కమిషన్

న్యూఢిల్లీ : జెఎన్‌యు విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులు శనివారం వారికి క్షమాపణ చెప్పారు. ఈ సంఘటనపై జాతీయ మహిళా కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. విద్యను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ, విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న యూనివర్సిటి ప్రొఫెసర్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్న జెఎన్‌యుకు చెందిన వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులను దక్షిణ ఢిల్లీలోని ఐఎన్‌ఎ మార్కెట్ సమీపంలో పోలీసులు



అడ్డుకున్నారు. విద్యార్థులు కూడా తాము వెనుతిరిగి వెళ్ళేది లేదంటూ మొండికేశారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టేందుకు నీటి ఫిరంగులను ఉపయోగించారు. లాఠీ చార్జి చేశారు. దీనిని కవర్‌చేయడానికి వెళ్ళిన మహిళ ఫొటో జర్నలిస్టు అనుశ్రీ ఫడ్నవీస్‌పై పోలీసులు దాడి చేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ కొంతమంది మహిళా పోలీసులు తనపై చెయ్యి చేసుకున్నారన్నారు. తన కెమెరాను ధ్వంసం చేయవద్దని వేడుకున్నా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. ఆమెతో పాటు మరో జర్నలిస్టుపై కూడా పోలీసులు చేయి చేసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. జర్నలిస్టు అనుశ్రీ చేసిన ఫిర్యాదులను ఢిల్లీ పోలీసులు అంతగా పట్టించుకోలేదు. కాని శనివారం పోలీసు ప్రతినిధి మాధుర్ వర్మ ఈ ఘటనపై మాట్లాడుతూ అవగాహనాలోపం వల్లే జర్నలిస్టుపై దాడి జరిగిందన్నారు. ఆమె జర్నలిస్టన్న విషయం పోలీసులకు తెలియదని సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు.

ఒక సీనియర్ పోలీసు అధికారి ఆమెను గుర్తించారని చెప్పారు. యూనివర్శిటీ క్యాంపస్ నుండి బయలు దేరిన ఈ పాదయాత్రలో జవహర్‌లాల్ యూనివర్శిటీ యూనియన్ (జెఎన్‌యుఎస్‌యు), జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ టీచర్స్ అసోసియేషన్(జెఎన్‌యుటిఎ) సంయుక్తంగా పాల్గొన్నాయి.

ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత మనదే

మొదటి పేజీ తరువాయి

కౌన్సిల్ సమావేశం శుక్రవారం ప్రారంభమైంది. సిఐటియు జాతీయ అధ్యక్షురాలు కె. హేమలత జెండాను ఎగరవేయడంతో సమావేశం ప్రారంభమైంది. రిసెప్షన్ కమిటీ చైర్‌పర్సన్ ఎలమరామ్ కరీమ్ సభ్యులను ఆహ్వానించారు. కన్వీనర్ పి.ముకుందన్ సిఐటియు ఆఫీసు బేరర్లతో కలిసి సమావేశానికి హాజరయ్యారు. అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన వివిధ వర్గాలకు చెందిన కార్మికులు జరుపుతున్న పోరాటాలను వివరించారు. సిఐటియు జనరల్ సెక్రటరి తపన్‌సేన్ మాట్లాడుతూ మిలిటెంట్ పోరాటాల ద్వారా మాత్రమే నయా ఉదారవాద విధానాలను వ్యతిరేకించాలన్నారు. ఇందులో భాగంగా అధికార, మత సామ్రాజ్యాలను ఓడించగలమన్నారు. ఈ పోరాటాల్లో కార్మిక నాయకత్వానిదే కీలక పాత్ర అని చెప్పారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ప్రపంచంపైన, మరి ముఖ్యంగా భారతదేశంపైనా దాని ప్రభావాన్ని వివరించారు.

కార్మికులు, కార్మికుల హక్కులపై జరుగుతున దాడిని దానికి అనుసంధా నిస్తూ వివరించారు. జనరల్ సెక్రటరి ప్రవేశపెట్టనున్న నివేదికపై జనరల్ కౌన్సిల్ చర్చించనున్నది. త్రిపురలో బిజెపి, ఐపిటిఎఫ్ గూండాల అనాగరిక దాడు లకు వ్యతిరేకంగా పోరాడిన త్రిపుర ప్రజలకు సంఘీభావం వ్యక్తం చేస్తూ జనరల్ కౌన్సిల్ తీర్మానించింది. అన్ని రంగాలలోనూ శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు ఉద్యోగ వ్యవస్థ ను ప్రవేశపెట్టాలంటూ భారత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కేరళలోని 16 కార్మిక సంఘాలు ఏప్రిల్ 2న జరపనున్న సమ్మెకు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేసింది. ఈ సమ్మెకు మద్దతుగా సంఘీభావం ప్రకటిస్తూ సిఐటియు



సిఐటియు కౌన్సిల్ సమావేశాల ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

రాష్ట్ర కమిటీలు, ఇతర సోదర సంస్థలు, అనుబంధ సంస్థలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని సిఐటియు జనరల్ కౌన్సిల్ పిలుపునిచ్చింది.

తీర్మానాలు

కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సిఐటియు మహాసభ మూడు ముఖ్యమైన తీర్మానాలు చేశారు.

- ఎస్సీ ఎస్టీలపై దౌర్జన్యాల నిరోధ చట్టంలోని పలు నిబంధనలను నిర్వీర్యం చేసేలా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై మహా సభ ఆందోళన వ్యక్తం చేసింది. దళితులపై ప్రతి రోజూ జరుగుతున్న వేధింపులు, చిత్రహింసలు, కుల అణచివేతకు సంబంధించిన సామాజిక వాస్తవాన్ని న్యాయ మూర్తులు యుయు లలిత్, ఆదర్శ్ గోయల్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్లక్ష్యం చేసిందని పేర్కొంది. చట్టంలోని నిబంధనలను సుప్రీం కోర్టు నిర్వీర్యం చేయడంపై కేంద్ర ప్రభుత్వం తరుపు న్యాయవాది తగిన విధంగా స్పందించి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం దురదృష్టకరంగా పేర్కొంది. సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన ఈ తిరోగమన తీర్పుపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని సిఐటియు మహా సభ తీర్మానించింది.
- జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళనపై పోలీసుల దౌర్జన్యాలను ఖండిస్తూ మరో తీర్మానం చేసింది.
- ఈ నెల 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు నిర్వహించనున్న సమ్మెకు సంఘీభావాన్ని, మద్దతును ప్రకటిస్తూ తీర్మానించింది.

ఆంధ్రాలో కార్మిక ఉద్యమాలపై నిర్బంధం

అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు

సిఐటియు జాతీయ కౌన్సిల్‌లో రాష్ట్ర నివేదిక

ప్రజాశక్తి - తిరుపతి ప్రతినిధి

ఆంధ్రాలో కార్మిక ఉద్యమాలపై టిడిపి ప్రభుత్వం నిర్బంధం ప్రయో గిస్తూ, అక్రమ కేసులను, ముందస్తు అరె స్టులను చేస్తూ అణచివేయాలని చూస్తోందని సిఐటియు రాష్ట్ర కమిటి నివేదిక వెల్లడించింది. కేరళ రాష్ట్రం కోజికోడ్‌లో జరుగుతున్న జాతీయ కౌన్సిల్ సమావేశంలో శనివారం 'రాష్ట్ర పరిస్థితులు– కార్మిక ఉద్యమాలు'పై సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మలు నివేదికను ప్రవేశపెట్టారు. నాలుగేళ్ల క్రితం భాషా ప్రయుక్తరాష్ట్రాలుగా విభజించవద్దని సిఐటియు చేసిన డిమాండ్, సాగించిన పోరాటాలు ఎంత సరైనవో, ప్రస్తుత పరిస్థితులను బట్టి తేట తెల్లమవుతోంది. ప్రత్యేక హోదా పదేళ్లపాటు ఇస్తామని చెప్పి అధి కారంలోకొచ్చిన బిజెపి ప్రస్తుతం కప్పదాటుగా వ్యవహరిస్తోంది. బిజెపి, టిడిపిల నాటకంలో మోసపోయామన్న కసి ప్రజల్లో కనిపిస్తోంది. భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన వల్ల అటు తెలంగాణా, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రత్యేకించి కార్మికవర్గానికి ఒరిగిందేమీ లేదు. సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక హోదాపై ప్రజల్లో రగులుతున్న ఆగ్రహాన్ని చూసి కేంద్రంతో తెగదెంపులు చేసుకుంది. ఈ నాలుగేళ్లపాటు చంద్రబాబు ప్రభుత్వం కార్మిక ఉద్యమాలను అణచి వేసేందుకు అన్నివిధాలా ప్రయత్నించారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, పంచాయతీ, మున్సిపల్, విద్యుత్ రంగాల్లో మిలిటెంట్ పోటీలు ఐక్యంగానూ, స్వతంత్రంగానూ నిర్వహించాం. పోరాటాల సందర్భంగా మహిళలను అరెస్టు చేయడం, అర్ధరాత్రుల్లో పోలీసుస్టేషన్లకు తరలించడం, వారి భర్తలను స్టేషన్లకు రప్పించడం వంటి తప్పుడు చర్యలకు పాల్పడ్డారు. సిఎం పర్యటన అంటే చాలు ఆ ప్రాంతంలో సిఐటియు నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం సంప్రదాయమవడం విచారకరం. ఈజ్ ఆఫ్ మూవింగ్ అనే పేరుతో కార్మిక చట్టాలను మార్పు చేయడం, సంఘాలను, కార్మికులను, నేతలను వేధించడం సర్వసాధారణమయ్యింది. కమ్యూనిస్టులు అభివృద్ధి నిరోధకులని ప్రచారం సైతం చేశారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోనూ సిఐటియు కార్యకర్తలు, నేతలపై కేసులున్నాయి.





సిఐటియు జాతీయ కౌన్సిల్‌లో ఆంధ్రప్రదేశ్ నివేదికను ప్రవేశపెడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ

పెరూ కొత్త అధ్యక్షుడుగా మార్టిన్ విజ్‌కరా ప్రమాణం

లిమా : పెరూ కొత్త అధ్యక్షుడిగా మార్టిన్ విజ్‌కరా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అభిశంసనను నివారించేందుకు గానూ పెడ్రో పాబ్లో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ నియామకం అవసరమైంది. ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విజ్‌కరా కెనడాకు పెరూ రాయబారిగా కూడా వున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పెడ్రో ప్లాబోను అభిశంసించడానికి పార్లమెంట్ సభ్యులు సిద్ధమైన తరుణంలో అకస్మాత్తుగా పెడ్రో పాబ్లో రాజీనామా చేయడంతో వెంటనే వారు ఆ రాజీనామా ఆమోదించారు.

▌అంగీకారం

తమ దేశంలో అమెరికా సైన్యాన్ని, ఆయుధాలను ఉంచటానికి ఘనా పార్లమెంటు ఆమోదం తెలిపింది.



ఆకలితో మృత్యు ముంగిట 12 కోట్ల మంది

ఐక్యరాజ్య సమితి నివేదిక

న్యూయార్క్ : క్షుద్బాధతో మరణం ముంగిట వున్న వారి సంఖ్య గతేడాది 12.4కోట్లకు చేరిందని ఐక్యరాజ్య సమితి ఆహార సంస్థ తెలిపింది. ఘర్షణలు తలెత్తడం, ఒకరినొకరు కాల్చుకోవడం వంటి కారణాల వల్లే పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని పేర్కొంది. నిత్యం ఘర్షణలు, యుద్ధాలతో అట్టుడుకుతున్న సోమాలియా, యెమెన్, దక్షిణ సూడాన్, ఈశాన్య నైజీరియాల్లో దాదాపు 3.2కోట్ల మంది ప్రజలు తీవ్ర క్షుద్బాధను ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్య సమితి ఆహార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డేవిడ్ బీస్లే ఆందోళన వ్యక్తం చేశారు. ఆకలికి, ఘర్షణలకు మధ్య చాలా గట్టి సంబంధముందని అన్నారు. ఘర్షణలు చోటు చేసుకున్నపుడల్లా ఆహార అభద్రత ఏర్పడుతుందని, దానివల్ల అస్థిరత నెలకొంటుందని, ఉద్రిక్తతలు చోటు చేసుకుంటాయని, ఫలితంగా హింసాకాండ తలెత్తుతుందని అన్నారు. ఐక్యరాజ్య సమితి మానవతా విభాగ చీఫ్ మార్క్ లోకాక్ మాట్లాడుతూ, పెద్ద ఎత్తున, నిరంతరంగా ఘర్షణలు కొనసాగుతున్న కొన్నిదేశాల్లో దుర్భిక్షం, ఆకలి బాధలు తీవ్రంగా వున్నాయని అన్నారు. దాదాపు 49కోట్ల మంది పోషకాహారం లోపంతో బాధపడుతున్నారని, ప్రపంచ దేశాల్లోని దాదాపు 15కోట్ల మందికి పైగా బాలల్లో 80శాతం మంది ఘర్షణలతో సతమతమవుతున్న దేశాల్లోనే వున్నారని చెప్పారు. గురువారం ఐరాససంస్థ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి.

వచ్చే వారంలో ఉభయ కొరియా ప్రతినిధుల చర్చలు

సియోల్ : దక్షిణ కొరియాతో కలిసి వచ్చే వారం ఉన్నత స్థాయి చర్చలు జరిపేందుకు ఉత్తర కొరియా శనివారం అంగీకరించింది. ఏప్రిల్ చివరిలో జరిగే ఉభయ కొరియాల సదస్సు నిర్వహణకు అనుసరించాల్సిన విధి విధానాలు రూపొందించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు దక్షిణ కొరియా పునరేకీకరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. సరిహద్దుల్లో వున్న పాన్మున్‌జోమ్ గ్రామంలో పునరేకీకరణ పై జరిగే చర్చల్లో ఇరు పక్షాల నుండి ముగ్గురేసి చొప్పున ప్రతినిధులు పాల్గొంటారు. ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన వింటర్ ఒలింపిక్స్ సందర్భంగా ఉభయ కొరియాల సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. కాగా, వచ్చే నెల్లో జరగాల్సిన అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సంయుక్త సైనిక విన్యాసాలతో ముందుకు సాగాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

కేటలన్ నేతల అరెస్ట్‌పై వెల్లువెత్తిన నిరసనలు

బార్సిలోనా : కేటలోనియాకు చెందిన ఐదుగురు రాజకీయ నేతలను జైలుకు పంపుతూ స్పెయిన్ హైకోర్టు వెలువరించిన తీర్పుపై వెల్లువెత్తిన నిరసనలతో బార్సెలోనా నగరం దద్దరిల్లింది. ఈ ప్రాంతానికి స్వయంప్రతిపత్తిని ప్రక టించటం ద్వారా దేశ విభజనకు కుట్ర పన్నారంటూ స్పెయిన్ ప్రభుత్వం వారిపై నమోదు చేసిన అభియోగాలను విచా రించిన న్యాయస్థానం వారికి జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును నిరసిస్తూ బార్సిలోనా నగరంలో వేలాది మంది ఆందోళనకారులు కేటలన్ రిపబ్లిక్ జాతీయ పతాకాన్ని పట్టుకుని 'రాజకీయ ఖైదీలను విడుదల చేయాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ప్రాంతీయ, జాతీయ ప్రభుత్వాల మధ్య విభేదాలు తలెత్తటంతో కేటలోనియా గత అక్టోబర్‌లో స్పెయిన్ నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకున్న విషయం తెలిసిందే.

మా ప్రాణాలు కాపాడండి

తుపాకీ సంస్కృతిని నిర్మూలించాలని కోరుతూ అమెరికా చరిత్రలోనే భారీ ర్యాలీ

వాషింగ్టన్‌లోనే 5 లక్షల మంది ప్రదర్శన

మాజీ అధ్యక్షులు క్లింటన్, ఒబామా మద్దతు

వాషింగ్టన్ : అమెరికాలో తీవ్రంగా పెరిగిపోతున్న తుపాకీ సంస్కృతికి వ్యతిరేకంగా ఆ దేశ విద్యార్థులు గళం విప్పారు. 'మార్చ్ ఫర్ అవర్ లివ్స్' పేరుతో శనివారం దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. అమెరికా చరిత్రలోనే ఇది అత్యంత భారీ ర్యాలీగా పేర్కొంటున్నారు. కేవలం వాషింగ్టన్‌లో నిర్వహించిన ర్యాలీలోనే 5 లక్షల మందికి పైగా పాల్గొన్నట్లు అంచనా. 'ఇక నిశ్శబ్దంగా ఉండం', 'మేం మారుతున్నాం', 'రాజకీయాల నుంచి ధనాన్ని దూరంగా ఉంచాలి' అనే నినాదాలతో వాషింగ్టన్ వీధులు మారుమ్రోగాయి. రాజధానిలో పెన్సిల్వేనియా అవెన్యూ నుంచి వైట్‌హౌస్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. ట్రంప్ ఇంటర్‌నేషనల్ హోటల్ మార్గంలోనూ విద్యార్థుల ప్రదర్శన కొనసాగింది. శనివారం తెల్లవారుజాము నుంచే ఈ ర్యాలీలు ప్రారంభమై సాయంత్రం వరకూ కొనసాగాయి. అమెరికాలో సుమారు 800 నగరాల్లో ఈ ర్యాలీలు జరిగాయి. న్యూయార్క్ నగరంలోనూ విద్యార్థులు భారీ ర్యాలీలను నిర్వహించారు. 'ఆయుధాలను ఊరి తీయాలి' అనే నినాదాలతో నగరాన్ని హోరెత్తించారు. న్యూయార్క్‌లో సెంట్రల్ పార్క్ దిశగా ఈ ర్యాలీలు సాగాయి. తుపాకీ సంస్కృతికి వ్యతిరేంగా విద్యార్థులు చేసిన నినాదాలతో ఈ వీధులన్నీ మారుమ్రోగాయి. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ (ఎన్‌ఆర్‌ఎ) నుంచి ముడుపులు తీసుకున్న ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగానూ విద్యార్థులు నినాదాలు చేశారు. 'మీరు చిన్నారులకు అనుకూలంగా ఉంటారా లేక ఎన్‌ఆర్‌ఎకు అనుకూలంగా ఉంటారా' తేల్చుకోవాలని నేతలను విద్యార్థులు నిలదీశారు.



వాషింగ్టన్‌లో 5 లక్షల మందితో జరిగిన భారీ ర్యాలీ

గతంలో జరిగిన మహిళల ర్యాలీ కన్నా 'మార్చ్ ఫర్ అవర్ లివ్స్' ర్యాలీ ప్రముఖమైనదని ర్యాలీ నిర్వాహకులు పేర్కొన్నారు. నిజానికి వాషింగ్టన్‌లో వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన ర్యాలీ కన్నా ఇది భారీ ర్యాలీ అని వారు తెలిపారు. విద్యార్థుల నిర్వహించిన ర్యాలీకి మాజీ అధ్యక్షులు బారక్ ఒబామా, అతని భార్య మిచ్చెల్ ఒబామా మద్దతు ప్రకటించారు. 'దేశం యొక్క మనస్సాక్షిని మేల్కొపే విధంగా ఈ ర్యాలీ సాగిందని' వారు తెలిపారు. మరో మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్ కూడా ఈ ర్యాలీకి సంఫీుభావం ప్రకటించారు. 'ఇటీవల కాలంలో అమెరికాలో తుపాకీ సంస్కృతి విచ్చలవిడిగా పెరిగింది. గత నెలలో పార్క్‌లాండ్‌లోని ఒక పాఠశాలలో జరిగిన కాల్పుల్లోనే 17 మంది మృతి చెందారు. ఏడాది కాలంలో అమెరికాలోని అనేక పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు జరిగాయి. గత ఏడాది కాలంలో తుపాకీ సంస్కృతి కారణంగా 30 వేల మంది వరకూ హతమయ్యారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

వ్యయ బిల్లును తిరస్కరిస్తా

ట్రంప్ హెచ్చరిక

బిల్లులోని అంశాల పట్ల అసంతృప్తి

ప్రభుత్వ స్తంభన అనివార్యం?



వాషింగ్టన్ : అమెరికన్ కాంగ్రెస్ తాజాగా ఆమోదిం చిన వ్యయ బిల్లును వీటో చేస్తానని అధ్యక్షుడు ట్రంప్ బెదిరించారు. దీంతో నిధులు లేక గడువు ముగిసేలోగా ప్రభుత్వ కార్యకలా పాలు నిలిచిపోయే ప్రమాదం ముంచుకొచ్చింది. బిల్లు లోని ఇమ్మిగ్రేషన్ అంశాల పట్ల తాను చాలా అసం తృప్తితో వున్నట్లు ట్రంప్ ట్వీట్ చేశారు. 8లక్షల మంది డ్రీమర్ల గురించి బిల్లులో అసలు ప్రస్తావన లేదని, మన జాతీయ రక్షణ కోసం ఎంతగానో అవసరమైన సరిహద్దు గోడ నిర్మాణానికి పూర్తి స్థాయిలో నిధులు అందించ లేదని, వీటిపట్ల తాను చాలా అసంతృప్తితో వున్నట్లు ట్రంప్ తెలిపారు. బిల్లుపై ట్రంప్ సంతకం చేసేస్తారని వైట్‌హౌస్ ముందుగానే హామీ ఇచ్చినప్పటికీ ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. ట్రంప్ ఎందుకు ఇలా మాట్లాడారన్నది వెంటనే తెలియరాలేదు. అయితే ఆకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామం పట్ల కాంగ్రెస్ సభ్యులు పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బిల్లు ఆమోదం తర్వాత ఉభయ సభల సభ్యులు రెండు వారాల పాటు శలవులు వుండడంతో వాషింగ్టన్ వదిలి వెళ్ళారు. ట్రంప్ కూడా వారంతపు శలవులకు తన ప్రైవేట్ రిసార్ట్‌కు ఫ్లోరిడా వెళ్లాల్సి వుంది. ఈ నేపథ్యంలో ప్రత్యేక సమావేశాల కోసం కాంగ్రెస్ సభ్యులను వెనక్కి పిలిపించే అవకాశం కనిపించడం లేదని సీనియర్లు పేర్కొన్నారు.

వాణిజ్య సమాచారం మార్పిడికి అంగీకారం

అమెరికా ఆర్థిక మంత్రితో ఫోన్లో మాట్లాడిన చైనా నేత

బీజింగ్ : చైనా ఉప ప్రధాని లియూ హె శనివారం అమెరికా ఆర్థిక మంత్రి స్టీవెన్ నుచిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. వాణిజ్య అంశాలపై పరస్పరం సమాచారం తెలుపు కునేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయని అధికార వార్తా సంస్థ జిన్హువా తెలిపింది. చైనా తమ ప్రయోజనాలు కాపాడుకునేందుకు సిద్ధంగా వుందని నుచిన్‌కు లియూ స్పష్టం చేశారు. అమెరికా జరుపుతున్న దర్యాప్తు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను ఉల్లంఘిస్తోందని విమర్శించారు. చైనా-అమెరికా ఆర్థిక, వాణిజ్య సంబంధాల సుస్థిరత కోసం కలిసి కృషి చేయాలని, అందుకు చైనా సిద్ధంగా వుందని చెప్పారు. చైనా దిగుమతులపై దాదాపు 6వేల కోట్ల డాలర్ల మేరకు సుంకాలు విధిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

అమెరికన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని బీజింగ్ చౌర్యం చేస్తోందని పేర్కొంటున్న రంగాలను లక్ష్యంగా చేసుకుని ఈ చర్యలు తీసుకుంది. హార్వర్డ్‌లో విద్యనభ్యసించిన లియూ హె కీలకమైన ఉప ప్రధాని పదవికి గత సోమవారం ఎంపికయ్యారు.

సిబ్బందిని తగ్గిస్తే ఆందోళనలు

- 28న రాష్ట్ర వ్యాప్త ధర్నాలు
- ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆర్టీసి సిబ్బందిని తగ్గించేందుకు ఇచ్చిన సర్క్యును రద్దు చేయకపోతే ఆందోళనలు చేపడతామని ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు) రాష్ట్ర అధ్యక్షులు వైవి రావు, ప్రధాన కార్యదర్శి కె పద్మాకర్, అదనపు కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హనుమంతురావు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పి సుబ్రమణ్యం శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రస్తుతం 5.23గా ఉన్న స్టాఫ్ రేషియో ఫర్ బస్‌ను 5కు తగ్గించి 1910 మంది కండక్టర్లు, సిబ్బందిని తగ్గించాలని ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొదటి దశ ఆందోళనలో భాగంగా ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల వద్ద నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్ఎంయు గుర్తింపు సంఘంగా వచ్చినప్పటి నుంచి ఇప్పటికి 4483 మంది సిబ్బందిని తగ్గించారని, 500 ఆర్టీసి బస్సులను తగ్గించి 259 అద్దె బస్సులు పెంచారని పేర్కొన్నారు. ఎన్ఎంయు చీకటి ఒప్పందాలను అమలు చేసుకోవడం కోసం సిబ్బంది కుదింపు సర్క్యులర్‌ను జారీ చేశారని, దాన్ని రద్దు చేయించేందుకు ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని తెలిపారు. చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇవ్వాల్సిన 1100 ఉద్యోగాలు, మెడికల్ అన్ ఫిట్ అయిన సిబ్బంది పిల్లలకు రావాల్సిన 500 ఉద్యోగాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

దాణా స్కామ్.. డమ్కా కేసులో లాలూకు 14 ఏళ్ళు జైలు శిక్ష

లాలూకు శిక్ష ప్రకటించారు. లాలూ ప్రస్తుతం అనారోగ్య కారణాలతో రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సిబిఐ తరుపు న్యాయవాది మాట్లాడుతూ ఐపిసి సెక్షన్ల కింద ఏడేళ్ళు, పిసి సెక్షన్ కింద ఏడేళ్ళు లాలూకు మొత్తం 14 ఏళ్ళ జైలు శిక్ష పడిందన్నారు. రెండు శిక్షలను లాలూ వరుసగా అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి చెప్పినట్లు ఆయన చెప్పారు. దీనిపై లాలూ తరుపు న్యాయవాది ప్రభాత్ కుమార్ మాట్లాడుతూ రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించాలా లేక ఒక దాని తరువాత ఒకటా? అన్నది స్పష్టం కాలేదన్నారు. దీనికి సంబంధించి తీర్పు పరిశీలించాల్సి ఉందన్నారు. కాగా,. తన తండ్రి లాలూ ప్రాణాలకు ముప్పు వుందని తేజస్వి యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. తన తండ్రిపై ఏదో కుట్ర జరిగినట్లు అనిపిస్తోందన్నారు.

అంతా రాజకీయ చర్చే

విమర్శలపైనా పెద్దఎత్తున చర్చకు పెడుతున్నారు. అదే సమయంలో గుంటూరులో అతిసార వ్యాధి బారినపడి 19 మంది చనిపోతే తూతూమంత్రంగా చర్చించి వదిలేశారు. అలాగే లోకేష్‌పై పవన్ కళ్యాణ్ విమర్శలు చేస్తే దానిపై రోజంతా చర్చించారు. శాసనమండలిలో మాత్రం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అంతో ఇంతో ప్రజానుకూల అంశాలపై చర్చ జరుపుతున్నారు. వేసవిలో వచ్చే సమస్యలపై ఇంతవరకు అసెంబ్లీలో చర్చించలేదు. కరువు సమస్యలు, తదితర అంశాలపై మాట్లాడారు. రాయలసీమలో నీటి సమస్య తీవ్రమతోంది. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయి. మంచినీటి సరఫరా పెద్ద సమస్యగా ముందుకొస్తోంది. దీనిపైనా అసెంబ్లీలో కనీస చర్చ చేయడం లేదు. ప్రజల సొమ్ముతో నిర్వహిస్తున్న అసెంబ్లీలో పూర్తిగా రాజకీయ పరమైన అంశాలకు పెద్దపీట వేస్తున్నారు. పిఎంఓలోకి వెళ్లి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారనే రాజకీయ అంశాన్ని అసెంబ్లీలో చర్చ చేశారు. బిజెపికి చెందిన ఎమ్మెల్సీలు విమర్శలు చేస్తే దానిపైనా ఒకపూట మొత్తం చర్చిస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెజ్ ప్రవేశపెట్టడం మినహా మిగిలిన రోజులన్నీ వ్యక్తిగత అంశాలపైనే చర్చ జరిగింది. అరుణ్‌జైట్లీ ప్రకటనపై నాలుగు రోజులు చర్చించారు. రాష్ట్రంలో సమస్యలేమీ లేవన్నట్లు పూర్తిగా కేంద్రం ప్రకటనలే పరమార్థమన్నట్లు దానిచుట్టూనే తిరుగుతున్నారు. హోదా కావాలనడం తప్పులేదు, అదే సందర్భంలో ప్రస్తుతం ప్రజలెదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ చేయకపోవడంపైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాగునీరు, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చించాల్సి ఉన్నా ఆ పనిచేయడంలేదని మాజీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పగలు తీర్చుకునే కేంద్రంగానూ, విమర్శలకు సమాధానం చెప్పుకునే వేదికగానూ అసెంబ్లీని మార్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాజధానికి లక్ష కోట్లకు...

కేంద్రం ఇచ్చింది 1500 కోట్లే

- మంత్రి నారాయణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి మొత్తం విస్తీర్ణం 216 చదరపు కిలోమీటర్లని దీని నిర్మాణానికి రూ.1.07 లక్షల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తే కేంద్రం ఇచ్చింది కేవలం రూ.1,500 కోట్లు మాత్రమేనని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు. శాసనసభలో 'అమరావతి రాజధాని నగరాభివృద్ధి' అంశంపై సభ్యులు నోటీసు ఇవ్వడంతో శుక్రవారం స్పీకర్ చర్చకు అనుమతిచ్చారు. చర్చకు మంత్రి సమాధానమిస్తూ కేంద్రానికి పరిపాలనా నగర నిర్మాణానికి ప్రతిపాదనలతోపాటు, కేటాయించిన రూ.1,500 కోట్లకు యుసిలను అదించినట్లు చెప్పారు. ఈ విషయంలో బిజెపి నాయకులు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. ఎమ్మెల్యేలకు 258 అపార్టుమెంట్‌లు, ఐఎఎస్, గెజిటెడ్, నాన్ గెజిటెడ్, నాల్గవ తరగతి ఉద్యోగులకు విడివిడిగా అపార్టుమెంట్‌ల నిర్మాణం పనులు ప్రారంభించామన్నారు. 2019 జనవరి నాటికి వీటిని నివాసముండేందుకు అనుకూలంగా సిద్ధం చేస్తామన్నారు. 1,260 ఎకరాల భూమిని వివిధ సంస్థలకు కేటాయించామని, వీటితో 22వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పారు. 24 అంతర్గత రోడ్ల నిర్మాణాల పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందుకు రూ.10,375 కోట్లు వ్యయం అవుతుందని చెప్పారు. కొండవీటి, పాల వాగుల ముంపు సమస్య నివారణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. సిఎం నివాసం 46 అంతస్తులతో డిజైన్ ఖరారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం నిర్మించిన సచివాలయంలో శాసనసభలో సహా ఆరు భవనాలు జి+7 నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించామని, భవిష్యత్తులో మరో 6 అంతస్తుల నిర్మాణానికి అవకాశం ఉందన్నారు. వీటికి రూ.484 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ముందు బిజెపి ఫ్లోర్‌లీడర్ విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ 100 లక్షల ఎస్ఎఫ్‌టి కట్టడాలకు మార్కెట్ రేటు ప్రకారం 2 వేల కోట్లు సరిపోతుందని, అటువంటిది లక్ష కోట్లు ఎందుకుని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు మృణాళిని, చాంద్‌బాషా, బోండా ఉమామహేశ్వరరావు, శ్రావణ్‌కుమార్‌లు ఈ అంశంపై చర్చలో ప్రసంగించారు.



రాజధాని ఆకృతలను స్పీకర్ కోడెలకు వివరిస్తున్న మంత్రి నారాయణ

కనీస వేతనాలు సవరణ కోసం తెలుగు రాష్ట్రాలపై హైకోర్టులో పిల్స్

ప్రజాశక్తి - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనీస వేతనాలను సవరించక పోవడాన్ని తప్పుపడుతూ హైకోర్టులో రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలను సవరించాలని, ఈ విధంగా చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రజాహిత వ్యాజ్యాల్లో పిటిషనర్లు పేర్కొన్నారు. కనీస వేతన సవరణలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని ఎపి మల్టీపుల్ కాంట్రాక్టర్స్ లేబర్ యూనియన్ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు పిల్ దాఖలు చేశారు. 2005లో కార్మికుల కనీస వేతన సవరణ జరిగిందని, సుప్రీంకోర్టు కూడా కనీస వేతన సవరణ చేయాలని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వ్యాజ్యంలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో పిల్ దాఖలు చేయాల్సి వచ్చిందని వివరించారు. ప్రతివాదులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి, కార్మిక శాఖ కమిషనర్‌లను ప్రతివాదులు చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాల చట్టాన్ని సవరించలేదని తప్పుపడుతూ హైదరాబాద్‌కు చెందిన తెలంగాణ రీజినల్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి పావువెల్లి జీవన్‌రావు మరో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. 1948లో తెచ్చిన చట్టాన్ని సరిగ్గా అమలు చేయడం లేయకపోవడమే కాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన సవరణ చేయలేదని వ్యాజ్యంలో పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలను అధ్యయనం చేసేందుకు అధికారిక కమిటీ లేదా సబ్ కమిటీ ద్వారా నివేదిక తెప్పించుకుని నిర్ణయం తీసుకోవాలనే చట్ట నిబంధనల్ని సర్కార్ తుంగలోకి తొక్కిందన్నారు. రెండేళ్లకోసారి వేతన సవరణ చేయాలనే నిబంధన అమలు జరిగే హైకోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 2014లో సలహా కమిటీ చేసిన 34 ప్రతిపాదనలను అమలు చేయకపోగా మరో రెండేళ్లకు ఇంకో కమిటీ వేసిందని, ఈ కమిటీ తొమ్మిది ప్రతిపాదనలు చేసినా ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. కార్మిక శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్లను ప్రతివాదులుగా చేశారు.

నిరుద్యోగ భృతి ఇస్తే... మేనిఫెస్టో వంద శాతం అమలు చేసినట్లే...

బలహీన వర్గాల అభ్యన్నతే ప్రభుత్వ లక్ష్యం

శాసనసభలో మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే సంక్షేమమని, నిరుద్యోగ భృతి తప్ప మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి ఒక్క హామీని అమలు చేశామని స్పష్టం చేశారు. శనివారం శాసన సభలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా - శిశు సంక్షేమంపై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన గత కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. పదేళ్ల కాంగ్రెస్ హయాంలో ఏటా రూ.750 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఖర్చు చేస్తే...తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఏటా 3,216 కోట్ల చొప్పున ఖర్చు చేసిందన్నారు. విద్యార్థులకు ప్రతినెలా ఒకటో తేదీనే స్కాలర్‌షిప్పులు అందజేస్తున్నామని చెప్పారు. కొత్తగా 65 గురుకులాలను మంజూరు చేశామన్నారు. బిసి స్టడీ సర్కిల్‌లను పటిష్టం చేయడానికి రూ.30 కోట్లు బడ్జెట్ ప్రతిపాధించడం జరిగిందన్నారు. విదేశీ విద్య పేరుతో రూ.10 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. ఆధరణ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అటకెక్కిస్తే రూ.750 కోట్లతో మళ్లీ ఆ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : మంత్రి ఆనందబాబు

మైనార్టీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. వైఎస్ఆర్ హయాంలో 5 ఏళ్లలో రూ.580 కోట్లు ఖర్చు చేస్తే...తెలుగుదేశం ప్రభుత్వం నాలుగేళ్లలో రూ.2,445 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఈ ఏడాది కూడా మైనార్టీల సంక్షేమానికి రూ.1107 కోట్లు కేటాయించామని చెప్పారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి పరిటాల సునీత

మహిళా-శిశు సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పరిటాల సునీత తెలిపారు. మహిళలలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో డ్వాక్రా సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. చంద్రన్న పెళ్లి కానుక, గర్భిణిలకు అమృత హస్తం, పిల్లలకు బాలమృతం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని మహిళలు-పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గిరి గోరుముద్దలు పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

రాజా వారి చేపల చెరువు

రాష్ట్రంలో భారీ ఫిష్ స్కాం!

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో ఈ రుణాలు తీసుకున్నట్లు గుర్తించారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఈ పరంపరను కొనసాగించినట్లు రూఢీ అవుతోంది. ఐడిబిఐ జనరల్ మేనేజర్ బట్టు రామారావును శనివారం సర్వీసు నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఐడిబిఐ జోనల్ జనరల్ మేనేజర్ ధనుంజయ్ ఇచ్చిన ఫిర్యాదుపై సిబిఐ దర్యాప్తు చేసి కుంభకోణాన్ని వెలుగులోకి తేవడానికి తోడ్పడింది. తొలి ఫిర్యాదు మాత్రం మంజునాథ్‌పాయ్ (హైదరాబాద్ ఐడిబిఐ సీనియర్ రీజనల్ హెడ్) అనుమానంతో బ్యాంకులో 'మాసివ్ ఫ్రాడ్' జరిగినట్లు గుర్తించి సిబిఐకి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

ఎలా తీసుకున్నారు...?

గుంటూరు ఐడిబిఐ రిలేషన్‌షిప్ మేనేజర్ (ఏజీఎం) చంద్రశేఖర్ చెన్నప్ప 2010-12 మధ్య కాలంలో అక్కడ పనిచేసినప్పుడు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుపై రుణాల పేరుతో చెరువుల నిర్మాణానికి గానూ 35 మందికి రూ.8కోట్లు రుణాలుగా మంజూరు చేశారు. గుండూరి మల్లికార్జునరావు అనే బ్రోకర్ చేపల చెరువుల నిర్మాణానికి రుణాలు కావాలంటూ బ్యాంకులో సంప్రదించగా ఆయన వద్ద సరైన పత్రాలు తీసుకోకుండా ఈ రుణాలను అందజేసినట్లు వెల్లడైంది. కూలీలు, ట్రక్ డ్రైవర్ల పేర్లతో ఈ రుణాలన్నీ వివిధ బ్రాంచీల్లో తీసుకున్నట్లు దర్యాప్తు తేలింది. అన్ని చోట్లా ఇదే తంతు నడిచింది. మొత్తం 220 మంది పేర్లతో తప్పుడు పత్రాలతో ఈ రుణాలను మంజూరు చేశారు. 42 మంది వ్యక్తులు, అధికారులు కీలకంగా వ్యవహరించ డంతో వీరందరిపైనా కేసులు పెట్టారు.

ఈ కుంభకోణం ఎలా బయటపడింది...?

2009 సంవత్సరం నుంచి ఐడిబిఐల్లో రుణాలు తీసుకున్న ఈ వ్యక్తులు ఏ ఒక్కరి నుంచీ ఒక్క పైసా కూడా రీ పేమెంట్ జరగకపోవడంతో హైదరాబాద్, విశాఖపట్నం ఐడిబిఐలో తొలుత అనుమానం వచ్చినట్లు తెలిసింది. వైజాగ్‌కు చెందిన డికె.సాహూ అనే వ్యక్తి (మయూరి అపార్ట్‌మెంట్స్ ప్లాంట్ నెంబరు 101, డచ్‌హౌస్ బీచ్‌రోడ్డు) కూడా దీంట్లో రుణం తీసుకుని సొంత ఖాతాలోకి మళ్లించుకున్న వైనం బయటపడడంతో విశాఖ సిబిఐ అధికారులు రంగంలోకి దిగారు. ఈ విధంగా అమలాపురం, భీమవరం, అత్తిలి, కాకినాడ, హుండీ తదితర చోట్ల ఐడిబిఐ రుణాలు నొక్కేశారు. నెలనెలా డబ్బులు ఏళ్లతరబడినా చెల్లించకపోవడంతో చేపల చెరువుల ఏర్పాటు చేసినట్లు పత్రాల్లో చూపిన చోట్లకు బ్యాంకు ఫీల్డు అధికారులు తాజాగా వెళ్లడంతో అక్కడ చేపల చెరువులు, సీడ్ కేంద్రాలు అనేవే లేవు. దీంతో ఒక్కసారిగా రెండు రాష్ట్రాల్లో సిబిఐ అలర్డ్ అయ్యింది.

ఆయా కాలాల్లో పనిచేసిన వారిపైనా వేటుకు రంగం

2009 సంవత్సరం నుంచి 2012 మధ్య కాలంలో పనిచేసిన బ్యాంకు అధికారుల పాత్రపైనా సిబిఐ విచారణ చేపట్టింది. రీ పేమె ంట్లు జరగని వైనం, ఆయా సంవత్సరాల్లో అధికారుల నిర్లక్ష్యంపై ఐడిబిఐ నుంచి నివేదిక తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. చేపల చెరువుల కుంభకోణం వ్యవహారం వెలుగులోకి రావడంతో గ్రూపు మెంబర్లుగా చేరి రుణాలు పొందిన వైనా లన్నిటిపైనా ప్రభుత్వాలు దృష్టిసారించాల్సిన అవసరం తాజా స్కాంతో ఏర్పడిందని చెప్పక తప్పదు.

'టాక్సీవాలా' సైన్స్ ఫిక్షన్


విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'టాక్సీవాలా'. జిఏ 2, యువి పిక్చర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. శుక్రవారం ఈ చిత్రానికి సంబంధించి టాక్సీవాలా ఫస్ట్‌గేర్ పేరుతో చిన్న వీడియోను విడుదల చేశారు. శనివారం ఫస్ట్‌లుక్‌ను ఆవిష్కరించారు. ఎస్ కె ఎన్ నిర్మిస్తున్నారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. మే 18న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. ఈ చిత్రం మొదటి లుక్‌ను శనివారం చిత్ర యూనిట్ విడుదల చేసింది. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నాం. ఆద్యంతం కామెడీగా ప్రేక్షకుల్ని నవ్విస్తూ థ్రిల్ చేస్తుంది. 'అర్జున్ రెడ్డి'లో విజయ్ దేవరకొండలోని ఓ కోణాన్ని చూశారు. ఇందులో మరో కోణాన్ని చూస్తారు' అని తెలిపారు.


ఆకాశ్ పూరి

మే 11న 'మెహబూబా'

పూరిజగన్నాథ్ ప్రస్తుతం తన కుమారుడు ఆకాష్ పూరి హీరోగా 'మెహబూబా' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. చిత్రీకరణ మొత్తం పూర్తిచేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. 1971 ఇండియా, పాకిస్థాన్ యుద్ధ నైపథ్యంలో నడిచే ప్రేమ కథగా ఉండనున్న ఈ సినిమాలో నూతన నటి నేహా శెట్టి కథానాయకిగా నటిస్తోంది. ఈ చిత్రాన్ని మే 11న వేసవి కానుకగా విడుదల చేయనున్నారు. నిర్మాత దిల్ రాజు విడుదల హక్కుల్ని సొంతం చేసుకున్నారు. పూరి జగన్నాథ్ టూరింగ్ టాకీస్ బ్యానర్‌పై ఆయనే స్వయంగా నిర్మించారు. సందీప్ చౌత స్వరాలు సమకూరుస్తున్నారు. ఇటీవలే విడుదలైన చిత్ర టీజర్‌కు కూడా మంచి స్పందన లభించిందని పూరి తెలిపారు.


వెంకట్ కుంచం, రాఘవేంద్రరావు, శివాని, అడవి శేష్, ఎస్.ఎస్. రాజమౌళి, కృష్ణం రాజు, శ్యామలాదేవి, జీవిత, శివాత్మిక, రాజశేఖర్

రాజశేఖర్ కుమార్తె తొలి సినిమా

చేతన్‌భగత్ రచించిన '2 స్టేట్స్' నవల ఆధారంగా హిందీలో '2 స్టేట్స్' సినిమా తీసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమాను తెలుగులో అదే పేరుతో రీమేక్ చేస్తున్నారు. రాజశేఖర్ తనయ శివానీ మొదటి చిత్రమిది. అడవి శేష్ హీరోగా చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ శనివారం అన్నపూర్ణ స్టూడియోలో సినీ ప్రముఖ సమక్షంలో లాంఛనంగా ప్రారంభమైంది. అనూప్ రూబెన్స్ బాణీలు సమకూరుస్తున్నారు. లక్ష్య ప్రొడక్షన్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ఎం.ఎల్.వి.సత్యనారాయణ నిర్మిస్తున్నారు. వెంకట్ కుంచం దర్శకుడు. పూజా కార్యక్రమాల అనంతరం ముహూర్తపు సన్నివేశానికి ఎస్.ఎస్.రాజమౌళి క్లాప్ ఇచ్చారు. కృష్ణంరాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. కె.రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. కోడి రామకృష్ణ, వి.వి.వినాయక్, టి.సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాత ఎం.ఎల్.వి.సత్యనారాయణ మాట్లాడుతూ 'ఈ సినిమాను మూడు షెడ్యూల్స్‌లో పూర్తి చేస్తాం. మొదటి షెడ్యూల్‌ను ఏప్రిల్ 5 నుండి 19 వరకు హైదరాబాద్‌లో చేస్తాం. రెండో షెడ్యూల్‌ను మే నెలలో కోల్‌కతాలో చేసి, మూడో షెడ్యూల్‌ను అమెరికాలో ప్లాన్ చేస్తున్నాం" అని తెలిపారు. అడివి శేష్ మాట్లాడుతూ " ఈ కథతో పూర్తిగా జర్నీ చేశా. హిందీలో మూడుసార్లు చూశా. ఎప్పటి నుంచో ఇలాంటి కథలో నటించాలనుకుంటున్నా. ఈ సినిమాతో ఆ కోరిక తీరబోతుంది. మంచి టీమ్ కుదిరింది. శివానీతో నటించడం హ్యాపీగా ఉంది" అని అన్నారు.

దర్శకుడు వెంకట్ మాట్లాడుతూ "ఓ కథని అడాప్ట్ చేసుకుని సినిమా చేయడం అంత సులువు కాదు. '2 స్టేట్స్' స్క్రిప్ట్‌పై చాలా వర్క్ చేశా. రచయితలు మధు శ్రీనివాస్, మిథున్ చక్రవర్తి చాలా సహకరించారు. అనూప్ ఇప్పటికే మూడు అద్భుతమైన ట్యూన్స్ ఇచ్చారు. అందరం కష్టపడతామ'ని తెలిపారు.

ఇంతలో ఎన్నెన్ని వింతలో


నందు

నందు, సౌమ్య వేంగోపాల్, పూజా రామచంద్రన్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కుతోన్న సినిమా 'ఇంతలో ఎన్నెన్ని వింతలో'. హరహర చలన చిత్ర సమర్పణ. ఎస్ శ్రీకాంత్ రెడ్డి, రామమోహన రావు ఇప్పిలి నిర్మాతలు. వరప్రసాద్ వరికూటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకొని ఏప్రిల్ ఆరో తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత రామమోహన రావు మాట్లాడుతూ 'ఇటీవలే ఈ చిత్రం పాటలు ఎఫ్ ఎం ద్వారా విడుదల చేశాం. మూడు గీతాలు బాగున్నాయంటున్నారు. నలుగురి మధ్య ఉత్కంఠభరితంగా సాగే కథ. సినిమా చాలా బాగొచ్చింది.. ఆడియోన్స్‌కు ఫ్రెష్ ఫీల్ కలుగుతుంది' అని అన్నారు. దర్శకుడు వరప్రసాద్ వరికూటి మాట్లాడుతూ 'ఇది నా మొదటి చిత్రం. కథ, స్క్రీన్ ప్లే ఈ చిత్రంలో హైలైట్‌గా నిలుస్తాయి. ఆరోగ్యకరమైన గార్డెన్ నుంచి ఒక ఫ్రూట్ బయటకు వస్తే ఎలా ఫీల్ అవుతారో ఆ ఫ్రెష్ ఫీల్‌ను సినిమా చూస్తున్నప్రేక్షకులు అనుభవిస్తారు' అని తెలిపారు.


మేం పెళ్లికి రెడీ!

చిత్రసీమలో తారలు పెళ్లి కబుర్లు ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్నాయి. అన్నీ ప్రేమ వివాహాలే కావడం విశేషం. అది అటు బాలీవుడ్, ఇటు దక్షిణాది చిత్రసీమల్లో కూడా తారల ప్రేమకథలు నిత్యం ఉంటూనే ఉన్నాయి. కొందరు అందరికీ చెప్పాక పెళ్లి చేసుకుంటున్నారు. మరికొందరు రహస్యంగా కానిచ్చేస్తున్నారు. మొన్న విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వివాహం ఆర్భాటంగానే జరిగింది. నిన్న శ్రియ, ఆడ్రూస్ వివాహం స్నేహితులు, దగ్గర బంధువుల సమక్షంలో నిర్వహించారు. ఇలియానా అయితే నీబోనేను వివాహం చేసుకున్నాక చేసుకున్నామట్టు చెప్పింది. ఇప్పుడు తాజాగా దక్షిణాదిలో నయనతార, బాలీవుడ్‌లో సోనమ్ కపూర్ వివాహానికి సిద్ధమవుతున్నారు. వీరిద్దరి వివాహం అటుఇటుగా మే, జూన్‌లో ఉండొచ్చు. దానికి వాళ్లు చేసిన ప్రకటనలు, దిగిన ఫొటోలే సాక్ష్యాలు.

కాబోయే భర్తకు ధన్యవాదాలు


నయన తార

నయనతార ప్రేమకథలు చాలానే ఉన్నాయి. అందులో శింబూ, ప్రభుదేవాతో వివాహం వరకూ వచ్చాయి. కానీ కారణం ఏమైనా పెళ్లి పీటలు ఎక్కలేదు. ఆ ప్రేమకథలు ముగిశాక చాలా కాలం తర్వాత రెండు మూడేళ్లుగా నయన తమిళ దర్శకుడు విఘ్నేశ్ శివన్‌తో ప్రేమాయణం నడిపుతోంది. ఈ విషయం నయన నేరుగా చెప్పకపోయినా విఘ్నేశ్‌తో విహార యాత్రలు, పుట్టిన రోజు వేడుకలు విదేశాల్లో నిర్వహించినప్పుడు దిగిన ఫొటోలు సామాజిక మాధ్యమం ద్వారా పంచుకున్నాయి. దీంతో చెప్పకనే చెప్పినట్టు అందరూ అర్థం చేసుకున్నారు. ప్రతి ఫొటో విఘ్నేశ్ ట్విట్టర్ ఖాతా నుంచే రావడం, వెంటనే కొన్ని వార్తలు ప్రచారం కావడం వంటివి వచ్చినప్పుడు నయన అవును? అని కానీ, కాదు? అని కానీ చెప్పలేదు. ఇప్పుడు ఈ విషయాన్ని పరోక్షంగా తానే స్వయంగా వెల్లడించింది. చెన్నైలో ఓ మీడియా సంస్థ అవార్డుల వేడుకను నిర్వహించింది. 'ఎక్సలెన్స్ ఇన్ ఎంటర్‌టైన్‌మెంట్' అవార్డును నయన తార అందుకుంది.


నయనతార, విఘ్నేశ్ శివన్

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ 'నన్ను నిరంతరం ప్రోత్సహిస్తున్న మా అమ్మ, నాన్న, సోదరుడికి, నాకు కాబోయే భర్తకు ధన్యవాదాలు. ఇప్పటి వరకు నేను పాల్గొన్న అవార్డుల కార్యక్రమానికి, ఈ కార్యక్రమానికి చాలా తేడా ఉంది. ఇక్కడ నా చుట్టూ ఉన్న మహిళలు సాధించిన విజయం నాలో మరింత స్ఫూర్తిని నింపింది' అని చెప్పి విఘ్నేశ్ తనకు కాబోయే భర్త అని ప్రకటన చేయకనే చేసింది.

జెనీవాలో సోనమ్ కపూర్ వివాహం



బాలీవుడ్ ప్రముఖ కథానాయిక సోనమ్ కపూర్ కూడా పెళ్లి పీటలెక్కబోతుంది. బాలీవుడ్ సోర్సెస్ నిజమైతే మేలో సోనమ్‌కు తన బాయ్‌ఫ్రెండ్, వ్యాపారి ఆనంద్ అహూజాతో వివాహం జరగనుంది. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ తరహాలోనే విదేశాల్లో వీరిద్దరూ ఒక్కటయ్యేందుకు వేదికను ఎంపిక చేసుకున్నట్టు తెలిసింది. జెనీవాలో వీళ్ల పెళ్లి చేసుకోబోతున్నారట. ఈ పనులను ముంబాయికి చెందిన ఓ వెడ్డింగ్ ప్లానర్ సంస్థ చూస్తోంది. జెనీవాలో వివాహం వేదిక ఎక్కడ? పెళ్లి ఎప్పుడు? అక్కడకు విమాన టికెట్ ఏర్పాటు వంటి పనులు ఇప్పుడు జరుగుతున్నాయి. సోనమ్ తండ్రి అనిల్ కపూర్ స్వయంగా ఈ వేడుకకు అతిథులను ఆహ్వానిస్తున్నారు. సంగీత్, మెహందీ నిర్వహించనున్నారు. అనంతరం హిందూ పద్ధతుల్లో వీరి వివాహం జరగనుంది. ఈ వివాహానికి ముందు జరిగే నిశ్చితార్థానికి తన కుటుంబానికి బాగా కావాల్సిన వారిని మాత్రమే అనిల్ కపూర్ ఆహ్వానిస్తున్నారు. దానికి వేదిక ఎక్కడ అన్నది ఇంకా నిర్ణయించలేదు.


ఆనంద్ ఆహూజా, సోనమ్ కపూర్

వినోద ప్రధాన చిత్రాలే తీస్తా

- ఉపేంద్ర మాధవ్

"ఎం.ఎల్.ఎ' పొలిటికల్‌గా ఉండదని ముందే చెప్పాం. మా దృష్టిలో అసెంబ్లీకి వెళ్ళడం అనేది పొలిటికల్. ప్రతిపక్షాలు కూడా లేవు. అందుకే పొలిటికల్ సినిమా కాదని అన్నాం. అయితే కథ ప్రకారం కొంచెం పొలిటికల్ టచ్ అనేది ఉంది' అని ఆ చిత్రం దర్శకుడు ఉపేంద్ర మాధవ్ చెప్పారు. కల్యాణ్ రామ్, కాజల్ హీరో హీరోయిన్లుగా రూపొందిన ఈ సినిమా శుక్రవారం విడులయింది. ఈ సందర్భంగా దర్శకుడు శనివారం మీడియాతో మాట్లాడారు.



- ఈ చిత్రాన్ని చూసినవారంతా చాలా బాగుందనే ప్రశంసించారు. నిర్మాతలు సేఫ్‌గా ఉన్నారు. ముఖ్యంగా నైజాం, గుంటూరు, ఓవర్‌సీస్‌లోనూ కలెక్షన్లు బాగున్నాయి. తదుపరి సినిమాను కూడా ఈ బేనర్‌లో చేయాలనుకుంటున్నా. ఏ చిత్రం చేసినా వినోదం ప్రధానంగా ఉండేలా చూసుకుంటాను.
- చిత్రరంగంలోకి దర్శకుడు కావాలని కోరికతో వచ్చినా రచయితగా గుర్తింపు రావడంతో ఆ దిశగా పలు చిత్రాలకు పనిచేసి తొలిసారి కల్యాణ్ రామ్ చిత్రంతో దర్శకునిగా పని చేసేఅవకాశం వచ్చింది.
- నా సోదరుడు మాధవ్ సినిమారంగంలోకి రావడానికి ఎంతో సహకరించారు. ఆయన లేనిదే ఇక్కడ ఉండేవాడినికాదు. అందుకే దర్శకుడిగా ఉపేంద్ర మాధవ్ అని పేరు వేయించాను. దర్శకుడు కావాలనే ఈ రంగంలోకి వచ్చాను. ప్రియదర్శిని రామ్ తీసిన రెండు సినిమాలకు దర్శకత్వ శాఖలో పనిచేశాను. ఆయనతో కలిసి పలు కార్పొరేట్ యాడ్స్ కూడా చేశాను. ఆ తర్వాత స్వయంగా కొన్ని నేనే చేశాను. రెండేళ్ళు గ్యాప్ వచ్చింది. ఆ సమయంలో సాయి అనే స్నేహితుని ద్వారా శ్రీనువైట్ల 'దూకుడు' సినిమాకు రచయితగా పనిచేసే అవకాశం వచ్చింది. అలా 'బ్రూస్‌లీ' వరకు పనిచేశాను. నాలో రచయిత ఉన్నాడని గ్రహించిన కొందరు వారి వారి సినిమాలకు పనిచేసేలా అవకాశాన్ని కల్పించారు. మోహన్‌బాబు బేనర్‌లోనూ పనిచేశాను.
- కథా రచయితగా పనిచేయడంతో ఎక్కువసార్లు షూటింగ్ స్పాట్‌కు వెళ్లి.. అక్కడ పరిశీలించేవాడ్ని. అలా దర్శకత్వం చేయడానికి మార్గం దొరికింది. గ్యాప్‌లో కొన్ని కథలు రాసుకున్నాను. 'పటాస్' సినిమాకు పనిచేసేటప్పుడు కల్యాణ్ రామ్‌తో ఏర్పడిన పరిచయంతో ఏదైనా కథ ఉంటే చెప్పు చేద్దామనేవారు. అలా వచ్చిన అవకాశమే 'ఎం.ఎల్.ఎ.'
- శ్రీనువైట్ల సినిమాలకు పనిచేసినా ఆయన ముద్ర అనేది నాపై లేదు. బ్రహ్మానందాన్ని బకరా చేయడమనేది ఇందులో ఉండదు. నాకంటూ ఒక శైలిలో ఉంటుంది. .
- టైటిల్ రావడానికి ఓ కారణం ఉంది. హీరో పాత్ర రీత్యా మంచి లక్షణాలున్న అబ్బాయి. ఇది మొదటి భాగం. రెండో భాగంలో ఏదైనా ఛాలెంజ్‌గా అనిపించాలి. అమ్మాయి ప్రేమ కోసం కుర్రాడు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవడం మామూలే. కానీ ఇక్కడే చాలా ప్రత్యేకంగా ఉండాలి. అందుకే 'నువ్వు వస్తానంటే నేనొద్దంటానా' అనేది రిఫరెన్స్ తీసుకున్నా. ఫారిన్‌లో ఉన్న అబ్బాయి.. పొలంలో పంట పండించి గెలిస్తేనే.. ప్రేమ దక్కుతుంది. దాన్ని బేస్ చేసుకుని ఎం.ఎల్.ఎ.గా తనకు తెలియని కోణంతో సవాల్‌గా స్వీకరించి ఎలా సాధించాడనేది సెకండాఫ్‌ను మార్చా. మొదట్లో సెకండాఫ్ వేరేగా రాసుకున్నా. దానికంటే ఇదే పవర్‌ఫుల్‌గా ఉందని కల్యాణ్ రామ్‌కు చెప్పడంతో ఆయన చాలా బాగుందని ఓకే చేశారు.

'నర్తనశాల'లో మెహ్రీన్


మెహ్రీన్

సాధారణంగా ఒక సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడితే ఆ ప్రభావం అటు దర్శకుడు, ఇటు హీరో, హీరోయిన్లపై పడుతుంది. మళ్లీ కొత్త సినిమా చేయడానికి దర్శకుడు, హీరో చాలా ఆలోచిస్తారు. కథానాయిక విషయంలో అవకాశాలు తగ్గుతాయి. మెహ్రీన్ గత ఏడాది తమిళంలో ఒకటి తెలుగులో 'కేరాఫ్ సూర్య', 'జవాన్' చిత్రాలు చేసింది. ఈ రెండు సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఈ ప్రభావం మెహ్రీన్ పడుతుందని, అవకాశాలు తగ్గుతాయని అందరూ అనుకున్నారు. కానీ ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టినా ఆమె నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి. అంతేకాదు అవకాశాలు చేజార్చుకోకుండా ఉండేందుకు చాలా స్లిమ్‌గా అవడానికీ శ్రమించింది. అందుకే ఇప్పుడు మరో ఛాన్స్ వచ్చింది. నాగశౌర్య హీరోగా చేస్తున్న 'నర్తనశాల'లో కథానాయికగా ఎంపికైంది. మొన్నామధ్య విజయ్ దేవరకొండ హీరోగా చేస్తున్న 'నోటా' చిత్రంలో ఆమెనే కథానాయికగా తీసుకుందా చిత్రబృందం.

బసవతారకంగా విద్యాబాలన్!



నందమూరి తారక రామారావు భార్య బసవతారకంగా విద్యాబాలన్ చేయబోతుందా? అంటే అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. ఎన్టీఆర్ జీవిత చరిత్రను సినిమాగా దర్శకుడు తేజ తెరకెక్కింబోతున్న విషయం తెలిసిందే. బాలకృష్ణ ఎన్టీఆర్‌గా కనిపించబోతున్నారు. బసవతారకం పాత్రలో విద్యాబాలన్‌ను చేయించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే తేజ ఆమెను కలసి కథను వివరించారు. ఈ చిత్రంలో చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించింది. అందుకని ఈ సినిమా మొత్తం స్క్రిప్ట్‌ను పంపించాలని కోరిందట విద్యా. రెండు మూడు రోజుల్లో ఆమె తుది నిర్ణయం వెలువడనుంది. ఈ సినిమాను ఈనెల 29న రామకృష్ణ స్టూడియోస్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు.





రంగుల్లోనే హొంగు

రకరకాల హెయిర్ స్టైల్స్‌ను ఫాలో అవడం, వాటికి రంగులు వేయడం, డ్రెస్సుకు తగ్గ రంగులు వేస్తూ ఫ్యాషన్‌కే దిమ్మతిరిగేలా చేయడం మన యూత్‌కే చెల్లు. అది బాగా నప్పుతుందనటంలోనూ ఎలాంటి సందేహమూ లేదు. ట్రెండ్ అనగానే మనవాళ్లకు అలాంటి-ఇలాంటి లెక్కలేమీ ఉండవు. అది ఏదైనా సరే వారికనుగుణంగా అనిపించినా, ఏ కొంచెం నచ్చేసినా వాడినే ఫ్యాషన్ ప్రపంచంలో ట్రెండ్ చేస్తున్నారు. దానిలో భాగంగానే గడ్డానికి రకరకాల రంగులేస్తూ, కొత్తకొత్త ఫ్యాషన్లను ఈ కాలానికి పరిచయం చేస్తున్నారు. ఆ విశేషాలేంటో... ఈ గెడ్డం గ్యాంగ్ కథేంటో ఓసారి చూసొద్దాం పదండి.

ట్రెండ్‌ని ఫాలో అవటం పాతరోజుల పద్ధతి. ఇప్పుడు సీన్ మారిపోయింది. యూత్ వరసయితే మరీ మారిపోయింది. ఒకరిని ఫాలో అయ్యే రోజుల కథ ఎప్పుడో కంచికి చేరింది. ఎప్పటికప్పుడు యూతే సరికొత్తగా ట్రెండ్ సెట్ చేస్తున్నారు. హెయిర్ కలర్ నుంచీ సాక్సుల వరకూ హెయిర్ స్ప్రేల నుంచీ షూపాలిష్ వరకూ ఏ రోజుకారోజు కొత్తకొత్తగా అప్డేట్ అయిపోతూనే ఉన్నారు. ఇక కాలేజ్ పిల్లల సంగతి ప్రత్యేకంగా చెప్పేదేముంది.. వాళ్లే ఫ్యాషన్ ప్రపంచానికి రారాజులు.

సీన్ మారింది

కాలం ఎప్పుడూ ఒకేలా ఉంటే పెద్దగా కిక్ ఏముంటుంది? అందుకే కుర్రకారు, కొత్తగా ఆలోచిస్తారు. సరికొత్త దారుల్లోకి అప్పటి కాలాన్ని వేలు పట్టుకుని నడిపిస్తారు. ఇదివరకు ఎక్కువ మంది యువత గడ్డాన్ని పెద్దగా ఇష్టపడేవాళ్లు. ఇష్టపడే కొద్దిమందీ, బాగా పెంచిన గెడ్డంతో, అప్పటికే ఉన్న ఏ రెండో, మూడో స్టైల్స్‌లో మాత్రమే కనపడేవారు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది బాస్. యువతంతా గెడ్డాన్ని విపరీతంగా ప్రేమిస్తున్నారు. దాన్ని సరైన షేప్‌లో ఉంచేందుకు కాసిన్ని డబ్బులతో పాటు, కొంత సమయాన్నీ వెచ్చిస్తున్నారు. ఎప్పటికప్పుడు తాజా లుక్‌తో కనబడి.. మెప్పించేందుకు చాలానే తిప్పలు పడిపోతున్నారు. అలా అలా ఈ మధ్యకాలంలో చాలా త్వరగా ఫ్యాషన్ ప్రపంచంలో గెడ్డం తీరు మారిపోయింది. రకరకాల కొత్తకొత్త లుక్స్ అన్నీ గెడ్డాల మీదకెక్కుతున్నాయి.

మెట్రోసిటీలను.. దాటేసి


ముందుగా ఈ ట్రెండ్ మెట్రోపాలిటన్ సిటీల్లో మొదలైంది. అలా అక్కడి నుండి పారి నగరాల వరకూ, అక్కడి నుంచి చిన్నచిన్న పట్టణాలకూ చేరింది. గెడ్డానికి రంగులేసేందుకు, ఇప్పుడు అన్ని ప్రాంతాల్లోని యువతా తెగ ఇష్టం చూపిస్తున్నారు. అప్పటికే ఫేమస్ అయిన బ్యూటీపార్లర్లు, సెలూన్లే వీటిని మొదటిసారిగా పరిచయం చేశాయి. గెడ్డానికి విభిన్న రంగులు వేస్తున్న ఈ ట్రెండ్ చాలాకాలం ముందే ఆడవారి ఫ్యాషన్ ప్రపంచంలోకి వచ్చేసింది. డిఫ్రెంట్ డిఫ్రెంట్ రంగులతో హెయిర్ స్టైల్‌ని అదరగొట్టిన ట్రెండ్ ముందు అమ్మాయిలతోనే మొదలైంది. ఆ తర్వాత, అబ్బాయిల హెయిర్‌కూ, అక్కడి నుంచి గెడ్డానికీ వచ్చేసింది. అదే నేడు హెయిర్‌స్టైల్స్ స్థానంలో ఫ్యాషన్ కొత్త పుంతలు తొక్కి, గెడ్డానికి చేరింది.

రంగురంగుల నయా ట్రెండ్

ఇప్పుడు గెడ్డానికి రంగులు వేయడమే నయా ఫ్యాషన్‌గా మారింది. దీనిలోనూ రకరకాల మోడల్స్ ఉన్నాయి. ముందు కావాల్సిన షేప్‌లో గెడ్డాన్ని ట్రిమ్ చేస్తారు. దానికి ముందే తమకిష్టమైన రంగులను ఎంచుకుంటారు.



చాలావరకూ ఎవరికి ఏ కలర్ నప్పుతుందో హెయిర్‌స్టైలిస్టే చెప్పేస్తాడు. కొన్నిసార్లు మొత్తానికి ఒకే రంగు, మరికొన్నిసార్లు, రకరకాల రంగులూ వాడతారు. మొహానికి తగ్గట్టూ, ట్రిమ్ చేసిన గెడ్డం షేప్‌కి తగ్గట్టూ ఎప్పటికప్పుడు ఇది మారిపోతూ ఉంటుంది. అలా అద్దీఅద్దగానే.. లుక్కే మారిపోయే రంగులనే యువత ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దీనికితోడు ఏమాత్రం అటూఇటూ కాకుండా, కస్టమర్ కోరినట్టే గెడ్డాన్ని తయారుచేయడంలో ఎప్పటికప్పుడు బ్యూటీపార్లర్లన్నీ ముందే ఉంటున్నాయి. రోజురోజుకీ యువతా, వారి ఆలోచనలూ మారుతుండటంతో, సెలూన్లూ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూనే ఉన్నాయి.



ఫ్యాషన్ ట్రెండ్‌కు తగినట్లుగానే యువత కోరుకునే విధంగా రకరకాల రంగులలో గెడ్డం మెరిసిపోతుంది. షైనింగ్స్, షేప్‌లను మీసకట్టుకు తగ్గట్టుగా డెకరేట్ చేసుకుంటున్నారు. కాలేజీలో ఫంక్షన్ల సమయాల్లో అయితే ప్రత్యేకంగా చెప్పాలా... ఆ సమయంలో వారిని ఆపేవారెవరుంటారు..? పూర్తిగా ట్రెండీట్రెండీగా మారిపోతారు. ఈ మధ్యకాలంలో ఇది మరీ ఎక్కువైపోయింది. పురుషులు ఎక్కువగా బ్లూ కలర్‌ను ఇష్టపడుతున్నారు. వీటి తర్వాత ఎక్కువగా గోల్డ్‌కలర్, వైట్, ఆకుపచ్చ, రెయిన్‌బో కలర్స్‌ని వేసుకోవడానికి ఇష్టపడుతున్నారు.

భిన్నమే ఎక్కువ మక్కువ

కుర్రాళ్లంతా చిటికెలో తయారైపోతున్నారు. ఒకప్పుడు డ్రెస్సింగ్ మీద మాత్రమే ఎక్కువగా దృష్టి పెట్టే యువత, ఇప్పుడు అన్నింటికీ ప్రాధాన్యత ఇస్తూ, ఎంత లేట్ అయినా సరే పర్ఫెక్షన్ కోరుకుంటున్నారు. వీలైనంత వరకూ డిఫ్రెంట్‌గా ఉండటానికే ఇష్టపడుతున్నారు. అందరికంటే భిన్నమైన లుక్‌తో మెప్పించాలనే చూస్తున్నారు. లాంగ్, షార్ట్ గెడ్డాలతో యూత్ కళ్లు చెదిరిపోయేలా రంగులు వేస్తున్నారు. కేవలం రంగులకే పరిమితం కాకుండా గెడ్డాన్ని వివిధ ఆకృతులలో (పిల్లి, చెట్టు, పూలమొక్కల) చేయించి, వాటిని అలంకరించి తెగ మురిసిపోతున్నారు. అందులోనే హాఫ్, హాఫ్ కలర్స్‌తో మెరిసిపోతూ పార్టీల్లోనూ, ఫంక్షన్లలోనూ గెడ్డంతో ఆకర్షిస్తున్నారు. చాలా కొంచెం గెడ్డం ఉన్నవారు నిరుత్సాహపడాల్సిన పనేమీ లేదు. వారూ రకరకాల మోడల్స్‌తో మెరిసిపోతున్నారు. కొంచెమున్న (మినీ) గడ్డానికీ రంగులద్దేస్తున్నారు. సినిమాలలో బాలీవుడ్ నుంచి మాలీవుడ్ వరకూ గెడ్డం ట్రెండ్ నడుస్తోంది. హీరోలూ యువతను ఫాలో అవుతూ, ట్రెండీ లుక్‌ను అనుసరిస్తున్నారు. 2018లో యువత ఎక్కువ ఇష్టపడుతున్న బియర్డ్‌లో రకాలలో డచ్, వారియర్, బాస్, పాలిష్డ్ బియర్ వంటి మొత్తం 23 రకాలైన స్టైల్స్ ఉన్నాయి. అప్పటికే ట్రెండీగా ఉండే వీటికి, మన కుర్రోళ్లు రంగులద్ది మరింత ట్రెండీలుక్‌ని తెచ్చేశారు.

రసాయనాలతో జరభద్రం

నడుస్తున్న ట్రెండ్ మీద విపరీతమైన ఇష్టమైతే పెంచేసుకుంటున్నాం కానీ, రసాయనాలతో జాగ్రత్తగా ఉండాలి. బ్రాండెడ్ కంపెనీల రంగులు తక్కువ రసాయనాలతో, హాని తలపెట్టని



ఇంగ్రీడియంట్స్ ఉంటాయి. ఇటీవల సహజసిద్ధమైన రంగులూ వచ్చాయి. వాటిని వాడటం ఉత్తమం. కొన్ని సెలూన్లు లాభాల కోసం తక్కువ క్వాలిటీ ఉన్న రంగులనూ వాడుతూ ఉంటాయి. అది గమనించి, తగు జాగ్రత్తలు తీసుకోకపోతే చిక్కుల్లో పడ్డట్టే. చర్మంతో చేజేతులారా ఆటలు ఆడుకున్నట్టే.

ఇవీ... రంగురంగుల గెడ్డాల విశేషాలు. ఇప్పటి వరకూ మీరు ట్రై చేయకుంటే, నయా లుక్ కోసం మీరూ దీన్ని ట్రై చేసి చూడండి. ఇందులో ఉండే ఆ ఫీల్ ఏంటో మనమూ ఒకసారి చూసినట్టూ ఉంటుంది. కొత్తలుక్‌తో దర్శనమిచ్చినట్టూ ఉంటుంది. ★



కూల్ కూల్ టిప్స్

ఎండ దంచికొట్టేస్తుంది. రోజురోజుకూ భానుడు భగభగా మండిపోతున్నాడు. మామూలు రోజుల్లోలా సమ్మర్‌లోనూ ఉండటమంటే ఏమాత్రమూ కుదిరే పనైతే కాదు. అన్ని రకాలుగా ప్రత్యేకమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకుని తీరాల్సిందే. అంతటి ఎండలో రోడ్డు మీద నాలుగడుగులు వేయాలన్నా, చిన్నపాటి ప్రయాణం చేయాలన్నా, బైక్ మీద కాసింత దూరం తిరగాల్సి ఉన్నా... ఏదైనా సరే, ఆలోచించి తగిన జాగ్రత్తలు తీసుకుని, బెరుకుబెరుకుగా చేయాల్సిన పనులే. యువతైనా సరే దీనికి మినహాయింపేమీ కాదు. తప్పనిసరిగా చాలా జాగ్రత్తతో ఈ రెండుమూడు నెలల కాలాన్ని గడపాల్సిందే. లేదంటే చిక్కులు తప్పనట్టే. అలా ఇబ్బందుల్లో పడకుండా ప్రశాంతంగా, ఈ సమ్మర్‌ని ఎంజాయ్ చేసేందుకు కొన్ని చిన్నచిన్న టిప్స్‌ను చూద్దాం రండి.

ఎవరికైనా సరే సమ్మర్‌ని బాగా ఎంజాయ్ చేద్దామనే ఉంటుంది. పిల్లలకూ, యువతకూ ఇంకాస్త ఎక్కువే ఉంటుంది. కానీ ఎండలకు భయపడి, కొన్ని ఆనందాలకు దూరంగా నాలుగడుగులు వేయాల్సిన పరిస్థితి అనివార్యమవుతుంది.

హెల్మెట్టే ఫేస్‌ప్యాక్

ఇంటి నుంచి కాలేజ్‌కీ, కాలేజ్ నుంచీ ఇంటికీ చేసే బైక్ ప్రయాణంలో హెల్మెట్టే ప్రధానపాత్ర పోషిస్తుంది. ఫేస్‌ప్యాక్‌కి మించిన రక్షణనే ఇస్తుంది. మాములు రోజుల్లో హెల్మెట్ వాడేవారూ, సమ్మర్‌లో ఉపయోగించేందుకు నిరుత్సాహం చూపిస్తారు. ఉక్కపోతకూ, చెమటకూ ఇబ్బందిపడుతూ, హెల్మెట్‌ని పక్కన పెట్టేస్తారు. ఇది ఏమాత్రం చేయకూడని పని. కాస్త చెమటతో ఇబ్బంది అనిపించినా, హెల్మెట్ ఉంటేనే కళ్లనూ, చర్మాన్నీ కాపాడుకోగలం. ఇక బస్సుల్లో ప్రయాణం చేసే వాళ్లయితే వీలైనంత వరకూ, పొద్దున్న, సాయంత్రాలు ప్రయాణం పెట్టుకోవడం చాలా మంచిది. తప్పని పరిస్థితుల్లో మధ్యాహ్నాలు ప్రయాణాలు పడినప్పుడు విండోను మూసి, వడగాలికి దూరంగా ఉండేలా చూసుకోవాలి. కాలేజ్ బ్యాగుల్లో వాటర్ బాటిల్ క్యారీ చేస్తూ, ఎప్పటికప్పుడు నీళ్లని నిండుగా నింపుకుంటూ, ప్రతి అరగంటకూ నోరు తడిచేసుకుంటూ ఉండాలి. పొద్దున్నే ఇంటి నుండి బయటికి వచ్చే పదినిమిషాల ముందు మొహానికీ, చేతులకూ సన్‌క్రీం లోషన్ అప్లై చేయడం మంచిది. సూర్యకిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవడానికి ఇదో మంచిమార్గం.



శీతల పానీయాలకు రెడ్‌సిగ్నల్

సమ్మర్ రెండుమూడు నెలలపాటూ, కాలేజ్ క్యాంటీన్ డస్ట్‌బిన్ నిండా, కోక్‌టిన్లే దర్శనమిస్తాయి. ఇది నిజానికి శీతలపానీయాలకు చెక్ పెట్టాల్సిన సమయం. సమ్మర్‌లో వీటిని తీసుకోవడంతో శరీరంలో ప్రతికూల పరిస్థితులు ఎక్కువై, రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపుతాయి. జిహ్వ చాపాల్యానికి పోయి, ఏరికోరి కష్టాలు కొని తెచ్చుకున్నట్టే అవుతుంది. వీటికి ప్రత్యామ్నాయంగా కొబ్బరి బోండాలనూ, పండ్లరసాలనూ తీసుకోవడం ఎంతో ఉత్తమం. అంతేకాకుండా చిరువ్యాపారులకూ చేదోడువాదోడుగా నిలిచినట్టూ ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్టూ ఉంటుంది. నీరసంగా అనిపించిన రోజు వాటర్‌బాటిల్‌తో పాటు, కొబ్బరి నీళ్ళు, లెమన్ వాటర్‌నూ క్యారీ చేయడం ఉత్తమమైన పని. కాలేజీ క్యాంటిన్లో ఆయిల్ ఫుడ్స్ జోలికి వెళ్లకుండా, ఇడ్లీ వంటివి తీసుకోవడం మంచిది.



మెత్తని కాటన్ దుస్తులు

కొద్దిగా ఫ్యాషన్‌ని పక్కన పెట్టి, మెత్తని కాటన్ దుస్తులను ధరించడం ఎంతో హాయిని కలిగిస్తుంది. ఈ మధ్యకాలంలో కాటన్ దుస్తుల్లోనూ, మంచి మంచి మోడల్స్ వస్తున్నాయి. సిల్క్ మిక్స్ అయిన పార్టీవేర్, ట్రెండీ దుస్తులను పక్కనపెట్టడం ఎంతో ఉత్తమం. టైట్ జీన్సులను పక్కన పెట్టకపోతే, చర్మ వ్యాధులకు స్వాగతం చెప్పినట్టే. వీలైనంత వరకూ వదులుగా ఉండే దుస్తులను ధరించడం అన్నివిధాలా బావుంటుంది. తెల్లని దుస్తులు ధరిస్తే, భానుడి ప్రభావం నుంచి కొంతవరకూ తప్పించుకోవచ్చు.

ఇలా కొన్నికొన్ని చిన్న చిట్కాలనూ అమలుచేస్తూ, నియమాలను పాటిస్తూ... వేసవిని ఏ అదురూ బెదురూ లేకుండా... హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు. జీవనశైలిలో కొన్ని చిన్నచిన్న మార్పులను చేసుకుని, ఈ వేసవిని ఎంజాయ్ చేద్దాం! ★





చిన్నారి

ఎవరది?

ఆరు రుతువుల మనోహరం,
వెనకా ముందు గ్రీష్మం, శిశిరం,
ప్రకృతి సౌందర్య రమణీయం,
ఆకులు చిగురించు సమయం?

జవాబు : వసంతం

జోక్:

టీచర్ : ఒరేయ్ చింటూ! చీమలను చూసి మనం నేర్చుకునే నీతి ఏంటో చెప్పు?

చింటు : తీపి తినడం టీచర్!



నీడ కనిపెట్టండి!

పిల్లలూ..! పక్కనున్న చిత్రంలో కొన్ని వాహనాలు, వాటి నీడలు ఉన్నాయి. అందులో ఏ నీడ దేనిదో కనిపెట్టండి!

అక్కడ పెళ్లంటే పరీక్షే!




అమ్మాయికి పెళ్లి చేయాలంటే అబ్బాయి చదువుకున్నాడా? ఉద్యోగం ఏమైనా చేస్తున్నాడా? కష్టపడి పనిచేయగలడా? లేదా? అనేది మన పెద్దలు చూస్తారు కదా? కానీ ఒకచోట ఇవేవీ చూడరట! అబ్బాయికి ఒక పరీక్ష పెడతారట!! మరి ఆ పరీక్ష ఏమిటో తెలుసుకోవాలంటే ముందుగా మనం ఆ దేశం ఎక్కడుందో తెలుసుకోవాలి.

మధ్య ఆఫ్రికాలో చాద్ అనే దేశం ఉంది. అక్కడ పెళ్లీడుకొచ్చిన అబ్బాయికి పిల్లనివ్వాలంటే ఆస్తిపాస్తులు చూడరట! ఆ అబ్బాయి పని బాగా చేయగలడా? లేదా అనేది చూస్తారట!! ఫలానా అబ్బాయికి అమ్మాయిని ఇవ్వాలని పెద్దలు నిశ్చయించుకున్న వెంటనే అమ్మాయి వాళ్ల పొలంలో అబ్బాయి మూడేళ్ల పని చేయాలట! అంతేకాదు పిల్లలూ.. అత్తింటి వారికోసం చిన్న గుడిసె, ఈత చాపలు కూడా తయారుచేయాలట! మన దేశంలోనైతే ఇంటి అల్లుడు ఏదో ఆకాశంలో నుంచి ఊడిపడ్డట్టుగా అత్తింటిలో దర్జా అనుభవిస్తారు. కానీ పాపం చాద్ దేశంలో పెళ్లి చేసుకోవాలంటే అబ్బాయిలకు ఎంత కష్టమో కదా? ఇంకా వాళ్లకు మూఢవిశ్వాసాలూ ఎక్కువేనట! పిల్లలు పుట్టిన వెంటనే తల్లి వేరే ప్రదేశానికి వెళ్లకూడదట!! ఇది చాలా చిన్న దేశంగా మనం చెప్పుకోవచ్చు. అక్కడ జనాభా సుమారు కోటి నలభై లక్షలుంటారు.



అక్కడ వంద భాషలు మాట్లాడతారు. అయితే ఫ్రెంచ్ ఎక్కువగా మాట్లాడే దేశాల్లో దీనిది 21వ స్థానం. ఇక్కడ సహజ వనరులూ ఎక్కువే. పెట్రోలియం, యురేనియం, బంగారం, సున్నపురాయి అధికంగా దొరుకుతాయి. ★







రవి నాయక్,
7వ తరగతి,
అరవింద మోడల్ స్కూల్.

పిల్లల్లారా.. రారండి!!

కథలు, కవితలు, మీరు గీసిన బొమ్మలు, చూసిన ప్రదేశాలు, కనిపెట్టిన సైన్సు సంగతుల గురించి రాసి మీపేరు, ఫొటోతో పంపవలసిన మాచిరునామా

చిన్నారి, జీవన, ప్రజాశక్తి తెలుగు దినపత్రిక,
హౌస్ నెం : 27-30-4, ఆకులవారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఇ మెయిల్ - jeevanapageps@gmail.com

సింధు సారథ్యంలో టీమిండియా..



కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత బృందానికి సారథ్యం

న్యూఢిల్లీ : భారత టాప్ షట్లర్ పీవీ సింధుకు అరుదైన అవకాశం లభించింది. ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్‌లో వచ్చే నెలలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభోత్స వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి భారత బృందానికి సారథ్యం వహించనున్నారు. ఏప్రిల్ 4న కరారా స్టేడియంలో రాత్రి 7 గంటల నుంచి ప్రారంభవేడుకలు జరుగుతాయని... ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని నిర్వాహకులు చెప్పారు. దాదాపు 300 మంది భారత అథ్లెట్ల బృందం వివిధ క్రీడాంశాల్లో ఈసారి కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొననుంది. సీనియర్లైన మేరీ కోమ్, సైనా నెహ్వాల్‌లు కూడా కామన్వెల్త్‌లో పాల్గొంటున్నప్పటికీ ఈ అవకాశం మాత్రం సింధూకే దక్కడం గమనార్హం. ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించడంతోపాటు... ఇతర టోర్నీలో అద్భుతంగా రాణిస్తున్నందున కారణంగా ఆమెకు ఈ బాధ్యతలు అప్పజెప్పామని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఏ) అధికారి తెలియజేశారు.

20 బంతుల్లో 102 పరుగులు

సాహా ప్రపంచ రికార్డు

కోల్‌కతా : టీమిండియా సీనియర్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ వృద్ధిమాన్ సాహా ప్రపంచ రికార్డ్ సృష్టించాడు. శనివారం కలకత్తాలోని ఓ క్లబ్ తరపున ఆడి కేవలం 20 బంతుల్లోనే సెంచరీ చేసి అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. జేసీ ముఖర్జీ ట్రోఫీలో భాగంగా మోహన్ బగాన్-బీఎన్ఆర్ రిక్రియేషన్ క్లబ్ మధ్య జరిగిన టీ20 మ్యాచ్‌లో సాహా ఈ ఫీట్ సాధించాడు. అతడు ఎదుర్కొన్న 20 బంతుల్లో 14 సిక్సర్లు, 4 ఫోర్లు రూపంలోనే 100 పరుగులు వచ్చాయి. తొలిగా బ్యాటింగ్ చేసిన రైల్వేస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 151 పరుగులు చేయగా... తర్వాత బగన్ జట్టు వికెట్ నష్టపోకుండా కేవలం ఏడు ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి విజేతగా నిలిచింది. సాహా ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేయడం ఇదే తొలిసారి కాదు. 2014 ఐపీఎల్ సీజన్‌లో 55 బంతుల్లో 115 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభోమోయ్ 22 బంతుల్లో 43 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ ఏడాది ఐపీఎల్‌లో సాహా సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇప్పటి వరకు టీ20 ఫార్మాట్‌లో అతి తక్కువ బంతుల్లో శతకం సాధించిన రికార్డు విండీస్‌కు చెందిన క్రిస్‌గేల్ పేరిట ఉంది. 2013 ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిధ్యం వహించిన గేల్.. పుణె వారియర్స్‌పై 30 బంతుల్లో శతకం సాధించి రికార్డు సృష్టించాడు.



ఫైనల్ పంచ్ ఎవరిదో..

సంచలన విజయాలతో ఫైనల్‌కు చేరిన వెస్టిండీస్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య ప్రపంచకప్ అర్హత టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సూపర్-6 తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ చేతిలో ఓడిన విండీస్ జట్టు ఫైనల్లోనూ మరోసారి ఆ జట్టుతోనే తలపడనుంది. చివరిపంచ్ విజేత ఎవరో... అగ్రస్థానం ఎవరికి దక్కనుందో మరికొద్ది గంటల్లో తేలనుంది.

నేడు ప్రపంచకప్ అర్హత టోర్నీ చివరిమ్యాచ్
టైటిల్‌కై వెస్టిండీస్ × ఆఫ్ఘనిస్తాన్ పోరు


హోల్డర్

(ప్రజాశక్తి-స్పోర్ట్స్ డెస్క్)

వెస్టిండీస్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జింబాబ్వేలోని హరారే మైదానంలో ఆదివారం ప్రపంచకప్ అర్హత టోర్నీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. సూపర్-6 లీగ్ దశలో విండీస్ జట్టు ఆఫ్ఘనిస్థాన్ చేతిలో 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. బలమైన వెస్టిండీస్ జట్టు పసికూనలపై సైతం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతోంది. నిర్ణయాత్మకమైన చివరి లీగ్ మ్యాచ్‌లో విండీస్ జట్టు స్కాట్లాండ్‌పై 5 పరుగుల తేడాతో గెలుపొంది ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించింది.

ఇక ఆఫ్ఘనిస్తాన్ విషయానికొస్తే ఆ జట్టు లీగ్ దశలోకన్నా సూపర్-6 మ్యాచ్‌లలో అద్భుతంగా రాణించింది. తొలిమ్యాచ్‌లో విండీస్‌ను ఓడించిన ఆ జట్టు ఆ తర్వాత జింబాబ్వే చేతిలో ఓటమిపాలైంది... నిర్ణయాత్మకమైన ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఐసీసీ ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించిన రెండోజట్టుగా నిలిచింది. లీగ్‌లో విండీస్‌ను ఓడించిన ఆఫ్ఘన్ జట్టు నేటి మ్యాచ్‌లో మరోసారి ఆ జట్టుకు ఝలక్ ఇస్తుందో... తోకముడుస్తుందో వేచిచూడాల్సి ఉంది...

వెస్టిండీస్ జట్టు : హోల్డర్ (కెప్టెన్), హోప్ (వికెట్ కీపర్), క్రిస్ గేల్, లెవీస్, శామ్యూల్స్, హెట్మెయర్, రువాన్ పావెల్, కార్లోస్ బ్రాత్‌వైట్, నర్స్, కీమో పాల్, కీమర్ రోచ్, విలియమ్స్, నికిత మిల్లర్, దేవేంద్ర బిషూ, మహమ్మద్

ఆఫ్ఘనిస్తాన్ జట్టు : అస్గర్ (కెప్టెన్), షెహజాద్ (వికెట్ కీపర్), గుల్బుద్దీన్ నైబ్, రహమ్మత్ షా, షెహన్వారి, మహమ్మద్ నబి, నజీబుల్లా జద్రాన్, రషీద్ ఖాన్, షరాపుద్దీన్ అష్రఫ్, దౌలత్ జద్రాన్, ముజీబ్-ఉర్ రెహ్మాన్, జనాత్, షపూర్ జద్రాన్, జావెద్ అహ్మది, నాసిర్ జమాల్, అప్సర్ జజాయ్.

క్రికెట్‌లో ఏదైనా సాధ్యమే... : షెహజాద్

ఆఫ్ఘనిస్తాన్‌జట్టు వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ప్రపంచకప్‌కు అర్హత సాధించడంపై ఆ జట్టు వికెట్ కీపర్ షెహజాద్ హర్షం వ్యక్తం చేశాడు. అసలు తమ జట్టుకు దాదాపు అన్ని దారులు మూసుకుపోయిన దశలో ప్రపంచకప్‌కు అర్హత సాధించడం నిజంగా అద్భుతమేనన్నాడు. తమకున్న ఒక్క శాతం చాన్స్‌తోనే వరల్డ్ కప్‌కు అర్హత సాధించామని... క్రికెట్‌లో ఏదైనా సాధ్యమే అనడానికి ఇదొక ఉదాహరణగా చెప్పుకొచ్చాడు. లీగ్ దశలో నేపాల్‌పై ఒక మ్యాచ్ మాత్రమే గెలవడం, ఆపై హాంకాంగ్‌ను నేపాల్ ఓడించడంద్వారా తమజట్టుకు సూపర్ సిక్స్ అవకాశం లభించింది. సూపర్-6లో జింబాబ్వేను యూఏఇ ఓడించడంతో ఐర్లాండ్‌తో తమ జట్టు ఆడాల్సిన మ్యాచ్‌కు ప్రాధాన్యత పెరిగింది. ఈ దశలో ఐర్లాండ్‌ను ఓడించి ప్రపంచకప్‌కు అర్హత సాధించాం. పది జట్లు తలపడిన క్వాలిఫయింగ్ టోర్నీలో రెండు జట్లకు మాత్రమే అవకాశం ఉండగా... తమ జట్టు వచ్చే ఏడాది నిర్వహించే ఐసీసీ ప్రపంచకప్ రేసులోకి రావడం చాలా ఆనందంగా ఉంది' అని షెహజాద్ ఉబ్బి తబ్బిబ్బవుతూ చెప్పాడు.

ప్రపంచ రికార్డ్‌కు అడుగుదూరంలో రషీద్‌ఖాన్

ఆ జట్టు లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్(19) ప్రపంచ రికార్డుకు ఒక్క వికెట్ దూరంలో నిలిచాడు. వ్యక్తిగతంగా ఇప్పటివరకు 43 వన్డేలు ఆడిన రషీద్ ఖాన్ 99 వికెట్లు తీశాడు. మరో వికెట్ సాధిస్తే వన్డేల్లో అత్యంత వేగంగా వంద వికెట్లు సాధించిన బౌలర్‌గా ప్రపంచ రికార్డు సాధిస్తాడు. ప్రపంచకప్ క్వాలిఫయర్ మ్యాచుల్లో భాగంగా శుక్రవారం ఐర్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 40 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన రషీద్ 99 వికెట్లతో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్‌కు దగ్గరయ్యాడు. స్టార్క్ 52 వన్డేల్లో వంద వికెట్లు పడగొట్టి ప్రపంచరికార్డ్ అతనిపేరుమీద లిఖించుకున్నాడు. దీంతో వన్డేల్లో అత్యంత వేగంగా వంద వికెట్లు సాధించిన రికార్డు ఇప్పటి వరకు ఇతడి పేరుమీదే ఉంది. రషీద్ ఖాన్ కనుక మరో వికెట్ సాధిస్తే 44 వన్డేల్లోనే ఆ ఘనత సాధించిన బౌలర్‌గా స్టార్క్‌ను వెనక్కి నెట్టేస్తాడు. విండీస్‌తో ఆదివారం జరిగే ఫైనల్‌లో రషీద్ ఖాన్ ఈ రికార్డును బద్దలు కొట్టడం ఖాయం.


అస్గర్

ఆఫ్ఘన్‌తో చారిత్రాత్మక టెస్ట్‌కు కోహ్లి దూరం



జులైలో కోహ్లీ నాయకత్వంలోని భారత జట్టు టీ20, వన్డే, టెస్టు సిరీస్‌ల కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ ఏడాది దక్షిణాఫ్రికా పర్యటనకు ముందుగా వెళ్లకపోవడం... ఒక్క ప్రాక్టీస్ మ్యాచ్‌కూడా ఆడకుండా నేరుగా టెస్ట్‌ల్లో పాల్గొనడంపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నెల రోజులు ముందుగానే భారత జట్టును పంపనున్నట్లు గతంలోనే బీసీసీఐ తెలిపింది. ఐతే, కోహ్లీ ముందుగా వెళ్లి అక్కడ కౌంటీల్లో సర్రే జట్టు తరపున ఆడనున్నాడు. దీంతో జూన్ 14న బెంగళూరులో అఫ్ఘానిస్థాన్‌తో జరిగే ఏకైక టెస్టుకు కోహ్లీ దూరం కానున్నాడు.

బ్యాట్ పట్టిన ప్రజాప్రతినిధులు

హోరాహోరీగా సాగిన ఆటల పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ స్పోర్ట్స్

నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఒత్తిడికి గురయ్యే ప్రజాప్రతినిధులకు ఆటవిడుపుగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం ఎపి లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్-2018 క్రీడల్లో భాగంగా స్పీకర్ ఎలెవెన్ వర్సెస్ సిఎం ఎలెవెన్ క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు.


విజేతగా నిలిచిన సిఎం జట్టు


షటిల్ పోటీలను ప్రారంభిస్తున్న స్పీకర్ కోడెల శివప్రసాద్

సిఎం క్రికెట్ జట్టుకు సారథిగా కొల్లు రవీంద్ర వ్యవహరించారు. ఆ జట్టులో కె.సర్వేశ్వరరావు (అరకు), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), గద్దె శ్రీనివాసులు నాయుడు (ఎమ్మెల్సీ), బచ్చుల అర్జునుడు (ఎమ్మెల్సీ), కత్తి నరసింహారెడ్డి (ఎమ్మెల్సీ), ద్వారపూడి జగదీశ్వరరావు, బి.ఎన్,.రాజసింహులు, పి.జి.వి.ఆర్.నాయుడు (వైజాగ్ వెస్ట్), ఎ రాధాకృష్ణ (తణుకు), రామసుబ్బారెడ్డి (ఎమ్మెల్సీ), శివరామచంద్రరావు, బోడే ప్రసాద్ (పెనమలూరు), గద్దె రామ్మోహన్‌రావు (విజయవాడ తూర్పు). స్పీకర్ క్రికెట్ జట్టు సారథిగా వి.ప్రభాకర చౌదరి (అనంతపురం), ఐ.ఆనందరావు (అమలాపురం), పి.సునీల్ కుమార్ (గూడూరు), ఎ.చాంద్ బాషా (కదిరి), జి.సత్యనారాయణ, మంతెన సత్యనారాయణరాజు, శ్రీరామ్ రాజగోపాల్ (జగ్గయ్యపేట), ఎఎస్ రామకృష్ణ (ఎమ్మెల్సీ), పి.వి.ఎన్.మాధవ్ (ఎమ్మెల్సీ), పి.నారాయణ (మంత్రి), చిక్కాల రామచంద్రరావు, పల్లా శ్రీనివాసరావు (గాజువాక, విశాఖపట్నం) ఎం.శ్రీనివాస్. క్రికెట్‌లో ముందుగా స్పీకర్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత ఆరు ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 42 పరుగులు సాధించగా... అనంతరం 43 పరుగుల లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎలెవెన్ జట్టు 4.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 43 పరుగులు చేసి గెలుపొందింది.

అంతకుముందు స్పీకర్ కోడెల మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రాంతంలో తొలిసారిగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి క్రీడా పోటీల్లో భాగస్వామ్యం కావడం ద్వారా మానసికోల్లాసం కలగడంతోపాటు ఒత్తిడి నుండి దూరమై మరింత ఉత్సాహంతో ప్రజాసేవ చేయవచ్చని పేర్కొన్నారు. క్రీడల్లో భాగస్వామ్యమైన శాసనమండలి సభ్యులను, శాసనసభ్యులను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వివిధ విభాగాలలో ఈనెల 26న పోటీలు జరుగుతాయన్నారు. 27న సాంస్కృతిక విభాగంలో పోటీలు ఉంటాయన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ మహిళా సభ్యులు కూడా పోటీల్లో పాల్గొనేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు.


నందిగామ ఎమ్మెల్యే సౌమ్య


బంతి పట్టిన మంత్రి పరిటాల సునీత

బీసీసీఐపై హసీన్ ఆగ్రహం

కలకత్తా : బీసీసీఐపై టీమిండియా పేసర్ మహమ్మద్ షమీ భార్య హసీన్ జహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ బీసీసీఐ దర్యాప్తు బందం షమీ క్యారెక్టర్‌ను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతేగాక అతడి వ్యక్తిగత విషయాలను బీసీసీఐ పక్కన పెట్టేసిందని కూడా విమర్శించారు. "అతడు మళ్లీ ఆడతాడు సరే, అతడి క్యారెక్టర్ మాటేమిటి? అతడి వ్యక్తిగత జీవితం గురించి బీసీసీఐ ఏమాత్రం పట్టించుకోలేదు" అని హసీన్ పేర్కొన్నారు.



నేడు ఇంగ్లండ్‌తో ఢీ


ముంబయి : ముక్కోణపు టీ20 సిరీస్‌లో భాగంగా భారత మహిళాజట్టు ఆదివారం పటిష్ట ఇంగ్లండ్ జట్టుతో రెండో టీ20 మ్యాచ్‌లో తలపడనుంది. ఇప్పటికే తొలిమ్యాచ్‌లో ఆసీస్ చేతిలో ఓడిన హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని మహిళాజట్టు అన్ని విభాగాల్లో సమిష్టిగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంగ్లండ్ తొలి మ్యాచ్‌లో ఆసీస్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి రెట్టించిన ఉత్సాహంతో భారత్‌తో పోరుకు సిద్ధమైంది. స్వదేశంలో జరిగే ఈ టోర్నీలో ఆశించినస్థాయిలో రాణించలేకపోతుండడంతో... శనివారం ప్రాక్టీస్‌లో భారత మహిళాజట్టు ముమ్మర సాధన చేసింది.



రాణించిన మార్క్రమ్, డివిలియర్స్

ఆసీస్‌పై 294 పరుగుల ఆధిక్యం

కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న మూడో టెస్ట్‌లో సఫారీ జట్టు పట్టు బిగిస్తోంది. శనివారం ఆసీస్‌జట్టును 255 పరుగులకు ఆలౌట్ చేసి అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించి మూడోరోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఆ జట్టు ఓపెనర్ మార్క్రమ్ 84, డివిలియర్స్ (51 నాటౌట్) అర్ధసెంచరీలతో రాణించారు. ఆట నిలిచిపోయే సమయానికి వికెట్ కీపర్ డికాక్ 29 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు.




మరో వివాదానికి తెరలేపిన ఆసీస్ ఆటగాడు

వివాదాలకు కేరాఫ్ అడ్రస్ ఆసీస్ ఆటగాళ్లు అనడంలో సందేహం లేదు. దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్‌లో మూడోరోజు ఆటలో ఆసీస్‌జట్టు శనివారం మరో వివాదానికి తెరలేపింది. ఆసీస్ ఆటగాడు బెన్‌క్రాఫ్ట్ ఆట మధ్యలో ప్యాంట్‌లో పసుపు రంగు వస్తువును దాచడం కెమెరాలకు చిక్కింది. అతను బాల్ ట్యాంపరింగ్ యత్నించాడని ఫీల్డ్ అంపైర్లకు ఫిర్యాదు రావడంతో ఆట మధ్యలో అతడ్ని పిలిచి వివరణ కోరగా ఏమి లేదని బంతిని తుడిచే నల్లటి వస్త్రం అని చూపించాడు. దీనికి సంతృప్తి చెందిన అంపైర్లు ఆటను కొనసాగించారు.

ఎల్గర్ రికార్డ్

దక్షిణాఫ్రికా ఓపెనర్ డీన్ ఎల్గర్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకున్నాడు. తొలి ఓవర్‌నుండి చివరి బంతివరకు అజేయ బ్యాట్స్‌మన్‌గా ఉన్న రికార్డ్‌ను సమం చేశాడు. ఇంతకుముందు వెస్టిండీస్‌కు చెందిన డెస్మన్ హెన్స్ టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇలా మూడుసార్లు అజేయంగా నిలిచి తొలిసారి ఈ ఫీట్‌ను తన పేరుమీద లిఖించుకున్నాడు. ఇప్పుడు ఆ రికార్డ్‌ను సఫారీ బ్యాట్స్‌మన్ డీన్ ఎల్గర్ సమం చేశాడు. తొలిసారి డెస్మన్ హెన్స్ పాకిస్తాన్‌పై (1986లో 88 నాటౌట్), ఇంగ్లండ్‌పై(1991లో 75 నాటౌట్), పాకిస్తాన్‌పై (1993లో 143 నాటౌట్) ఈ ఘనతను అందుకొని రికార్డ్ సృష్టించాడు. ఎల్గర్ సైతం ఇటీవల భారత్‌తో జరిగిన చివరి టెస్టులో (86 నాటౌట్)గా... 2015లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో (118 నాటౌట్)గా నిలవగా... శుక్రవారం ఆసీస్‌పై 141 పరుగులతో అజేయంగా నిలిచి ఆ రికార్డ్‌ను ఎల్గర్ సమం చేశాడు.

మనూ భాకర్‌కు స్వర్ణం

సిడ్నీ : జూనియర్ ప్రపంచకప్ షూటింగ్‌లో భారత్ హవా కొనసాగుతోంది. జూనియర్ విభాగంలో ఇప్పటికే పతకాలతో అదరగొడుతున్న భారత షూటర్లు శనివారం మరో స్వర్ణపతకాన్ని చేజిక్కించుకు న్నారు. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్‌కు చెందిన మనూ భాకర్(16) బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇటీవల మెక్సికోలో జరిగిన షూటింగ్ విభాగంలో భాకర్ రెండు బంగారు పతకాలు ఇప్పటికే సాధించింది. నేడు జరిగిన ఫైనల్లో మనూ 235.9 పాయింట్లతో ప్రథమ, థాయ్‌లాండ్‌కు చెందిన కన్యాక్రాన్ హిరోన్ఫో 234.9 పాయింట్లతో రజిత... 214.2 పాయింట్లతో చైనాకు చెందిన కైమన్ లు కాంస్య పతకాలను చేజిక్కించుకున్నారు. దీంతో రాబోయే కామన్వెల్త్ గేమ్స్‌లో భారత షూటర్లకు పతకాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉండనున్నాయి.



Published and Printed by Paturu Ramaiah on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governarpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Paturu Ramaiah, Ph : 2577248, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68